


visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదివారం | 8 జూన్ 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 226

| పేజీలు 8+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి ఉ. 6.54, స్వాతి మ.12.44 వర్జ్యం సా.6.56 నుంచి 8.42 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.43 నుంచి 5.33 వరకు

## ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్



6లో

### ఐదుగురు మావోయిస్టులు మృతి

గత కొన్ని రోజులుగా కాల్పుల మోతతో దద్దరిల్లుతోంది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్లో జరుగుతున్న ఆపరేషన్లో మూడో రోజు మరో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

## జనగణన ఆలస్యానికి కేంద్రం కుట్రలు



- అన్ని లెక్కలు వేసుకొని నియోజకవర్గాల పునర్విభజన చేసే యత్నం
- కేంద్రంపై తమిళనాడు సీఎం స్టాలిన్ విమర్శలు

వివరాలు-6లో

## విపత్తు స్థితిస్థాపకతపై మరింత బలోపేతం

- 5 కీలక ప్రపంచ ప్రాధాన్యతలను వివరించిన ప్రధాని
- 29 దేశాలకు ప్రయోజనం చేకూర్చే సునామీ హెచ్చరిక వ్యవస్థ భారత్ సొంతం
- పెద్ద మహాసముద్ర దేశాలుగా చిన్న ద్వీప అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలకు గుర్తింపు
- వాటి దుర్బలత్వాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం
- ముందస్తు హెచ్చరిక వ్యవస్థలతో సమన్వయం బలోపేతం
- విపత్తుల నుండి తిరిగి నిర్మించడానికి అభ్యాసాలు మరియు ఉత్తమ పద్ధతులు అనుసరిస్తున్నాం
- అంతర్జాతీయ విపత్తు స్థితిస్థాపక మౌలిక సదుపాయాల సమావేశంలో ప్రధాని మోడీ



6లో

అంతర్జాతీయ విపత్తు స్థితిస్థాపక మౌలిక సదుపాయాల సమావేశం 2025 ను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్సింగ్ లో ప్రసంగిస్తూ, ఐరోపాలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న విపత్తు స్థితిస్థాపక మౌలిక సదుపాయాలపై అంతర్జాతీయ సమావేశం 2025 కు పాల్గొనేవారిని స్వాగతించారు.

## బిగ్, బ్యూటీఫుల్ బిల్లుతో భారతీయులకు ఇబ్బందులు

### భారత్‌కు వచ్చే నిధులపై ప్రభావం చూపనున్న ట్రంప్ నిర్ణయం

అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చిన "బిగ్, బ్యూటీఫుల్ బిల్లు" ఆ దేశంలో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా, ఈ బిల్లుపై ట్రంప్, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ మధ్య తీవ్ర విభేదాలు తలెత్తాయి. ఒ కరిపై ఒకరు సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించ ుకున్నారు. అయితే, ఈ బిల్లు ఇప్పుడు భారత్కి వచ్చే నిధులపై ప్రభావం చూపే అవకాశం ఉంది.



6లో

## టీడీపీలో చేరాలంటే షరతులు వర్తిస్తాయి

- కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై 12న రాష్ట్రవ్యాప్త విజయోత్సవ ర్యాలీలు
- అదే రోజు అమరావతిలో ఎన్డీయే నేతలు, అధికారులతో సీఎం సమీక్ష
- తల్లికి వందనం, అన్నదాత పథకాలు ఈ నెలలోనే, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు
- జూన్ 21న విశాఖలో 5 లక్షల మందితో భారీ యోగా కార్యక్రమం

తెలుగుదేశం పార్టీలో చేరికలపై అధిష్టానం షరతులు విధించింది. ఇతర పార్టీల నాయకులను చేర్చుకునే ముందు కేంద్ర కార్యాలయానికి తెలియజేయాలని, వారి వివరాలు విచారణ చేసిన తర్వాతే అనుమతిస్తామని స్పష్టం చేసింది. వైఎస్సార్‌సీపీ నుంచి వచ్చిన కొందరు నేతల వల్ల పార్టీలో సమస్యలు వస్తున్నాయని, కోవర్టుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.



2లో

## విశ్వసనీయత, జవాబుదారీతనం ఎంతో అవసరం

- ప్రజారోగ్య వ్యవస్థను గాడిలో పెట్టడమే కాకుండా, డిజిటల్ ఆరోగ్య సేవలు, ఎన్‌ఫోర్స్‌మెంట్‌పై దృష్టి సారిస్తాం
- కూటమి ప్రభుత్వం 1 సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ప్రగతిని నివేదిక రూపంలో వెల్లడించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఈ సంవత్సర కాలంలో వైద్య ఆరోగ్య శాఖ లో చోటు చేసుకుంటున్న మార్పులు మరియు ప్రగతికి కారణమైనటువంటి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి, అధికారులకి, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందికి, నర్సింగ్ సిబ్బందికి అభినందనలు తెలియచేసారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగానే మరియు వారి నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగానే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.




2లో

## మహిళల్ని అవమానించిన వారు మట్టిలో కలిసిపోతారు

- వైసీపీ అధినేత జగన్‌పై మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో ధ్వజం
- ఓ మీడియా ఛానల్‌లో మహిళలను, అమరావతిని కించపరిచారని జగన్‌పై లోకేశ్ ఆరోపణ
- అమరావతి దేవతల రాజధాని అని, దాన్ని కించపరిస్తే ఊరుకోబోమని వ్యాఖ్య
- మహిళల జోలికొస్తే కఠిన చర్యలు తప్పవని సీఎం బాబు హెచ్చరించినట్లు వెల్లడి
- జగన్ అనే సైతాన్ను అమరావతి తరిమిందని ఘాటు విమర్శలు



3లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్



## మన్యంలో 100 కేజీల గంజాయి పట్టివేత



### నిందితుల అరెస్టు

చింతూరు మన్యంలో మోతుగూడెం పోలీసులు 100కేజీల గంజాయిని శుక్రవారం సాయంత్రం పట్టుకున్నారు. ఈ గంజాయికి సంబంధించిన వివరాలను చింతూరు సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో చింతూరు అదనపు ఎస్పీ పంకజ్ కుమార్ శనివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

## అంతా ఇంతే!




మనం ఆయన్ని వదులుకున్నామా ఆయన మనల్ని వదులుకున్నారా సార్

## భారత్‌కు రష్యా సూపర్ ఆఫర్



6లో

- ఎస్ యు -57 ఫైటర్ జెట్ సోర్స్ కోడ్ బదిలీ
- భారత్ ఒప్పుకుంటే అధునాతన ఫైటర్ జెట్ టెక్నాలజీ సొంతం

యుద్ధ పరిస్థితులు మారుతున్నాయి. ఇప్పుడు అంతా టెక్నాలజీ పైనే యుద్ధాలు ఆధారపడుతున్నాయి. దీంట్లో భాగంగానే పలు దేశాలు తమ సైన్యంలో ఐదో తరం ఫైటర్ జెట్లు ఉండాలని కోరుకుంటున్నాయి. ప్రస్తుతం 5వ తరం యుద్ధ విమానాలు అమెరికా, రష్యా, చైనాలు మాత్రమే సొంతగా తయారు చేసుకున్నాయి.

## త్వరలో బొమ్మూరులో సైన్స్ మ్యూజియం

- సీఎం ఆదేశాలతో త్వరలోనే తూర్పుగోదావరి జిల్లాలో మూడు కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరి చేతుల మీదుగా శంకుస్థాపన
- స్పష్టమైన కార్యాచరణతో ఆయా కార్యక్రమాలు విజయవంతం చేస్తామని స్పష్టం చేసిన మంత్రి దుర్గేష్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో త్వరలోనే విద్యార్థులకు, పర్యాటకులకు, అటవీ సంరక్షణకు ఉపయోగపడేలా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరిలు మూడు కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.



2లో

## పెట్టుబడులకు ఏపీ అనుకూలం

- ఏపీలో పెట్టుబడులకు కిటెక్స్ గార్మెంట్ ఆసక్తి
- త్వరలోనే సీఎం చంద్రబాబుతో కంపెనీ ప్రతినిధుల భేటీ
- 10 నెలల కాలంలోనే రూ.9.70 లక్షల కోట్ల పెట్టుబడుల రాక
- కేరళలోని కంపెనీ ప్రధాన కార్యాలయం సందర్శన
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



2లో

## రాహుల్ వ్యాఖ్యలపై ఈసీ ఆగ్రహం



6లో

- ప్రతికూల ఫలితాలు వస్తే పరువుతీసే ప్రయత్నం
- ఇప్పటికే కాంగ్రెస్ అనుమానాలు తీర్చామన్న ఈసీ

కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల్ని కేంద్ర ఎన్నికల సంఘం( ఈసిఐ) తీవ్రంగా ఖండించింది. గతేడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రిగ్గింగ్ చేయబడ్డాయని ఆయన వ్యాఖ్యానించడాన్ని ఈసీ తోసిపుచ్చింది.

# మన్యంలో 100 కేజీల గంజాయి పట్టివేత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చింతూరు మన్యంలో మోతుగూడెం పోలీసులు 100కేజీల గంజాయిని శుక్రవారం సాయంత్రం పట్టుకున్నారు. ఈ గంజాయికి సంబంధించిన వివరాలను చింతూరు సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో చింతూరు అదనపు ఎస్పీ పంకజ్ కుమార్ శనివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అల్లూరి జిల్లాలో గంజాయి నిర్మూలనలో భాగంగా జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు చింతూరు సర్కిల్‌లోని మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు చేపట్టామన్నారు. ఈ వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా డొంకరాయి వైపు నుండి చింతూరు వైపు వస్తున్న టీఎస్08ఈహెచ్0756 మారుతి స్విఫ్ట్ కారును ఆపి తనిఖీ చేయగా, అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ గంజాయిని ఒరిస్సా రాష్ట్రం మల్కనగిరి జిల్లా చింతూరు మండలం తూలుగొండ గ్రామానికి చెందిన కరణం రామాంజనేయులు, ఆదే గ్రామానికి చెందిన అరెళ్ల బోజ్జిలు ఇరువురు కలసి కారులో తరలిస్తుండుగా పట్టుకున్నామన్నారు. ఈ కారులో మొత్తం 100కేజీల గంజాయి ఉందని ఆ గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు రూ.5లక్షల వరకు ఉంటుందని బయట మార్కెట్లో ఇంకా ఎక్కువ ఉంటుందన్నారు. గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులతో పాటు గంజాయి అమ్మిన ఒడిస్సా రాష్ట్రం మల్కనగిరికి చెందిన చెందిన కొవాసి తాతరావు, తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాకి చెందిన షేక్ సుబ్బానీలపై కేసు నమోదు చేశామన్నారు. పోలీసులకు దొరికిన ఇద్దరు నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు. గంజాయి తరలిస్తూ పట్టుబడ్డ నిందితులపై గతంలో కేసులు ఉన్నాయని చింతూరు అదనపు ఎస్పీ పేర్కొన్నారు. కొవాసి తాతరావుపై డొంకరాయి, చింతూరు పోలీస్ స్టేషన్లలో రెండు కేసులు ఉన్నాయని, కరణం రామాంజనేయులుపై చింతూరు పోలీస్ స్టేషన్లో ఒక గంజాయి కేసు, షేక్ సుబ్బానీపై చింతూరు పోలీస్ స్టేషన్ లో ఒక గంజాయి కేసు ఉందన్నారు.

# టీడీపీలో చేరాలనుకునే వారికి షరతులు

**● విచారణ చేస్తాం, ఆ తరువాతనే నిర్ణయం ● షాకిచ్చిన చంద్రబాబు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీలో చేరికలపై అధిష్టానం షరతులు విధించింది. ఇతర పార్టీల నాయకులను చేర్చుకునే ముందు కేంద్ర కార్యాలయానికి తెలియజేయాలని, వారి వివరాలు విచారణ చేసిన తర్వాతే అనుమతిస్తామని స్పష్టం చేసింది. వైఎస్సార్‌సీపీ నుంచి వచ్చిన కొందరు నేతల వల్ల పార్టీలో సమస్యలు వస్తున్నాయని, కోవర్టుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. పార్టీలో కేడర్‌కు ప్రాధాన్యత ఉంటుందని ఆయన తేల్చి చెప్పారు. తెలుగుదేశం పార్టీలో చేరాలనుకునేవారికి షరతులు వర్తిస్తాయంటోంది టీడీపీ.. ఈ మేరకు అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. 'తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశానుసారం ఇతర పార్టీల నాయకులను టీడీపీలోకి జాయిన్ చేసుకునేముందు తప్పని సరిగా వారి గురించి కేంద్ర కార్యాలయానికి తెలియజేయాలి. వారి గురించి పూర్తిగా కేంద్ర కార్యాలయం విచారణ చేసిన తర్వాత పార్టీ అనుమతితో వారిని పార్టీలోకి ఆహ్వానించాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీలో వివిధ హోదాలలో ఉన్నటువంటి నాయకులు అందరూ గమనించగలరు' అంటూ మంగళగిరి కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఇటీవల టీడీపీలో పరిణామాలను గమనించిన అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఇతర పార్టీల నుంచి ఎవరినైనా టీడీపీలో చేర్చుకోవాలంటే.. కచ్చితంగా కేంద్రకార్యాలయానికి సమాచారం ఇవ్వాలని తేల్చి చెప్పారు. అక్కడి నుంచి అనుమతి వచ్చిన తర్వాతే టీడీపీలోకి చేరికలు ఉంటాయని క్లారిటీ ఇచ్చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్‌సీపీ నుంచి పలువురు నేతలు టీడీపీలో చేరారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నేతలు అధికార పార్టీలోకి వచ్చేశారు. అయితే వీరిలో కొందరు కోవర్టులు ఉన్నారని చంద్రబాబు స్వయంగా కడప మహానాడు వేదికగా కామెంట్ చేశారు. కడప వేదికగా జరిగిన మహానాడులో కూడా చంద్రబాబు పార్టీలో కేడర్‌కు ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు ఇస్తామన్నారు. కోవర్టుల్ని పార్టీలోకి పంపాలనుకుంటే ఆటలు సాగవని.. వలస పక్షులు వస్తాయ్, పోతాయ్ అన్నారు. కోవర్టుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. నిజమైన కార్యకర్త పార్టీలో శాశ్వతంగా ఉంటారన్నారు. చంద్రబాబు మహానాడులో పార్టీలోకి కొందరు కోవర్టులు వస్తున్నారని ముందే సంకేతాలు ఇచ్చారు. కోవర్టులు పార్టీలోకి వస్తున్నారనే అనుమానాలతో ముందుగానే అలర్ట్ అయ్యారు.. ఈ క్రమంలో తాజాగా ఈ ఆదేశాలు జారీ చేశారు.

**కడప మహానాడులో చంద్రబాబు, లోకేష్‌పై ఎన్టీఆర్ పొగడ్తలు**

రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన నేతలతో పాత కేడర్‌కు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మొదటి నుంచి జెండాలు మోసినవారిని కాదని కొత్తగా వైఎస్సార్సీపీ నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నారని అధిష్టానానికి ఫిర్యాదులు అందాయి. అలాగే నియోజకవర్గాల స్థాయిలో గ్రూప్ వార్ కూడా పెరిగే అవకాశం ఉందని భావించారు. ఇటీవల జరిగిన పరిణామాలను గమనించి టీడీపీ అధిష్టానం పార్టీలో చేరికలపై క్లారిటీ ఇచ్చింది. తమకు తెలియకుండా ఎవరినీ పార్టీలోకి తీసుకోవడానికి వీల్లేదని చెప్పకనే చెప్పింది. స్వయంగా అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశించారని.. ఇకపై ఎవరిని పడితే వారిని పార్టీలోకి తీసుకోవడానికి అనుమతి లేదని చెప్పేసింది.

# త్వరలో బొమ్మూరులో సైన్స్ మ్యూజియం

**● సీఎం ఆదేశాలతో త్వరలోనే తూర్పుగోదావరి జిల్లాలో మూడు కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరి చేతుల మీదుగా శంకుస్థాపన ● రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి, రాజానగరంలో అటవీ అకాడమీకి శంకుస్థాపన, బొమ్మూరులో సైన్స్ మ్యూజియం ప్రారంభం ● పలు కార్యక్రమాల ఏర్పాట్లపై విస్తృత చర్చ.. రాజమండ్రిలో వివిధ శాఖల అధికారులతో జరిగిన సమన్వయ సమావేశంలో మంత్రి ● స్పష్టమైన కార్యాచరణతో ఆయా కార్యక్రమాలు విజయవంతం చేస్తామని స్పష్టం చేసిన మంత్రి దుర్గేష్**



ఏపీ సూర్య ప్రధాన ప్రతినిధి : రాజమహేంద్రవరం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో త్వరలోనే విద్యార్థులకు, పర్యాటకులకు, అటవీ సంరక్షణకు ఉపయోగపడేలా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరిలు మూడు కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శనివారం రాజమహేంద్రవరం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖలతో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొని అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు, బహిరంగ సభా వేదిక తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ముందుగా అనుకున్న ప్రకారం జూన్ 19వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఉన్నందున అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమం తేదీని మరలా ప్రకటిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎంపీ పురందేశ్వరిలు ప్రధానంగా మూడు కార్యక్రమాలను ప్రారంభించనున్నారని తెలిపారు. అందులో భాగంగా రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం బొమ్మూరులోని సైన్స్ మ్యూజియం ప్రారంభిస్తారని తెలిపారు. రాజానగరం నియోజకవర్గంలో అటవీ అకాడమీకి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయా కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లు ఏ విధంగా ఉండాలన్న అంశంపై తాము చర్చించామన్నా రు. అంతేగాక ప్రజల్లోకి ఈ అంశాలను తీసుకెళ్లే అంశాన్ని మాట్లాడామన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. ఈ సందర్భంగా సైన్స్ అండ్ టెక్నాలజీ, ఫారెస్ట్, టూరిజం తదితర శాఖల అధికారులతో ప్రత్యేకంగా చర్చించామన్నారు.. అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్ళే విధంగా పూర్తి స్థాయిలో చర్చలు జరిగినట్టు మంత్రి దుర్గేష్ వివరించారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలలో విశ్వసనీయత, జవాబుదారీతనం ఎంతో అవసరం




**● ప్రజారోగ్య వ్యవస్థను గాడిలో పెట్టడమే కాకుండా, డిజిటల్ ఆరోగ్య సేవలు, ఎన్‌ఫోర్స్‌మెంట్‌పై దృష్టి సారిస్తాం ● లిలక్ష ప్రాంతాలలో 2 కోట్లకు పైగా భాగస్వాములతో యోగాంధ్ర కార్యక్రమంతో ఆరోగ్యాంధ్ర దిశగా అడుగులు ● కూటమి ప్రభుత్వం 1 సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ప్రగతిని నివేదిక రూపంలో వెల్లడించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**


ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఈ సంవత్సర కాలంలో వైద్య ఆరోగ్య శాఖ లో చోటు చేసుకుంటున్న మార్పులు మరియు ప్రగతికి కారణమైనటువంటి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి, అధికారులకి, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందికి, నర్సింగ్ సిబ్బందికి అభినందనలు తెలియచేసారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగానే మరియు వారి నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగానే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా ఈ సంవత్సర కాలం పాటు కూటమి ప్రభుత్వం ఎంతో జవాబుదారీతనంతో వ్యవహరించిందన్నారు. అందులో భాగంగానే వైద్య శాఖలో పై అధికారుల నుంచి కిందిస్థాయి వరకు గల సిబ్బంది సహకారంతో తులనాత్మక, గుణాత్మక, సకారాత్మక మార్పులు తీసుకురాగలిగామని , తద్వారా ప్రజలకి అందుతున్న నాణ్యమైన సేవలు మౌలిక సదుపాయాల కల్పన, డయాగ్నస్టిక్ పరికరాల పెంపు, సమయానికి డ్యూటీకి రావడం, పేషంట్ల పట్ల నిబద్ధతగా వ్యవహరించడం వంటి అంశాలే దీనికి ప్రమాణం అన్నారు. అంతే కాకుండా 2024-25 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ కింద 30కి పైగా పథకాల్ని అమలు చేసిన తీరు, సాధించిన ఫలితాల్ని గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ.100 కోట్లను ప్రోత్సాహక బహుమతిగా విడుదల చేసిందని మంత్రి తెలిపారు. ఈ గుర్తింపు ప్రజారోగ్యం పట్ల కూటమి ప్రభుత్వం నిబద్ధత, పథకాల అమలులో అవలంబించిన విభిన్న వైఖరికి కేంద్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సహకమే నిదర్శనమన్నారు.

గ్రామ స్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలందించడానికి ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఆలోచనల మేరకు దేశవ్యాప్తంగా గ్రామాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణాన్ని చేపట్టారని, ఇందులో భాగంగా గత ప్రభుత్వ హయాంలో కేవలం 3,000 మందిరాల్ని మాత్రమే నిర్మించిందని, కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలోనే 3,318 భవనాల నిర్మాణాలకు కేంద్ర అనుమతి పొంది రూ.1,065 కోట్లతో నిర్మాణ పనులను చేపట్టారని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ప్రజారోగ్యానికి మేలు చేసే క్రిటికల్ కేర్ బ్లాకులు గత ప్రభుత్వ హయాంలో 14 మాత్రమే మంజూరు కాగా, కూటమి ప్రభుత్వం అదనంగా మరో 10ని సాధించిందని మంత్రి తెలిపారు. ఈ విషయంలో గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధుల్ని విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసిందని, ఈ బ్లాకులపై ఇప్పటి వరకు అయిన రూ.90 కోట్ల ఖర్చులో కూటమి ప్రభుత్వం గత ఒక ఏడాదిలోనే రూ. 62 కోట్లు ఖర్చు చేసి తన విశిష్టతను చాటుకుందని మంత్రి వివరించారు. రోగ నిర్ధారణ పరీక్షల సామర్థ్యాన్ని పెంచే దిశగా కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యల్ని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ మీడియాకు వివరించారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో కేవలం 13 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబరెటరీల్ని ఏర్పాటు చేసే ప్రయత్నం చేయగా, కూటమి ప్రభుత్వ ఒక ఏడాదిలోనే అటువంటి మరో 13 కేంద్రాల్ని ఏర్పాటు చేస్తుందని మంత్రి తెలిపారు. సర్వజనాసుపత్రుల్లో ఈ సామర్థ్యాన్ని పెంచేందుకు కూటమి ప్రభుత్వం ఒక ఏడాదిలో 3,200లకు పైగా ఆధునిక పరీక్షా పరికరాల్ని ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. రోగ నిర్ధారణ పరీక్షల్ని ప్రజల ఇంటి వద్దే చేసే దిశగా కూటమి ప్రభుత్వం ప్రభావంతమైన చర్య చేపట్టిందని, ఇందులో భాగంగా 104 సంచార వైద్య వాహనాల ద్వారా ఇళ్ల వద్దనే 47 పరీక్షలు చేస్తారని, ఈ దిశగా పైలెట్ ప్రాజెక్టు కుప్పంలో అమలు చేయబోతున్నామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. క్యాన్సర్ మరియు గుండె జబ్బుల నివారణకు కూటమి ప్రభుత్వం అవసరమైన చర్యల్ని చేపట్టిందని మంత్రి తెలిపారు. అదే రీతిన నవ సమాజ స్థాపనకు ప్రధాన కారకులయ్యే స్కూలు విద్యార్థుల ఆరోగ్య సమస్యల్ని ముందుగానే గుర్తించి తగు నివారణ చర్యల్ని చేపట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన స్క్రీనింగ్ కార్యక్రమాలు మంచి ఫలితాల్నిస్తున్నాయని మంత్రి వివరించారు. సమావేశంలో భాగంగా సంవత్సర కాలం పాటు వైద్య రంగంలో కూటమి ప్రభుత్వం చేసిన కృషి వలన వచ్చిన మార్పులను మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ నివేదిక వెల్లడించడం జరిగింది. అందులోని ముఖ్యంశాలు: గత ప్రభుత్వ పాలన వలన ప్రజారోగ్య వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని, వారి వైఖరి హామీలు గాంబీర్యం ...అమలులో డొల్లతనం అన్న రీతిగా సాగిందని, దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ నిధుల దారి మళ్లింపు, రాష్ట్ర వాటా నిధుల్ని విడుదల చేయకపోవడం వంటి చర్యలతో ప్రజారోగ్య రంగం పలు సమస్యలపాలైందని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వివరించారు. రూ.8,400 కోట్ల ఖర్చుతో 17 ప్రభుత్వ వైద్య కళాశాలల్ని ఒకే సారి నిర్మిస్తామంటూ డ్రామాలు చేసి, అధికారం నుండి వైదొలిగే నాటికి అందులో కేవలం 14 శాతం మాత్రమే ఖర్చు చేసిందని, అదే రీతిన రూ.12,000 కోట్ల ఖర్చుతో నాడు-నేడు కార్యక్రమంపై నానా హంగామా చేసి పదవి నుండి వైదొలిగే నాటికి అందులో కేవలం 17 శాతం మాత్రమే ఖర్చు చేసిందని మంత్రి వివరించారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడి సూచనల మేరకు జూన్ 21 ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష ప్రాంతాల్లో 2 కోట్ల పైగా భాగస్వాములతో ఆరోగ్యాంధ్రప్రదేశ్ ను సాధించే దిశగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు , రానున్న కాలంలో డిజిటల్ ఆరోగ్య సేవలు, కల్తీలేని ఆహార పదార్థాలు మరియు నాణ్యమైన మందుల్ని ప్రజలకు సరఫరా చేసేందుకు ఎన్ఫోర్స్మెంట్ యంత్రాంగాన్ని పటిష్టం చేసే విషయంపై దృష్టి సారిస్తామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

# టిడిపి ఎమ్మెల్యేలకు చంద్రబాబు క్లాస్

**● ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాల్సింది మీరే**

**● పని తీరు మెరుగు పరుచుకుంటే మరిన్ని అవకాశాలు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమిపై ఎన్నో ఆశలతో ప్రజలు గెలిపించారని.. ఎమ్మెల్యేలు అందరూ అందుకు అనుగుణంగా నడుచుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారనే విషయాన్ని ఎమ్మెల్యేలు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోవద్దని, పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్నిపెంచే విధంగా ఎమ్మెల్యేలు వ్యవహరించాలని కోరారు. తెలుగుదేశం కార్యకర్తలు, నేతలు, ఎమ్మెల్యేలతో అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా సందర్భంగా జూన్ 12వ తేదీన అమరావతిలో రెండు వేలమందితో ఓ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని చంద్రబాబు తెలిపారు. ఆ తర్వాత కూడా ఏపీవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమం చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ఎమ్మెల్యేలు ఎవరెవరు ఏం చేస్తున్నారనే సమాచారం తన దగ్గర ఉందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నేతలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చే నాటికి ఏపీలో ఉన్న పరిస్థితులు కూడా ప్రజలకు తెలియజేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. 2024 జూన్కి ముందు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని గుర్తుచేశారు. తాను నాలుగోసారి సీఎం అయ్యానని.. కానీ ఇలాంటి పరిస్థితి ఎప్పుడు చూడలేదని వెల్లడించారు సీఎం .

ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతున్నాం..

ఏపీ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధిని కొనసాగిస్తున్నామని తెలిపారు. మనం రాష్ట్ర సంక్షేమం కోసం యజ్ఞం చేస్తుంటే రాక్షసులు కొంతమంది భగ్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారిని కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఏపీలో గతంలో గంజాయి విచ్చలవిడిగా లభ్యం అయ్యేదని.. ఇప్పుడు కంట్రోల్ చేస్తున్నామని అన్నారు. శాంతి భద్రతలు, గంజాయి, రౌడీయిజాన్ని నిర్ధాక్షిణ్యంగా అణచి వేస్తామని.. ఎవరిని ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మహానాడు ఈసారి బాగా జరిగిందని చెప్పారు. వచ్చే నెల నాటికి అన్ని కమిటీలు, రాష్ట్ర కమిటీలను నియామకం పూర్తి చేస్తామని తెలిపారు. యోగా డేను జయప్రదం చేయాలని కోరారు. కార్యకర్తలు యోగా చేయడం వల్ల ఆరోగ్యం మెరుగవుతుందని చంద్రబాబు పేర్కొన్నారు.

ఎఐలో ఎపిని నెంబర్ వన్ చేస్తాం ..

ఆంధ్రప్రదేశ్ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో దేశానికి మార్గదర్శకంగా నిలపాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. ఈ దిశగా, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ చొరవతో, ప్రపంచ ప్రఖ్యాత టెక్నాలజీ సంస్థ ఎన్విడియాతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా రాష్ట్రంలో ఏఐ ఆధారిత అభివృద్ధికి పటిష్టమైన పునాది వేస్తున్నామని. విద్య, నైపుణ్యాభివృద్ధి నుంచి పరిశోధన, ఆవిష్కరణల వరకు ప్రతి అంశంలోనూ ఈ భాగస్వామ్యం కీలకం కానుందని స్పష్టం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రతినిధి : మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం (93) కన్నుమూశారు. దీంతో ఆయన కుమారుడు, రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు , గాజువాక ఎమ్మెల్యే అయినటువంటి పల్లా శ్రీనివాస్ రావు పితృవియోగం అయినట్లయ్యింది. తండ్రి మరణంతో పల్లా కుటుంబం తీవ్ర దిగ్భ్రాంతిలో మునిగిపోయింది. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పల్లా సింహాచలం, విశాఖపట్నంలోని కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయన ఆరోగ్యం విషమించడంతో తుది శ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ, ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. పల్లా సింహాచలం రాజకీయ జీవితంలో ప్రజలకు చేసిన సేవలు అపారమైనవి. ఆయన మృతి తెలుగుదేశం పార్టీకి, విశాఖపట్నం ప్రాంతానికి తీరని లోటని పలువురు పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# పల్లా సింహాచలం మృతి పట్ల సీఎం, డిప్యూటీ సీఎం సంతాపం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గారి తండ్రి, విశాఖ2 మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతి చెందారని తెలిసి చింతిస్తున్నానని ఉప ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. సింహాచలం ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. సుదీర్ఘ కాలంగా ప్రజా జీవితంలో ఉన్న ఆయన విశాఖ నగరం, పరిసర ప్రాంతాలలో సమస్యలపై పోరాడారు. ప్రజా పక్షం వహిస్తూ విశాఖపట్నం అభివృద్ధికి కృషి చేశారు. పితృవియోగంతో బాధపడుతున్న పల్లా శ్రీనివాస రావు గారికి, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానని చెప్పారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తండ్రి పల్లా సింహాచలం మృతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థించారు. విశాఖపట్నం-2 ఎమ్మెల్యేగా 1994లో గెలిచి నియోజకవర్గ అభివృద్ధికి సింహాచలం కృషి చేశారని కొనియాడారు. పల్లా కుటుంబ సభ్యులకు సీఎం ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# వారం రోజుల్లో కోటి మందికి రేషన్ పంపిణీ




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రతినిధి : వాహనాల ద్వారా రేషన్ అందించే ప్రక్రియను నిలిపివేసి ఈనెల నుంచి దుకాణాల ద్వారా లబ్ధిదారులకు నిత్యావసరాలు అందించే ప్రక్రియను ప్రారంభించింది ఏపీలోని కూటమి ప్రభుత్వం.. కేవలం వారం రోజుల వ్యవధిలోనే కోటి మంది తెల్లకార్డు లబ్ధిదారులకు రేషన్ సరుకులను పంపిణీ చేశారు. ఈ వివరాల్ని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల, వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు విజయవాడలో మీడియాకు వెల్లడించారు. రాష్ట్ర ప్రజా పంపిణీ చరిత్రలో ఒక గొప్ప మైలురాయిగా ఏడు రోజుల్లో కోటి మందికి పైగా రేషన్ సరుకులు అందించడం గర్వకారణమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన పౌర సరఫరా విధానంలో భాగంగా జూన్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా 29,796 చౌక ధరల దుకాణాల ద్వారా 1,46,21,232 మంది రేషన్ కార్డుదారులకు సరుకుల పంపిణీ ప్రారంభమైంది. ఈ ఏడు రోజుల వ్యవధిలో 1,05,27,767 మంది కార్డుదారులకు రేషన్ అందజేశామని మంత్రి తెలిపారు. అంటే 72 శాతం మందికి రేషన్ సరుకులు అందజేశామన్నారు. అదేవిధంగా 98,77,670 మంది కార్డుదారులకు పంచదార పంపిణీ చేశామని, ఇది 67.56 శాతమని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. 65 సంవత్సరాల పైబడిన వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఇంటి వద్దకే సరుకులు అందించే సేవను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఇప్పటివరకు 11,05,439 మందికి ఈ విధంగా పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రేషన్ తీసుకునే కుటుంబాల సంఖ్యలో గణనీయమైన పెరుగుదల కనిపిస్తుందన్నారు. ఇంటింటికీ సేవ లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు లబ్ధిదారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు తమకు అనుకూల సమయాల్లో రేషన్ సరుకులు తీసుకునే వెసులుబాటు కల్పించామని తెలిపారు. రేషన్ షాపుల్లో వినియోగదారుల కోసం మరింత సౌకర్యవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేశామని, గతంలో ఉన్న పాత రేషన్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టామని గుర్తు చేశారు. సరఫరా వ్యవస్థలో పొరపాట్లకు తావు లేకుండా, సేవా దృక్పథంతో డీలర్లు పనిచేయాలని సూచించారు. పారదర్శకంగా, బాధ్యతతో, ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

# ఏపీలో బిల్డర్లకు తీపికబురు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్థిరాస్తి వ్యాపారాభివృద్ధికి ఊతం ఇచ్చేలా బిల్డర్లకు డెవలప్‌మెంట్, బెటర్‌మెంట్ ఛార్జీలను వాయిదా పద్ధతిలో చెల్లించే వెసులుబాటు కల్పించింది. రూ.15 లక్షల నుంచి రూ.75 లక్షల వరకు 12 నెలల్లో, రూ.75 లక్షలు పైబడితే 24 నెలల్లో వాయిదాల్లో చెల్లించవచ్చు. బహుళ అంతస్తుల నిర్మాణ ప్రాంతంలో తనఖా 10% నుంచి 15%కి పెంచారు. బిల్డర్ల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో స్థిరాస్తి వ్యాపారాభివృద్ధి కోసం బిల్డర్లకు బంపరాఫర్ ప్రకటించింది. బహుళ అంతస్తులకు సంబంధించిన డెవలప్‌మెంట్, బెటర్‌మెంట్ ఛార్జీలను బిల్డర్లు ఇకపై వాయిదా పద్ధతిలో చెల్లించే అవకాశం కల్పించింది. ఇంపాక్ట్ ఫీజు, లేబర్‌సెస్ వంటివి విడతలవారీగా వసూలు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం డెవలప్‌మెంట్, బెటర్‌మెంట్ ఛార్జీలను కూడా ఇదే పద్ధతిలో చెల్లించేలా వెసులుబాటు కల్పించింది. దీనికి సంబంధించి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ ప్రభుత్వం రూ.15 లక్షలలోపు ఫీజులైతే ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది.

# ఓవర్‌టైం వేతనాలకు ఆమోదం తెలపడం పట్ల హర్షం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్ ఇటీవల 75 నుంచి 144 గంటల ఓవర్‌టైం వేతనాలకు ఆమోదం తెలపడంపై కార్మిక వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ విషయంపై యూనియన్ ప్రతినిధులు పలుమార్లు వినతి పత్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్మిక శాఖ అధికారులు విశాఖలో కార్మిక సంఘాలతో ఒక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కార్మిక సంఘాల నేతల అభిప్రాయాలను స్వీకరించి, వాటిని సమీక్షించి, కార్మికులకు ఉపయోగపడే నిర్ణయాన్ని మంత్రివర్గంలో తీసుకున్నారు. ఈ నేపథ్యంలో, యూనియన్ ప్రతినిధుల బృందం శనివారం ఉదయం రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ నివాసంలో ఆయన్ని కలిసి శాలువా, పుష్పగుచ్ఛంతో తమ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, ఈ నిర్ణయానికి సహకరించిన నేవీ అధికారులు లకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ బి.చిన్నారెడ్డి, జాయింట్ సెక్రటరీ పారుపూడి రవి, జి.సురేష్ రెడ్డి, ఉమా మహేష్, సత్యనారాయణ, వీర్రాజు, వై. శేఖర్, గొంప వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళల్ని అవమానించిన వారు మట్టిలో కలిసిపోతారు

● జగన్ అనే సైతాన్‌ను అమరావతి తరిమిందని ఘాటు విమర్శలు ● జగన్‌పై మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో ధ్వజం

అమరావతి : జగన్ రెడ్డి గారు! మహిళలను ఇంత ఘోరంగా మీ మీడియా సాక్షిలో అవమానించవచ్చా? అమ్మల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం మీ దిగజారుడుతనానికి పరాకాష్ట! ఆకాశాన్ని ఉమ్మేయాలనుకుంటే, అది మీ మీదే పడుతుంది. అమరావతిపై విషం చిమ్మాలనుకుంటే అది మీ తాడేపల్లి ప్యాలెస్‌పై పడుతుంది. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధాని! భూములను త్యాగాలు చేసిన అమ్మల అమరావతి. మూడు రాజధానుల కపట కుట్ర పొత్తిళ్లలో తంతుంటే, జై అమరావతి అని నినదించిన శాంతమూర్తుల పవిత్ర భూమి మన రాజధాని. జగన్ అనే సైతాన్ను తరిమేసిన అన్ని మతాల దేవతలు, దేవుళ్లు కొలువైన రాజధాని అమరావతి. కన్నతల్లిని, సొంత చెల్లిని తరిమేసిన దుర్మార్గుడికి మహిళల త్యాగాలు, గొప్పతనం ఏం తెలుస్తుంది. మహిళల జోలికి వచ్చిన, ఆడబిడ్డల అర్తికి చేసిన, అఘాయిత్యాలకు పాల్పడిన వారికి అదే చివరి రోజు అని మా ముఖ్యమంత్రి చంద్రబాబు గారు పదేపదే హెచ్చరిస్తున్నారు. విద్యార్థి దశ నుంచే మహిళలను గౌరవించేలా పాఠాలు బోధిస్తున్నాం. మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తున్నాం. అమరావతిపై విషం చిమ్మేందుకు జన్మనిచ్చిన అమ్మలను, జన్మంతా మనతో నడిచిన మహిళా లోకాన్ని కించపరిచిన జగన్ రెడ్డి గారి గ్యాంగ్‌ని ఎట్టి పరిస్థితుల్లో క్షమించం. మహిళలను కించపరిచేలా చీర, గాజులు పంపుతాం.. ఆడపిల్లలా ఏడవొద్దు, మేమేమి గాజులు తొడుక్కోలేదు.. వంటి మాటలు ఎవ్వరు మాట్లాడినా కూటమి ప్రభుత్వం ఊరుకోదు. రాష్ట్ర మహిళల్ని అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్ రెడ్డి గారు బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ కోరాలి. లేకపోతే రాష్ట్రంలో మహిళలని హింసించే మందుల్లేని మహమ్మారితో బాధపడుతున్న జగన్ మాయ రోగం పూర్తిగా నయం చేస్తాం. దేవతల రాజధాని అమరావతి.. దెయ్యం జగన్ పనిపడుతుంది.

# పెట్టుబడులకు ఏపీ అనుకూలం

● రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత ● ఏపీలో పెట్టుబడులకు కిటెక్స్ గార్మెంట్ ఆసక్తి ● త్వరలోనే సీఎం చంద్రబాబుతో కంపెనీ ప్రతినిధుల భేటీ ● ఏపీ పెట్టుబడులకు అనువైన ప్రాంతం ● 10 నెలల కాలంలోనే రూ.9.70 లక్షల కోట్ల పెట్టుబడుల రాక ● కేరళలోని కంపెనీ ప్రధాన కార్యాలయం సందర్శన ● సంస్థ నిర్వహణపై మంత్రి సవిత ప్రశంసలు



అమరావతి : టెక్స్ టైల్స్ రంగంలో ప్రపంచ శ్రేణి దిగ్గజ కంపెనీ కిటెక్స్ గార్మెంట్స్ ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. త్వరలోనే సీఎం చంద్రబాబుతో కంపెనీ యాజమాన్యం భేటీ కానుందని వెల్లడించారు. కేరళలోని కొచ్చిలో ఉన్న కిటెక్స్ గార్మెంట్స్ ప్రధాన కార్యాలయాన్ని మంత్రి సవిత శనివారం సందర్శించారు. అక్కడ తయారవుతున్న దుస్తులను పరిశీలించింది, ఉద్యోగులతోనూ మాట్లాడారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిటెక్స్ గార్మెంట్స్ చైర్మన్ సాబు జాకబ్ తో కలిసి మంత్రి సవిత మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తరవాత ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గంగా మారిందన్నారు. కేవలం పది నెలల కాలంలో రూ.9.70 లక్షల కోట్ల మేర పెట్టుబడులు వచ్చాయన్నారు. పీఎం నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ పాలిస్తోందన్నారు. పెట్టుబడులకు అవసరమైన భూ కేటాయింపులు, విద్యుత్, నీటి సౌకర్యం సహా అన్ని మౌలిక వసతులు కల్పనకు తమ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ముఖ్యంగా ఏపీలో చేనేత రంగం అభివృద్ధి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఇటీవలే నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చామన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు కేరళలలో పెట్టుబడిదారులతో సమావేశమవుతున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా కిటెక్స్ యాజమాన్యంతో భేటీ అయినట్లు మంత్రి సవిత వెల్లడించారు. సత్యసాయి జిల్లాలో కిటెక్స్ గార్మెంట్స్ ఏర్పాటుకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు సమీపంలో బెంగళూరు విమానాశ్రయంతో పాటు కృష్ణపట్నం పోర్టు, రైల్వే కనెక్టివిటీ కూడా ఉందని, దీనివల్ల ఉత్పత్తుల ఎగుమతులు ఎంతో అవకాశముందన్నారు. కర్నూల్ లో పత్తి ఎక్కువగా ఉత్పత్తవుతోందని, కిటెక్స్ గార్మెంట్స్ కావాల్సిన రా మెటీరియల్ అక్కడి నుంచే సరఫరా చేయవచ్చునని మంత్రి సవిత వెల్లడించారు.

**కిటెక్స్ నిర్వహణ భేష్**

కిటెక్స్ గార్మెంట్ నిర్వహణపై మంత్రి సవిత సంతృప్తి వ్యక్తంచేశారు. లాభార్జనతో కాకుండా నైతిక విలువలతో వ్యాపార నిర్వహణ చేస్తోందన్నారు. 15 వేల మంది ఉద్యోగులను కుటుంబ సభ్యుల్లా గౌరవిస్తుండడంపై కిటెక్స్ యాజమాన్యాన్ని కొనియాడారు. చేనేత రంగంలో కేరళలో అతిపెద్ద ఉపాధి కల్పిస్తున్న సంస్థగా నిలిచిందన్నారు. దుస్తుల తయారీలో ప్రపంచంలో రెండో అతిపెద్ద సంస్థగా కిటెక్స్ గుర్తింపు పొందిందన్నారు. ఇటీవలే తెలంగాణాలో కిటెక్స్ రూ.3,600 కోట్లు పెట్టుబడులు పెట్టిందని, ఆ రాష్ట్ర టెక్స్ టైల్స్ ఉత్పత్తిలో 15 శాతం వాటా ఈ సంస్థదేనని మంత్రి సవిత వెల్లడించారు.

**ఏపీలో కిటెక్స్ పెట్టుబడులపై హర్షం**

ఏపీలోనూ కిటెక్స్ పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేస్తూ, సంస్థ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. త్వరలో సీఎం చంద్రబాబుతో భేటీకి ఏర్పాటు చేస్తామన్నారు. సీఎంతో భేటీలో తమ పెట్టుబడి ప్రణాళికలను కిటెక్స్ యాజమాన్యం వివరించనుందన్నారు. ప్రపంచ శ్రేణి సంస్థ కిటెక్స్ గార్మెంట్స్ ఏర్పాటుకు తమ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టంచేశారు.

అంతకుముందు మంత్రి సవిత కిటెక్స్ గార్మెంట్స్ ప్రధాన కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆమెతో పాటు ఆ సంస్థ ఎండీ సాబు జాకబ్, ఇతర సిబ్బంది ఉన్నారు.

## మహిళలపై అసభ్య వ్యాఖ్యలతో
# సైకో బ్యాచ్ పైశాచిక ఆనందం

**మంత్రి గొట్టిపాటి రవికుమార్**



అమరావతి : మహిళలపై వైసీపీ భజన బ్యాచ్ ఎందం, సైకో బ్యాచ్ అసభ్య వ్యాఖ్యలు చేస్తూ పైశాచిక ఆనందం పొందుతోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డలను అవమానించేలా మాట్లాడిన ఏ వ్యక్తినైనా ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టుల ముసుగులో కొందరు విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అవినీతి సొమ్ముతో స్థాపించిన సాక్షి మీడియాలో కూర్చుని చేసిన వ్యాఖ్యలు యావత్ మహిళా లోకాన్నే తీవ్ర మనోవేదనకు గురి చేశాయని తెలిపారు. రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో 11 స్థానాలకు పరిమితం చేసి బుద్ధి చెప్పినా సిగ్గురాలేదని, ఇంకా అమరావతి, ఆ ప్రాంత మహిళా రైతులపై విషం కక్కడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. టీవీ చర్చలు ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలవాలని అన్నారు. జుగుప్సాకర వ్యాఖ్యలతో మహిళలను కించపరిచేవారు మనుషులేనా అని నిలదీశారు. గత పాలకులు ఎక్కడి నుంచి పాలన చేశారని, అమరావతిలో కాదా అని ప్రశ్నించారు. వైసీపీ అధినేత జగన్కు మహిళల పట్ల గౌరవం లేకనే తన పార్టీ నేతల్ని కూడా విలువల్లేని వారిగా తయారు చేశారన్నారు. మహిళలపై మరో మారు నోరు జారితే వేరే రూపంలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ మేరకు గొట్టిపాటి రవి కుమార్ ట్విట్ చేశారు.



# బందరులో పుట్టడం మనందరి అదృష్టం

● బందరు పోర్టును 2026 జూన్, జులైలో ప్రారంభిస్తాం ● మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి : హైదరాబాద్ నవాబుల కాలం నుంచి కొన్ని శతాబ్దాలుగా వెలుగొందినటువంటి గడ్డ ఈ బందరు గడ్డ, ఇక్కడ పుట్టడం మనందరి అదృష్టం అని అందుకు ఒకసారి గట్టిగా భగవంతుడికి ధన్యవాదాలు తెలియజేద్దామని రాష్ట్ర గనులు, భూ గర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం మసులా బీచ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శుక్రవారం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఈ రోజు ఒక మంచి ఆలోచనతో మన ప్రాంతంలో కూడా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అలాగే ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ అదేవిధంగా యువ నాయకులు శ్రీ నారా లోకేష్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో కూడా ముందుకు తీసుకెళ్లడానికి టూరిజం రంగంను ప్రమోట్ చేస్తున్నారన్నారు. అతి తక్కువ ఖర్చుతో అతి ఎక్కువ ఉద్యోగవకాశాలు ఈ రంగంలో సృష్టించ వచ్చాన్నారు. అధిక జీడీపీ ని కూడా పెంచుకునే రంగం టూరిజం అని అన్నారు. ఉద్యోగ అవకాశాలు మనం ఎక్కువ పెంచుకోవడానికి అవకాశం ఉన్నటువంటి రంగం టూరిజం అని అన్నారు.. ఇవాళ ప్రపంచంలో కొన్ని దేశాలు టూరిజం మీద బ్రతుకుతున్నాయి అంటే మనం టూరిజం రంగాన్ని చాలా నిర్లక్ష్యం చేసుకున్నాం అని, దానికోసమే మసులా ఫెస్ట్ – 2025 ని నిన్ననే ప్రారంభించి, రెండో రోజు చేసుకుంటున్నామన్నారు.. నాలుగు రోజులపాటు ఈ కార్యక్రమాన్ని మనం నిర్వహించుకుంటున్నామన్నారు. గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన హిస్టారికల్ సినిమాకి డైరెక్ట్ చేసి మన ముందుకు వచ్చినటువంటి జ్యోతి కృష్ణ గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేద్దామన్నారు. ఆ సినిమాలో నటించిన హీరోయిన్ నిధి అగర్వాల్ కు అభినందనలు తెలియజేద్దామన్నారు. అదేవిధంగా జబర్దస్త్ టీమ్ బుల్లెట్ భాస్కర్ ఆధ్వర్యంలో ఇక్కడ ప్రదర్శనలు ఇవ్వడం అభినందించదగ్గ విషయమన్నారు. నేను 2014 లో మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పుడు ఈ బీచ్ అభివృద్ధికి 10 కోట్లతో చేసామన్నారు. కానీ తర్వాత గవర్నమెంట్ మారిపోవడం మళ్లీ ఈ బీచ్ ను మూసేశారన్నారు.. ఆ రోజున వచ్చినట్టు నాకు అవకాశం ఈ రోజు కూడా వచ్చిందన్నారు.. గౌరవ ముఖ్యమంత్రి ఆశీర్వచనంతో రాజధాని అమరావతిలో నిర్మించే ఐకానిక్ టవర్ ఫ్లాగ్ ను మనం మచిలీపట్నంలో ఏర్పాటు చేసుకున్నామన్నారు. అసెంబ్లీని మనమే అడ్వాన్స్ గా మచిలీపట్టణంలో నిర్మాణం చేసినట్టు, ఇండియన్ ఫ్లాగ్ ని 100 ఫీట్ హైట్ లో ఫస్ట్ టైం మన మచిలీపట్నం లో నిర్మించుకున్నామన్నారు. కృష్ణాజిల్లాలో మనం మచిలీపట్నం నేషనల్ కాలేజీలో గాంధీ గారికి మొదటిసారి ఇండియన్ ఫ్లాగ్ ను అందించిన వ్యక్తి పింగళి వెంకయ్య గారు మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం మనం గర్వించదగ్గ విషయమన్నారు. అలాంటి గడ్డ బందరు గడ్డ అని కొనియాడారు. నేషనల్ బీచ్ కబడ్డీకి 29 రాష్ట్రాల నుంచి మసులా ఫెస్ట్ కు వచ్చారన్నారు... 20 రాష్ట్రాల నుంచి సీ కయాకింగ్ పోటీలకు మహిళల, పురుషులకు చెందిన టీమ్స్ వచ్చారు.. విజయవాడ మొత్తం బందరుకు కదిలి వచ్చినట్లు ఉందన్నారు. హరి హర వీర మల్లు ఒక మల్ల యోధుడు కథ అని ఆయన ఇక్కడే మన రాష్ట్రంలో, మన ప్రాంతంలోనే తిరిగారనే కథ ఉందన్నారు. అలాంటి నేపథ్యం కలిగిన సినిమాను విజయవంతం చేద్దామన్నారు. పోర్టు కోసం 100 రోజులు దీక్ష చేసి, ఎన్నో పోరాటాల ద్వారా తెచ్చుకున్నామన్నారు. పోర్టు పనులు చాలా స్పీడుగా జరుగుతున్నాయి, 2026 జూన్ గాని జూలై లోగాని పోర్టు ప్రారంభం అవుతుందన్నారు. దీనివల్ల మన యువతకు వేల ఉద్యోగవకాశాలు లభిస్తాయన్నారు. మనం స్వదేశీ దర్శన కింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి ఒక రూ. 120 కోట్లతో డిపిఆర్ తయారుచేసి పంపించడం జరిగిందన్నారు. ఇప్పటికే చాలామంది మేము వచ్చి ఇక్కడ రిసార్ట్స్ కడతామని చాలామంది ముందుకు వస్తున్నారన్నారు. దాని ద్వారా మనకి ఎంప్లాయిమెంట్ వస్తది, మన యువతకి ఈ ప్రాంతంలో అభివృద్ధి వస్తుందన్నారు. షిప్ యార్డు కు 3 కంపెనీలు వస్తున్నాయన్నారు.

షిప్ బిల్డింగ్ బీచ్ వద్ద తయారు అవుతుందన్నారు. ఇవన్నీ వస్తే మచిలీపట్టణం అభివృద్ధికి తిరుగు ఉండదన్నారు. మసులా ఫెస్ట్ కు 300 మంది వివిధ రకాల క్రీడాకారులు మచిలీపట్టణంకు వచ్చారన్నారు.

మన గడ్డ మీద ఏది చేసినా సక్సెస్ అవుతుందనే నమ్మకాన్ని హరి హర వీరమల్లు సినిమా యూనిట్ కి కల్పిద్దామని అన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు సినిమా సక్సెస్ కావాలని ఈ వేదిక మీదు నుంచే అభినంధనలు తెలియజేశారు. 1972 కు ఫోన్ చేద్దాం డ్రగ్స్ ను అరికడదామని పిలుపునిచ్చారు. హరి హర వీరమల్లు టీజర్ ని ఈ వేదిక మీద నుంచి విడుదల చేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు, కలెక్టర్ డీ.కె. బాలాజీ, తదితర జిల్లా అధికారులు, సినిమా రంగానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## యావత్తు మహిళా లోకం సిగ్గు పడేలా
# అవమానించిన కృష్ణంరాజును శిక్షించాలి

● రాష్ట్ర మహిళలు తల దించుకొనేలా అసభ్యంగా మాట్లాడిన వ్యక్తిపై యావత్తు ఆంధ్రా మహిళా లోకం తిరగబడుతుంది

● రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



ఏలూరు, సూర్య బ్యూరో: కృష్ణంరాజు అనే జర్నలిస్టు చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని ,వాటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాక్షి డిబేట్ లో కృష్ణంరాజు మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం దుర్మార్గం, హేయమైన చర్య అన్నారు. ప్రపంచ రాజధాని అమరావతి నిర్మాణానికి చుట్టు ప్రక్కల రైతులు మహిళలు సుమారు 35 వేల ఎకరాలు రాజధానికి త్యాగం చేశారన్నారు, అలాంటి ప్రాంత వాసులైన మహిళలను కించపరిచే విధంగా అమరావతి వేశ్యలకు కు ప్రసిద్ధి అనడం సిగ్గు చేటు అని, ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సభ్య సమాజం తలదించుకునేలా చేస్తుందని ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.వారి మాటలు వెనక్కి తీసుకొని, క్షమాపణ చెప్పాలని కోరారు, లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి సాక్షి పత్రిక పై,కృష్ణంరాజుపై తిరుగుబాటుతప్పదని, రాజును మహిళలు తరిమి, తరిమి, కొడతారని ఆయన హెచ్చరించారు. అమరావతి ప్రాంతం, ఎన్నో చారిత్రక కట్టడాలకు,చరిత్రకు ప్రసిద్ధి అన్నారు, అమరావతి బుద్ధుని ఆలయం, బౌద్ధ గృహలు, పాడి పంటలకు, ఎన్నో త్యాగాలకు ప్రసిద్ధి గాంచిన అమరావతి రాజధానిని, కించి పరిచేలా మాట్లాడడం చాలా సిగ్గు చేటన్నారు, తెలుగుదేశం పార్టీ తరవున మహిళల పక్ష పాతిగా ఈ సంఘటనను తీవ్రంగా పేర్కొని ఖండిస్తున్నామన్నారు.ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వారికి వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక ప్రచారం కోసం, వారి మనుగడ కోసం ఇలాంటి చౌకబారు మాటలు మాట్లాడుతున్నారన్నారు, ఇలాంటి వారిని మహిళా లోకం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు,అమరావతి ప్రాంతంలో ఎయిడ్స్ కంట్రోల్ స్వచ్ఛంద సంస్థలు ఎక్కువగా ఉన్నాయని అందునే అక్కడ వేశ్యలు, వేశ్య గృహాలు ఎక్కువ అనడం వారి అజ్ఞానానికి ,వారి అవివేకానికి నిదర్శనమన్నారు. అవి కేంద్ర ప్రభుత్వం ద్వారా నడుపబడే సంస్థలు అని, అవి ప్రతి పట్టణ నగర ప్రాంతాల్లో ఉంటాయని అలాంటి సంస్థలు విచ్చల విడి శృంగారం వలన వచ్చే అనార్థాలు ,రోగలపై ప్రజల్లో అవగాహన కల్పించి స్వచ్ఛంధ సంస్థలని వాటిని యావత్తు మహిళల్ని దూషించడం వారి విజ్ఞతకే వదిలి వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# పాలనా వ్యవస్థ జవాబుదారీతనం అవసరం



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్, శనివారం విజయవాడ లోని ఓ హోటల్లో మీడియా మిత్రులతో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఈ సంవత్సర కాలంలో వైద్య ఆరోగ్య శాఖ లో చోటు చేసుకుంటున్న మార్పులు మరియు ప్రగతికి కారణమైనటువంటి వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి, అధికారులకి, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందికి, నర్సింగ్ సిబ్బందికి అభినందనలు తెలియచేసారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆశలకు ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగానే మరియు వారి నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగానే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా ఈ సంవత్సర కాలం పాటు కూటమి ప్రభుత్వం ఎంతో జవాబుదారీతనంతో వ్యవహరించిందన్నారు. అందులో భాగంగానే వైద్య శాఖలో పై అధికారుల నుంచి కిందిస్థాయి వరకు గల సిబ్బంది సహకారంతో తులనాత్మక, గుణాత్మక, సకారాత్మక మార్పులు తీసుకురాగలిగామని , తద్వారా ప్రజలకి అందుతున్న నాణ్యమైన సేవలు మౌలిక సదుపాయాల కల్పన, డయాగ్నస్టిక్ పరికరాల పెంపు, సమయానికి డ్యూటీకి రావడం, పేషంట్ల పట్ల నిబద్ధతగా వ్యవహరించడం వంటి అంశాలే దీనికి ప్రమాణం అన్నారు.

అంతే కాకుండా 2024–25 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ కింద 30కి పైగా పథకాల్ని అమలు చేసిన తీరు, సాధించిన ఫలితాల్ని గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ.100 కోట్లను ప్రోత్సాహక బహుమతిగా విడుదల చేసిందని మంత్రి తెలిపారు. ఈ గుర్తింపు ప్రజారోగ్యం పట్ల కూటమి ప్రభుత్వం నిబద్ధత, పథకాల అమలులో అవలంబించిన విభిన్న వైఖరికి కేంద్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సహకమే నిదర్శనమన్నారు.

గ్రామ స్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలందించడానికి ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఆలోచనల మేరకు దేశవ్యాప్తంగా గ్రామాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణాన్ని చేపట్టారని, ఇందులో భాగంగా గత ప్రభుత్వ హయాంలో కేవలం 3,000 మందిరాల్ని మాత్రమే నిర్మించిందని, కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలోనే 3,318 భవనాల నిర్మాణాలకు కేంద్ర అనుమతి పొంది రూ.1,065 కోట్లతో నిర్మాణ పనులను చేపట్టారని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ప్రజారోగ్యానికి మేలు చేసే క్రిటికల్ కేర్ బ్లాకులు గత ప్రభుత్వ హయాంలో 14 మాత్రమే మంజూరు కాగా, కూటమి ప్రభుత్వం అదనంగా మరో 10ని సాధించిందని మంత్రి తెలిపారు. ఈ విషయంలో గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధుల్ని విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసిందని, ఈ బ్లాకులపై ఇప్పటి వరకు అయిన రూ.90 కోట్ల ఖర్చులో కూటమి ప్రభుత్వం గత ఒక ఏడాదిలోనే రూ. 62 కోట్లు ఖర్చు చేసి తన విశిష్టతను చాటుకుందని మంత్రి వివరించారు.

రోగ నిర్ధారణ పరీక్షల సామర్థ్యాన్ని పెంచే దిశగా కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యల్ని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ మీడియాకు వివరించారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో కేవలం 13 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబరెటరీల్ని ఏర్పాటు చేసే ప్రయత్నం చేయగా, కూటమి ప్రభుత్వ ఒక ఏడాదిలోనే అటువంటి మరో 13 కేంద్రాల్ని ఏర్పాటు చేస్తుందని మంత్రి తెలిపారు. సర్వజనాసుపత్రుల్లో ఈ సామర్థ్యాన్ని పెంచేందుకు కూటమి ప్రభుత్వం ఒక ఏడాదిలో 3,200లకు పైగా ఆధునిక పరీక్షా పరికరాల్ని ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు.

రోగ నిర్ధారణ పరీక్షల్ని ప్రజల ఇంటి వద్దే చేసే దిశగా కూటమి ప్రభుత్వం ప్రభావంతమైన చర్య చేపట్టిందని, ఇందులో భాగంగా 104 సంచార వైద్య వాహనాల ద్వారా ఇళ్ల వద్దనే 47 పరీక్షలు చేస్తారని, ఈ దిశగా పైలెట్ ప్రాజెక్టు కుప్పంలో అమలు చేయబోతున్నామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

క్యాన్సర్ మరియు గుండె జబ్బుల నివారణకు కూటమి ప్రభుత్వం అవసరమైన చర్యల్ని చేపట్టిందని మంత్రి తెలిపారు. అదే రీతిన నవ సమాజ స్థాపనకు ప్రధాన కారకులయ్యే స్కూలు విద్యార్థుల ఆరోగ్య సమస్యల్ని ముందుగానే గుర్తించి తగు నివారణ చర్యల్ని చేపట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన స్క్రీనింగ్ కార్యక్రమాలు మంచి ఫలితాల్నిస్తున్నాయని మంత్రి వివరించారు.

సమావేశంలో భాగంగా సంవత్సర కాలం పాటు వైద్య రంగంలో కూటమి ప్రభుత్వం చేసిన కృషి వలన వచ్చిన మార్పులను మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ నివేదిక వెల్లడించడం జరిగింది. అందులోని ముఖ్యంశాలు:

గత ప్రభుత్వ పాలన వలన ప్రజారోగ్య వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని, వారి వైఖరి హామీలు గాంబీర్యం ...అమలులో డొల్లతనం అన్న రీతిగా సాగిందని, దీంతో పాటు కేంద్ర ప్రభుత్వ నిధుల దారి మళ్లింపు, రాష్ట్ర వాటా నిధుల్ని విడుదల చేయకపోవడం వంటి చర్యలతో ప్రజారోగ్య రంగం పలు సమస్యలపాలైందని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వివరించారు. రూ.8,400 కోట్ల ఖర్చుతో 17 ప్రభుత్వ వైద్య కళాశాలల్ని ఒకే సారి నిర్మిస్తామంటూ డ్రామాలు చేసి, అధికారం నుండి వైదొలిగే నాటికి అందులో కేవలం 14 శాతం మాత్రమే ఖర్చు చేసిందని, అదే రీతిన రూ.12,000 కోట్ల ఖర్చుతో నాడు–నేడు కార్యక్రమంపై నానా హంగామా చేసి పదవి నుండి వైదొలిగే నాటికి అందులో కేవలం 17 శాతం మాత్రమే ఖర్చు చేసిందని మంత్రి వివరించారు.

ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడి సూచనల మేరకు జూన్ 21 ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష ప్రాంతాల్లో 2 కోట్ల పైగా భాగస్వాములతో ఆరోగ్యాంధ్రప్రదేశ్ ను సాధించే దిశగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు , రానున్న కాలంలో డిజిటల్ ఆరోగ్య సేవలు, కల్తీలేని ఆహార పదార్థాలు మరియు నాణ్యమైన మందుల్ని ప్రజలకు సరఫరా చేసేందుకు ఎన్ఫోర్స్మెంట్ యంత్రాంగాన్ని పటిష్టం చేసే విషయంపై దృష్టి సారిస్తామని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ సమావేశానికి వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి.కృష్ణబాబు, కమీషనర్ డాక్టర్ జి.వీరపాండియన్ మరియు ఇతర అధికారులు ఈ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

# ఏపీలో గూగుల్ సంస్థ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రపంచ దిగ్గజ సంస్థ గూగుల్ ఆంధ్రప్రదేశ్‌కు రాబోతోంది. ఈ మేరకు గూగుల్ ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారు. అమరావతిలో గూగుల్ ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ప్రారంభించనుంది.. దీని కోసం నెక్కల్లులో స్థలాన్ని పరిశీలించారు. విమానాశ్రయం, రైల్వే స్టేషన్ దగ్గరలో ఉండటంతో ఆ స్థలంపై ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. గూగుల్ సంస్థ ప్రతినిధులు ప్రభుత్వంతో ఉన్నత స్థాయిలో చర్చిస్తున్నారు. అనంతవరం, నెక్కల్లు మధ్య ఈ–8 రోడ్డు పక్కన 143 ఎకరాల భూమి ఉంది. ఈ సర్వే నంబర్లు 10, 12, 13, 15, 16లలో ఈ భూమి ఉంది. ఈ భూమిని గూగుల్‌కు కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గూగుల్ ప్రతినిధులు, సీఆర్డీఏ అధికారులు కలిసి నెక్కల్లులో స్థలాన్ని పరిశీలించారు. గూగుల్ సంస్థ ప్రారంభించబోయే ప్రతిష్టాత్మక ప్రాజెక్టును అమరావతిలో ప్రారంభించనున్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

**బక్రీద్ సందర్భంగా సింగరాయకొండలో ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసిన మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



ప్రకాశం / సింగరాయకొండ, : బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండడమే ఈ పండుగ ఇచ్చే సందేశమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం నాడు బక్రీద్ సందర్భంగా ప్రకాశం జిల్లా సింగరాయకొండ ఈద్గాలో ముస్లింలతో కలసి మంత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు, రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ....బక్రీద్ పర్వదినం రోజున ఖుర్బానీ ఇచ్చే ముస్లింలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందన్నారు. ఈ పండుగ త్యాగనిరతికి ప్రతీక అని, ఇతరుల పట్ల ప్రతి ఒక్కరూ సోదరభావం చూపాలని పేర్కొన్నారు.

త్యాగం మనిషిని ఉన్నతుడిని చేస్తుందని, మహనీయుని త్యాగానికి గుర్తుగా ముస్లింలు బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. దైవ ప్రసన్నం కోసం తనకిష్టమైన ఎలాంటి వస్తువునైనా త్యాగం చేయాలని ఖుర్బాని సంప్రదాయం ప్రతి యేటా గుర్తు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని మంత్రి డా.డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి ఆకాంక్షించారు.

# పల్లా సింహాచలం ఆత్మకు శాంతి చేకూరాలి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గాజువాక ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గారి తండ్రి మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం గారి మృతికి చింతిస్తున్నానని సింహాచలం గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్టు రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి ఒక ప్రకటనలో తెలియజేశారు. దివంగత సింహాచలం గారు 80వ దశకం నుంచి రాజకీయాల్లో ఉంటూ చురుకైన పాత్ర పోషించారని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.ముఖ్యంగా విశాఖ–2 ఎమ్మెల్యేగా సింహాచలం గారు విశేష సేవలందించారని ఆయన కొనియాడారు. అంతేగాక విశాఖపట్నం నగరాభివృద్ధికి మరీ ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారన్నారు.ఈసందర్భంగా గాజువాక ఎంఎల్ఏ పల్లా శ్రీనివాసరావు గారికి ఆయన కుటుంబానికి మంత్రి పార్థసారథి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నట్టు మంత్రి పార్థసారథి ఆ ప్రకటనలో తెలియజేశారు.



# మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరికి షాక్

● కరెంట్ బిల్లుల విషయంలో వివాదం ● రూ.43.5 కోట్లు బకాయిలు ఉన్నాయి ● మద్దాలి గిరికి నోటీసులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరి విద్యుత్ బిల్లుల వ్యవహారం దుమారం రేపుతోంది. ఆయన స్పిన్నింగ్ మిల్లుల విద్యుత్ బకాయిలు రూ.43.5 కోట్లు పేరుకుపోవడంతో అధికారులు ఇంటి కనెక్షన్ తొలగించాలని నోటీసు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో వసూళ్లు సక్రమంగా జరగలేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో గిరి కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారం రాజకీయంగానూ చర్చనీయాంశంగా మారింది.


వైఎస్సార్‌సీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరికి సంబంధించిన విద్యుత్ బిల్లుల అంశం తెరపైకి వచ్చింది. ఆయనకు సంబంధించిన రెండు స్పిన్నింగ్ మిల్లుల విద్యుత్ బకాయిలు రూ.43.5 కోట్లు చెల్లించకపోవడంతో ఆయన ఇంటి విద్యుత్ కనెక్షన్ తొలగించడానికి అధికారులు నోటీసు జారీ చేశారు. మద్దాలి గిరిధర్‌కు చెందిన స్పిన్నింగ్ మిల్లులు విద్యుత్ శాఖకు భారీగా డబ్బులు బాకీ ఉన్నాయి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ డబ్బులు కట్టమని అడిగితే పట్టించుకోలేదు. దీంతో విద్యుత్ శాఖ అధికారులు ఆయన ఇంటికి కరెంటు కట్ చేస్తామని నోటీసు ఇచ్చారు.

కోర్టు ఆదేశాల మేరకు ప్రస్తుతం కరెంటు సరఫరా చేస్తున్నారు. ఈ మేరకు విద్యుత్ సంస్థకు సంబంధించిన లాయర్ కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. ఈ మేరకు విద్యుత్‌శాఖ అధికారులు రెవెన్యూ రికవరీ చట్టం ద్వారా బకాయిల వసూలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈక్రమంలో ఏపీ సీపీడీసీఎల్ సీఎండీగా కొత్తగా నియమితులైన పుల్లారెడ్డి జిల్లాల పర్యటనలో గుంటూరు రాగా.. అధికారులు మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరి విద్యుత్ బకాయిల విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

మద్దాలి గిరి 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరవున గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీచేసి విజయం సాధించారు. ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన వైఎస్సార్‌సీపీకి దగ్గరయ్యారు.. అప్పటి ముఖ్యమంత్రి జగన్‌కు మద్దతు తెలిపారు. అయితే 2024 ఎన్నికల్లో మద్దాళి గిరికి వైఎస్సార్‌సీపీ టికెట్ ఇవ్వలేదు.. ఆయన బదులు మాజీ మంత్రి విడదల రజినిని పోటీ చేయించగా.. ఆమె కూడా ఓడిపోయారు. 2024 ఎన్నికల ఫలితాల తర్వాత మద్దాలి గిరి వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేశారు. ఇప్పుడు ఈ కరెంట్ బిల్లుల వివాదంలో ఉన్నారు.

# 10 వేల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ

● బలమైన ఏఐ వ్యవస్థను నిర్మించడానికి ఎన్విడియాతో అవగాహన ఒప్పందం ● లోకేశ్ నాయకత్వంలో, రాష్ట్రంలో బలమైన ఏఐ వ్యవస్థ ● రాష్ట్రం నుంచి 500 ఏఐ స్టార్టప్లు ప్రారంభం ● ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



అమరావతి : భారతదేశ ఏఐ విప్లవానికి నాయకత్వం వహించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాహసోపేతమైన చొరవను స్వాగతిస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఐటీ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో, రాష్ట్రంలో బలమైన ఏఐ వ్యవస్థను నిర్మించడానికి ఎన్విడియాతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. స్వర్ణ ఆంధ్రప్రదేశ్కు పునాది : పాఠ్యాంశాలు, శిక్షణ కోసం ఎన్విడియా సంస్థ మద్దతుతో రాబోయే రెండు సంవత్సరాలలో 10వేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు నైపుణ్య శిక్షణ పొందుతారన్నారు. రాష్ట్రం నుంచి 500 ఏఐ స్టార్టప్లు ప్రారంభం కానున్నాయని ఆయన వెల్లడించారు. మౌలిక సదుపాయాలు, పరిశోధన సామర్థ్యాలను రూపొందించడానికి ఎన్విడియాతో కలిసి భారతదేశంలో మొట్టమొదటి ఏఐ విశ్వవిద్యాలయాన్ని స్థాపించడానికి ప్రణాళికలు జరుగుతున్నాయని వివరించారు. విద్య, నైపుణ్యం నుంచి పరిశోధన, ఆవిష్కరణ వరకు ఈ చొరవ స్వర్ణ ఆంధ్రప్రదేశ్కు పునాది వేస్తోందన్నారు.

# అస్తమాకు చేప ఔషధమా?

మృగశిర నెల ప్రారంభం కాగానే ఆస్తమా రోగులు హైదరాబాద్ లోని బత్తిని సోదరులు ఇచ్చే చేప ప్రసాదం కోసం ఎదురుచూస్తారు. ఏటా కొన్ని లక్షల మంది ఈ ప్రసాదాన్ని భారీ క్యూలైన్లలో నిలబడి స్వీకరించారు. ఉబ్బసం(ఆస్తమా) వ్యాధిగ్రస్తులకు ఇది దివ్య ఔషధంగా భావిస్తారు. కొన్ని దశాబ్దాలుగా వాళ్లు ఈ ప్రసాదాన్ని ఉచితంగానే పంపిణీ చేస్తున్నారు. అయితే ఈ ప్రసాదం ఇప్పటికి పలు వివాదాలకు కారణం అవుతుంది. చేప ప్రసాదానికి ఎలాంటి శాస్త్రీయత లేదని కొందరు, అద్భుతంగా పనిచేస్తుందని మరి కొందరు వాదిస్తున్నారు. ఇంతకీ ఇది మెడిసినా.. లేక ప్రసాదమా..? అన్న చర్చ తెరమీదకు వచ్చింది. చేప ప్రసాద పంపిణీని జన విజ్ఞాన వేదిక మొదటి నుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఎలాంటి శాస్త్రీయ నిర్ధారణ లేకుండా చేప ప్రసాదాన్ని అక్రమంగా పంపిణీ చేస్తున్నారనేది వారి ఆరోపణ. దీనిపై 2013లో హైకోర్టును ఆశ్రయించింది. అప్పుడు దీన్ని 'మందు' అని పిలవద్దని హైకోర్టు ఆదేశించింది. దీంతో బత్తిన సోదరులు దీన్ని "చేప ప్రసాదం" గా వ్యవహరించటానికి అంగీకరించారు. అయితే ఈ చేప ప్రసాదం తయారీ, పంపిణీ పరిశుభ్రమైన వాతావరణంలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల పర్యవేక్షణలో జరపాలని కోర్టు ఆదేశించింది. దీన్నీ ఎక్కడ పాటించడం లేదు. చేప ప్రసాదాన్ని ఎక్కడా "చేప మందు"గా ప్రచారం చేయరాదని, వీటిని ఉల్లంఘించిన పక్షంలో సర్కారు వెంటనే చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశించింది. అయినప్పటికీ చేప ప్రసాదంపై ఎలాంటి పరిశోధన లేకుండా గుడ్డిగా ప్రతి ఏటా పంపిణీ జరుగుతుంది. ఈ మందులో ఉబ్బసాన్ని తగ్గించే 'మందు' ఏది లేదని ప్రయోగశాలలో ప్రయోగపూర్వకంగా నిర్ధారించబడినది. అయినా ప్రభుత్వం కోట్లు ఖర్చుపెట్టి ఏర్పాట్లు చేయగా.. బత్తని సోదరు ఈ మందు పంపిణీకి సిద్ధమయ్యారు. ఈ ఏడాది జూన్ 8,9 తేదీలలో హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో పంపిణి చేస్తారు. దీని కొరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనాలు తరలి వస్తుంటారు. ప్రభుత్వం సైతం అధికారికంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.

వాతావరణ పరిస్థితులు, శరీరతత్వం, వయసు రీత్యా మానవులకు అనేక రోగాలు చుట్టుముడుతుంటాయి. వీటిని నేడు ఆధునిక వైద్యం ఉంది. అయినా కొన్ని రోగాలు ఏలాంటి మందులకు లొంగకుండా దీర్ఘకాలిక జబ్బులుగా మారుతున్నాయి. ఆస్తమా అనే భయంకరమైన వ్యాధి కూడా ఈ కోవకు చెందినదే. వాస్తవంగా వర్షాకాలం ప్రారంభం కాగానే ఆస్తమా వ్యాధిగ్రస్తులు అనేక అవస్థలు పడుతుంటారు. ఈ సమయంలో ఉపశమనం కోసం ఏ మందు ఇచ్చిన వేసుకునే బలహీనత వారిలో ఏర్పడుతుంది. ఈ క్రమంలో బత్తినిసోదరులు చేప మందు ఏళ్ళ నుంచి పంపిణీ చేస్తున్నారు. ఈ చేప మందులో బ్రతికున్న చేపలు పసుపు పేస్ట్ తో పూసి నోట్లోకి వదులుతారు. అప్పుడు అవి చనిపోతాయని, దానివల్ల ఎలాంటి ఉపయోగం లేదని వైద్యులు చెబుతున్నారు. ఒకరి నోట్లో చేపను పంపిన తర్వాత అదే చేత్తో మరొకరికి నోట్లో చేప పెడితే దాని వలన అనేక రకమైన వైరల్, బ్యాక్టీరియా వ్యాధులు ఒకరి నుంచి మరొకరికి సంభవిస్తాయని వైద్యులు అంటున్నారు. గతంలో చేప ప్రసాదం కోసం భారీ క్యూ లైన్ లో తొక్కిస్లాట జరిగి ప్రాణాలు పోయిన సందర్భాలున్నాయి. అంతేకాకుండా జనాల రద్దీతో కాలుష్యం ఏర్పడి ఇతర వ్యాధులు కూడా సోకే అవకాశం ఉంది. ఆస్తమా అనేది దీర్ఘకాలమైన జబ్బు, తొలిదశలో గుర్తిస్తే చికిత్స సులువవుతుంది. వీటిని తెలుసుకొని ఆధునిక చికిత్స పొందవలసిన అవసరం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. ఆస్తమాకు ప్రస్తుతమున్న వైద్య విధానంలో ఉపశమనమే తప్ప పూర్తి నివారణ అంత తేలిక కాదంటారు. కావున చేప ప్రసాదం పంపిణిపై ప్రభుత్వం పునరాలోచించాలి. ఏర్పాట్ల కోసం ప్రజా ధనాన్ని వృథా చేయవద్దు. అంతేకాకుండా మత్స్య శాఖ చేప పిల్లల సరఫరాను నిలిపివేయాలి. ఆస్తమా వ్యాధికి అన్ని జిల్లా కేంద్ర, ఏరియా ఆసుపత్రిలో చికిత్స శిబిరాలను ఏర్పాటు చేయాలి. ఇటీవల భారతదేశంలో సుడో సైన్స్ (అసత్య సైన్సు) ప్రచారం విస్తృతంగా పెరుగుతుంది. ఇటీవల పతంజలి ఉత్పత్తులపై తప్పుదారి పట్టించే ప్రకటనలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా పరిగణించినది. ఇలాంటివి ప్రజలను గందరగోళానికి గురిచేస్తాయి. మరోవైపు మృగశిర కార్తి ప్రారంభం రోజు ప్రజలు చేపలు విపరీతంగా తినడానికి తీసుకువెళ్తారు. దీంతో ఆ రోజు చేపల ధరలు భారీగా పెరుగుతాయి. వాస్తవంగా చేపలు తినడం మంచిదే కానీ, ఆ రోజు తినడం వల్ల ఆరోగ్యానికి మంచి జరుగుతుందనుకోవడం పొరపాటే. కావున ప్రజలు శాస్త్రీయంగా ఆలోచించడం నేర్చుకోవాలి. ప్రపంచంలో ఎక్కడలేని చేప ప్రసాదం భారత్ లోనే ఎలా చలామణి అవుతుందో ఒక్కసారి ఆలోచించాలి. ప్రజలు ప్రశ్నించక గుడ్డిగా నమ్మితే ఇలాంటి సాంప్రదాయ వైద్య విధానాలకు ఆదరణ పెరిగి భారత దేశంలో విపరీతంగా మార్కెట్ అవుతున్నాయి. వీటిని వికటించి చాలా మంది చనిపోతున్నారు కూడా. గుడ్డిగా నమ్మడం, మూఢ నమ్మకాలు ప్రోత్సహించడం ప్రభుత్వ విధానంగా ఉండకూడదు. అదేవిధంగా రాజ్యాంగంలో ఆర్టికల్ 51ఏ(హెచ్) ప్రకారం శాస్త్రీయ దృక్పథాన్ని మానవ జిజ్ఞాసని, పరిశోధన, సంస్కరణ స్ఫూర్తి పెంపొందింపచేయాలి. అప్పుడు ఇలాంటి సైన్సు లేని మందులకు ప్రజలు దూరంగా ఉంటారు.

# కుమ్ములాటలతో కుదేలవుతున్న పార్టీలు

భాస్కర్ యలకంటి
8919464488

■ అంతర్గత ప్రజాస్వామ్యం కాస్త ఎక్కువేనని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ■ క్రమశిక్షణకు మారుపేరుగా భావించే బిజెపి లోనూ లుకలుకలు ■ ఏకఛత్రాధిపత్యం కింద నడిచే బిఆర్ఎస్ లోనూ సిగపట్లు
■ గ్రూపులుగా విడిపోయి వ్యవహారాలు నడిపిస్తున్న ఎమ్మెల్యేలు ఎంపీలు
■ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుండడంతో పార్టీ శ్రేణులు ఉక్కిరిబిక్కిరి

తెలంగాణ రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీలు అసమ్మతి స్వరాలతో, అసంతృప్తి జ్వాలలతో, అంతర్గత కుమ్ములాటలతో సతమతమవుతున్నాయి. ఉద్యమ పార్టీగా ప్రత్యేకతను సంతరించుకుని సుమారు పది సంవత్సరాలు అధికారాన్ని చెలాయించిన బిఆర్ఎస్, ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో గత పది సంవత్సరాలుగా అధికార పీఠాన్ని కైవసం చేసుకుని తిరిగి ఎర్రకోటపై కాషాయ జెండానెగరేసి మూడోసారి ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకున్న బిజెపిలు తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు అంతర్గత కుమ్ములాటలతో అతలాకుతలమవుతున్నాయి. అంతర్గత ప్రజాస్వామ్యం కాస్త ఎక్కువేనని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీలో ఇలాంటివి సహజమే అయిననూ క్రమశిక్షణకు మారుపేరుగా భావించే బిజెపి మరియు ఏకఛత్రాధిపత్యం కింద నడిచే ప్రాంతీయ పార్టీ అయిన బిఆర్ఎస్ లో కూడా రాజకీయ రచ్చ కొనసాగుతుండడం విమర్శకులను సైతం విస్మయపరుస్తున్నది.

ఢిల్లీ కేంద్రంగా రాజకీయాలు నడిచే ప్రధాన జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ లలో ఆశావహుల సంఖ్య కాస్త ఎక్కువే కావడం వల్ల వారంతా రాజకీయ పదవుల కొరకు, అధికార పదవుల కొరకు తహతహలాడడం సహజంగానే కనపడుతున్నది. తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ కేబినెట్ విస్తరణ అప్పుడు ఇప్పుడు అంటూ ఎప్పటికప్పుడు దాటవేత ధోరణిని ప్రదర్శిస్తున్నది. ఢిల్లీ చుట్టూ తిరిగినా, హైదరాబాదులో చర్చలు జరిపినా ఫలితాలు మాత్రం తేలడం లేదు. కేబినెట్ బెర్తు కేటాయించకపోతే తమ దారి తాము చూసుకుంటామని కొందరు ఎమ్మెల్యేలు బాహటంగానే తమ సన్నిహితుల దగ్గర వాపోతుండడంతో పార్టీలో కలకలం రేపుతున్నది.

ఇటీవల నియమించిన కమిటీల్లో సామాజిక కోణం బహిర్గతం అవుతున్నప్పటికీ సీనియర్ జూనియర్ అనే విభేదం మాత్రం అంతర్గతంగా అగ్గి రాజేస్తూనే ఉన్నది. మరోవైపు మహిళా కాంగ్రెస్ నేతలు గాంధీభవన్లో తమకు సరిపడా ప్రాధాన్యత లభించడం లేదని ఇటీవల ధర్నాకు దిగడం కూడా చర్చనీయాంశంగా మారింది.

తెలంగాణ బిజెపిలో నాయకత్వ లేమి స్పష్టంగా కనబడుతున్నప్పటికీ ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్,టీచర్ ఎమ్మెల్సీలలో తన సత్తా చాటడం ఆ పార్టీకి కాస్త ఊరటనిచ్చినప్పటికీ అంతర్గత కుమ్ములాటలతో అతలాకుతలమవుతున్నది. సాధారణంగా బిజెపిలో అంతర్గత విభేదాలు బహిర్గతం కావు. ఎన్ని విభేదాలు చోటు చేసుకున్నా, ఎంతటి వివాదం




రాజుకున్నా భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పటికీ లోలోపలే పరిష్కారం జరుగుతుంది. కానీ అందుకు విరుద్ధంగా తెలంగాణ బిజెపిలో మాత్రం బాహాటంగానే విభేదాలు పొడచూపుతున్నాయి. పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు గ్రూపులుగా విడిపోయి వ్యవహారాలు నడిపిస్తున్నారని చర్చ జోరుగా సాగుతోంది. ఎమ్మెల్యేల మధ్య సఖ్యత కొరవడిందని, ఎంపీలలోనూ ఏ ఇద్దరు ఒకే వేదికను పంచుకునే పరిస్థితి లేదని పార్టీ వర్గాలే బాహాటంగా వ్యాఖ్యానిస్తున్నాయి.


ఇదిలా ఉండగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎంపిక విషయంలో ఇప్పటికే పెద్ద రచ్చ నడుస్తున్నది. దీంతో రాష్ట్ర అధ్యక్షుడి బాధ్యతలను ఎవరికి అప్పగించాలో అధిష్టానానికి తలనొప్పిగా మారిపోయింది. ఒకపక్క కేంద్ర మంత్రిగా మరోపక్క రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు ఇంకా కిషన్ రెడ్డియే నిర్వహించడం బట్టి ఆ పార్టీలో ఉన్న పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇదిలా ఉండగా పార్టీ జిల్లా అధ్యక్షుల ఎంపిక వ్యవహారంలో కూడా అసమ్మతి గళాలు ఇప్పటికీ వినపడుతూనే ఉన్నాయి.

ఇక బిఆర్ఎస్ పార్టీలో కవిత వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తోంది. ఆమె పలు ప్రశ్నలను సంధిస్తూ, వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుండడంతో పార్టీ శ్రేణులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. పార్టీ నాయకుడిని నేరుగా విమర్శించకుండా ఆ నాయకుడి చుట్టూ ఉన్న కోటరీపై లేఖ రూపంలో విమర్శనాస్త్రాలను సంధించడం పార్టీలో ముదురుతున్న ముసలానికి అద్దం పడుతున్నది. అటు బిఆర్ఎస్ పార్టీనే కాకుండా ఇటు రాష్ట్ర రాజకీయ వర్గాలను సైతం విస్మయానికి గురి చేస్తున్నది. వరంగల్ లో పార్టీ రజతోత్సవ సభ విజయవంతం కావడంతో ఊపు మీద ఉన్న బిఆర్ఎస్ కు ఇది అశనిపాతంలా మారిందని రాజకీయ పండితులు వ్యాఖ్యానిస్తున్నారు. బిఆర్ఎస్ ను బిజెపిలో విలీనం చేయడమో లేక బిజెపితో పొత్తు కుదుర్చుకోవడమో జరుగుతుందని దాన్ని వ్యతిరేకిస్తున్నందునే తనను బయటకు పంపించే ప్రయత్నం జరుగుతున్నదని కవిత చేస్తున్న వ్యాఖ్యలు అధినేత కేసీఆర్ ను సైతం ఇరుకున పెడుతున్నాయి. ఇదిలా ఉండగా ఎన్నడూ లేని విధంగా హరీష్ ఇంటికి కేటీఆర్ వెళ్లడం రాజకీయ చర్చకు దారితీస్తున్నది. ఈ వారసత్వ రాజకీయాలు కింది కేడర్ కు తలనొప్పిగా మారిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

అధికారం చేపట్టిన పార్టీలో ఆశావహుల సంఖ్య అధికంగా ఉండడం సహజం. దాన్ని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ అధిష్టానం చాకచక్యంగా వ్యవహరించి, వారిని బుజ్జగించి వారి మధ్య సమన్వయ సహకారాన్ని నెలకొల్పాలి. అంతేగానీ రోట్లో నూకలు పోసి కుక్కలకు కొట్లాట పెట్టినట్టు చేయరాదు. అధిష్టానాన్ని ధిక్కరిస్తూ వ్యవహరిస్తే కొరడా ఝుళిపించి గాడిలో పెట్టాలి. ఇక బిజెపిలో రాజాసింగ్ వ్యవహారం రోజు రోజుకు తలనొప్పిగా మారుతున్నది. బిఆర్ఎస్ లో కవిత వ్యవహారం ఆ పార్టీల పెద్దలకు కొరకరాని కొయ్యగా తయారవుతున్నది. అధికారంలోకి వచ్చి సంవత్సరం ఆరు నెలలు కావస్తున్ననూ పాలన ఇంకా గాడిన పడినట్లు కనపడడం లేదు.

ఎన్నికల వేళ ఇచ్చిన హామీలు అరకొరగానే అమలుకు నోచుకుంటున్నాయి. దానికి తోడు పార్టీలోని విభేదాలు పార్టీని మరింత ఇరకాటంలో నెట్టుతున్నది. ఇదిలా ఉండగా అధికార పార్టీని ఎండగట్టాల్సిన ప్రతిపక్ష పార్టీలైన బిజెపి, బిఆర్ఎస్ లు అంతర్గత కుమ్ములాటలతో పార్టీని చక్కదిద్దుకోవడానికే సమయం సరిపోతున్నది. రాష్ట్రంలోని ప్రధాన మూడు పార్టీలు ధిక్కార స్వరాలపై ఉక్కుపాదం మోపి కఠిన చర్యలకు ఉపక్రమించి తమ ప్రతిష్ఠను కాపాడుకుంటాయా? లేక ఉదాసీనంగా వ్యవహరించి అప్రతిష్టపాలై చతికిలపడతాయా? అనేది కాలమే నిర్ణయించాలి. అంతవరకు వేచి చూడక తప్పదు.

# సమాజ భవిష్యత్ సంక్షోభానికి ఏఐ నాంది



తరిగోపుల నారాయణస్వామి
9490738499

■ ఎన్నో ఉద్యోగాలు యంత్రాల చేతుల్లోకి నెట్టేసిన ఏఐ సాంకేతికత ■ ఇప్పటికే పెరుగుతున్న నిరుద్యోగం తో తీవ్ర ఆందోళన లో యువత ■ దీర్ఘకాలంలో శ్రమిక శక్తి లోపానికి దారితీయనున్న పరిస్థితులు
■ అనేక రంగాల్లో పనిచేసే చేతులు లేకపోవడం తో తగ్గనున్న ఉత్పత్తితీరు
■ పాలకులు ఈ పరిస్థితిని అర్థం చేసుకుంటున్నారా?

ఇప్పటి యాంత్రిక యుగంలో కృత్రిమ మేధస్సు ప్రభావం వేగంగా విస్తరిస్తోంది. ఇది ఉద్యోగ రంగాన్ని కుదించే దిశగా ముందుకెళ్తోంది. ప్రపంచవ్యాప్తంగా చూస్తేనే కాదు, మన దేశంలోనూ ఈ పరిణామాలు తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ఏఐ సాంకేతికతతో ఎన్నో ఉద్యోగాలు యంత్రాల చేతుల్లోకి వెళ్లిపోయాయి. బ్యాంకులు, ఐటీ రంగం, ఫ్యాక్టరీలు, కన్సల్టెన్సీలు, టెలికాలింగ్ కేంద్రాలు ఇలా ఏ రంగానైనా తీసుకున్నా మానవ శక్తికి బదులుగా యంత్రాలు పనిచేస్తున్నాయి.

ఇది ఆర్థికపరంగా సంస్థలకు లాభదాయకం కావచ్చు. కానీ సమాజానికి మాత్రం ఇది భవిష్యత్ సంక్షోభానికి నాంది. ఇప్పటికే మన దేశంలో యువత పెరుగుతున్న నిరుద్యోగం వల్ల తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అటు ప్రభుత్వ రంగం నుండి కొత్త ఉద్యోగ ప్రకటనలు తక్కువగా రావడం, ఇటు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కోల్పోవడం, ఈ రెండు కలసి ఒక కుంభమేళం లాగా నిరుద్యోగాన్ని పెంచిపెడుతున్నాయి.


ప్రభుత్వ నియామక ప్రక్రియలు చాలా నెమ్మదిగా జరుగుతున్నాయి. గ్రూప్–%×, ××, ×××% పరీక్షల ప్రకటనలు సంవత్సరాల తరబడి ఆలస్యం అవుతుండగా, నియామకాల్లో తారతమ్యాలు, కోర్టుల స్టేలు, రాజకీయ ప్రతిస్పందనలు మరింత కల్లోలం సృష్టిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో యువత తమ జీవిత భద్రతపై ఆశను కోల్పోతున్నారు. అందుకే చాలామంది యువకులు పెళ్లిళ్లను వాయిదా వేస్తున్నారు లేదా పూర్తిగా వివాహం వైపు వెళ్లకుండా జీవితాన్ని ఒంటరిగా గడిపే దిశగా అడుగులు వేస్తున్నారు. ఒక కుటుంబం నెరవేర్చే సామర్థ్యం లేకపోతే, ఒకరికొకరు భరోసా ఇచ్చే పరిస్థితి లేకపోతే పెళ్లి ఎలా సాధ్యం అవుతుంది? ఈ ఫలితంగా మన దేశ జనాభా పెరుగుదల మందగిస్తోంది. ఇది కొంతవరకూ మంచి విషయంగా కనిపించొచ్చు, కానీ దీర్ఘకాలంలో ఇది శ్రమిక శక్తి లోపానికి దారితీస్తుంది. అనేక రంగాల్లో పనిచేసే చేతులు లేకపోవడం వలన ఉత్పత్తీతీరు తగ్గుతుంది. పెన్షన్, హెల్త్ కేర్ లాంటి రంగాల్లో వృద్ధ జనాభా కోసం పని చేసే యంగ్ జనరేషన్ లేకుండా పోవచ్చు. ఇది వృద్ధుల భద్రతకు ప్రమాదాన్ని తీసుకువస్తుంది. ఇక్కడ ప్రశ్నించాల్సింది ఏమిటంటే %–% పాలకులు ఈ పరిస్థితిని అర్థం చేసుకుంటున్నారా? వారు ఒకవైపు జనాభా తగ్గితే అభివృద్ధి తగ్గుతుందని చెబుతున్నారు. మరొకవైపు ఉద్యోగ అవకాశాలు సృష్టించకుండా నిరుద్యోగాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఇది అంతర్గత విరోధం. పాలకుల వైఖరి చూస్తే, వారు సమాజ భవిష్యత్తు గురించి కాక, తాత్కాలిక లాభాలు, రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరిస్తున్నట్టు స్పష్టమవుతోంది. ఇలాంటి పరిస్థితే కొనసాగితే, రాబోయే 10%–%20 ఏళ్లలో మనం తీవ్ర జనాభా సంక్షోభాన్ని, సామాజిక అసమతుల్యతను ఎదుర్కొనాల్సి వస్తుంది. దీనికి పరిష్కార మార్గాలు ఉన్నప్పటికీ, వాటిని అమలు చేయాలన్న చొరవ పాలకుల నుండీ, ప్రైవేట్ రంగం నుండీ గోచరించటం లేదు. ఈ సమస్యకు సరైన నివారణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం అత్యవసరం. కొన్ని కీలక పరిష్కారాలను ఇక్కడ సూచించవచ్చు:

ప్రతి రంగంలో ఉద్యోగ సృష్టికి ఏఐ తో సహజీవనం: ఏఐని పూర్తిగా నిషేధించాల్సిన అవసరం లేదు. కానీ అది తీసుకొచ్చే ప్రమాదాలను గుర్తించి, కొత్త రకాల ఉద్యోగ అవకాశాలను రూపొందించాలి. డేటా మేనేజ్మెంట్, ఎథికల్ ఏఐ, మానవ అనుసంధానం వంటి రంగాల్లో శిక్షణలు ఇవ్వాలి. ప్రభుత్వ రంగాన్ని పునర్వ్యవస్థీకరించాలి: ఉద్యోగ నియామక ప్రక్రియలు వేగవంతం చేయాలి. ఖాళీలను నిబంధనలతో నింపాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే. నిరుద్యోగ యువతకు నిరంతరం ధైర్యం ఇచ్చే విధంగా ప్రభుత్వ రంగం ముందుకు రావాలి. ప్రైవేట్ రంగానికి నిబంధనలు విధించాలి: ఉద్యోగులు తొలగింపుల విషయంలో కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించాలి. కర్మాగారాలు, సంస్థలు తమ సామాజిక బాధ్యతను గుర్తించాలి. పెళ్లిళ్లకు ప్రోత్సాహక పథకాలు అందించాలి. నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఆర్థిక మద్దతు లేదా స్వయం ఉపాధి యోజనల ద్వారా భరోసా కల్పించాలి. నవతరానికి సామాజిక భద్రత: పెన్షన్, ఆరోగ్య బీమా, విద్యా సహాయం వంటి రంగాల్లో యువతకు మద్దతు ఇవ్వడం ద్వారా వారి భవిష్యత్తుపై నమ్మకాన్ని పెంచాలి. ఈ మార్గాల్లో చర్యలు తీసుకోకపోతే రేపటి సమాజం ఘోర సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. యువత మన దేశ భవిష్యత్తు. వారి భద్రత, అభివృద్ధి పై పెట్టే పెట్టుబడే నిజమైన జాతీయ పెట్టుబడి. కృత్రిమ మేధస్సుతో సమతుల్యంగా మానవ మేధస్సును అభివృద్ధి చేయాలంటే, ప్రభుత్వం, ప్రైవేట్ రంగం, సమాజం %–% మూడూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. పాలకులపై ఇది మామూలు ప్రశ్న కాదు. ఇది సమాజం తరపున వేసే తీవ్రమైన ఆందోళనతో కూడిన ప్రశ్న యువత ఉద్యోగ రాహిత్యంతో పెళ్లిళ్లకు దూరమవుతున్నారు అంటే, మన సంస్కృతికే సవాలు ఎదురవుతోంది. అందుకే పాలకులు ప్రైవేటు ఉద్యోగాలు సృష్టించి ఇస్తామని చెప్పడమే కాకుండా ప్రభుత్వ రంగంలో కూడా ఉద్యోగాలు కల్పించవలసిన అవసరం ఉన్నది ఒక మాటలో చెప్పాలి అంటే పాలకులు పిసినారితనమును వదులుకోవలసిన అవసరము ఉన్నది అదే సమయంలో ప్రైవేట్ రంగంలో కూడా నియంత్రణలో ఉంచుకొని నిరుద్యోగ సమస్య లేకుండా ఉద్యోగ కల్పన చేపించే బాధ్యత పాలకులపై ఉన్నది అదిఇప్పుడు స్పందించకుండా ఉంటే మన మనుగడకే ముప్పుగా మారుతుంది. కనుక పాలకులు జనాభా పెంచండి అని చెప్పడమే కాకుండా పెరిగిన జనాభాకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు ప్రవేటు రంగంతో పాటు ప్రభుత్వ రంగంలో ఇవ్వవలసిన బాధ్యత ఉన్నది అప్పుడే పాలకులు చెప్పే మాటలు యువత ఆచరణలో చూపే అవకాశం ఉంటుంది పాలకులు అలా చేయకుండా ఎన్ని ఉపన్యాసాలు ఇచ్చిన యువత పాటించదు దీనిని గమనంలోకి తీసుకోవలసిన ఆవశ్యకత పాలకులపై ఉన్నది. ఆ విధంగా పాలకులు చర్యలు తీసుకుంటారని మనందరం ఆశిద్దాం.

# ఫలితం లేని చట్టాలకు ప్రయత్నం ఎందుకు..?

■ అమలులో సాధ్యాసాధ్యా లు, అందుకు తగిన సిబ్బంది ఉందా? ■ బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నిషేధిస్తూ చట్టం చేసిన కేంద్రం ■ అయినా ఇప్పటికీ ఎక్కడికక్కడ పొగలు వదులుతున్న పొగరాయుళ్లు
■ మద్యపానాన్ని ఆదాయ వనరులుగా మల్చుకుంటున్న పాలకులు
■ విచ్చల విడిగా పెరుగుతున్న మద్యం అమ్మకాలతో కొందరి లూటీలు

ఏ ప్రభుత్వ మైనా చేసిన చట్టాలు కొంద రికి బాధ కలిగించవచ్చు. మరికొందరికి ఎంతో ఊరట కలిగించవచ్చు. పాలకులు ఇలాంటి విషయాల్లో సమగ్ర అధ్యయనం చేసి తాము చేసే చట్టాల వల్ల ఎవరికి ఉపయోగం, మరెవరికి నష్టం, నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి, అమలులో సాధ్యాసాధ్యా లు, అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిశీలించి చట్టం చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నిషేధిస్తూ కేంద్రం చేసిన చట్టం అధ్యయనం అనంతరం చట్టం చేశారా? అనే విషయంలో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. మద్యపానం, ధూమపానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న రెండు భూతాలు. మద్యపానాన్ని ఆదాయ వనరులుగా మల్చుకుంటున్న పాలకులు.. ధూమపానం విషయంలో చట్టం చేయడం కొంతలో కొంత మేలని చెప్పొచ్చు. ఊపిరితిత్తుల కేన్సర్ లాంటి మరెన్నో రోగాలకు ధూమపానం కేంద్రబిందువని, ఎందరో వైద్య నిపుణుల అధ్యయనంలో తేలింది. ప్రపంచవ్యాప్తంగా 130 కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నారు. దేశానికి సంబంధించి దాదాపు ఇరవై కోట్ల మంది పొగాకు అలవాటు పడుతున్నారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రక రకాల రోగాలబారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. సిగరెట్ పొగలో దాదాపు 4,800 పైగా ప్రమాదకర విష వాయువులున్నాయని గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణ మవుతున్నాయి. ఈ పొగను పారద్రోలేందుకు కేంద్ర ప్రభుత్వం దశాబ్దాల క్రితమే ప్రయత్నాలు ఆరంభించింది. అందుకు అభినందించాల్సిందే. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న కుటుంబాల గురించి పట్టించుకోకపో వడం దురదృష్టకరం. గతంలో బిడీల కట్టల మీద భయం కొల్పే పుర్రెబొమ్మ, శవం బొమ్మ ముద్రించాలని ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో లక్షలాది మంది బిడీ కార్మికుల నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమైంది. జీవనోపాధి కోల్పోతున్నామని ఆందోళనకు దిగి రోడ్లపైకి వచ్చారు.



బిడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది వాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకు సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా కొనసాగుతున్నది. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా పొగాకు వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అజ్ఞానపు పని. దీంతో వారంతా సంఘటితమై ఎదురు తిరగడం, రాజకీయ ఒత్తిడిలు తోడుకావడంతో విరమించుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. మళ్లీ 2003లో బహిరంగ ప్రదేశాల్లో ధూమ–పానాన్ని నిషేధించే చట్టం తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. ఇక పొగాకు ఉత్పత్తులపై లక్షలాది కుటుంబాలు ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు రూ .40 వేలకోట్లకు పైగా పొగాకు వ్యాపారం జరుగుతుందని అంచనా. లక్షలాది మంది రైతులు పొగాకు సాగుపై ఆధారపడి ఉన్నారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి గుంటూరు, కృష్ణా, ఉభయగోదావరి, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో పొగాకు పండి స్తున్నారు. ప్రభుత్వమే ప్రోత్సాహకాలు ఇచ్చి మరీ పొగాకు సాగు చేయించి అలవాటు చేశారు. రైతులతోపాటు మరెంతో మంది రైతు కూలీలు దీనిపై ఆధారపడి ఉన్నారు. ఆ కుటుంబాలు వీధిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. వారికి ముందుగా ప్రత్యామ్నాయం చూపించాలి. అవేమీ లేకుండా కాగితాలపై చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. అంతేకాదు పొగాకు ఉత్పత్తుల అమ్మ కాలపై వివిధ పన్నుల రూపంలో వేలాది కోట్లు యేటా వసూలు చేసుకుంటున్నారు. ఈ ఉత్పత్తులను అమ్ముకునేందుకు లైసెన్సులు ఇస్తున్నారు. ఎక్కడ వడితే అక్కడ అమ్ముతన్నారు. దేవాలయాలు, విద్యాసంస్థల ప్రాంగణాల దగ్గర ఒక చోటేమిటి మంచినీళ్లు దొరకని ప్రదేశాలు ఉన్నాయేమో కానీ సిగరెట్లు, బిడీలు దొరకని గ్రామాలు, ప్రదేశాలు లేవు. ఆదాయం కోసమే ప్రభుత్వం లైసెన్సులు ఇచ్చి ప్రోత్సహిస్తూ, మరొకపక్క నిషేధిస్తామని ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసమో ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వానికే చిత్తశుద్ధి ఉంటే జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను, వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలి. అప్పుడే దీనికి పరిష్కారం.

పట్ట. హరనాథ్
8790843009

## టాటా ప్లే బింజ్ లో ఖాన్ లతో కలిసి ఈద్

ఈద్ అంటే వేడుక, సంబంధం అలాగే, సినిమాటిక్ జాదూ కూడా! బాలీవుడ్లోని తిరుగులేని రాజులు - షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్ మరియు అమీర్ ఖాన్ కన్నా ఉత్తమంగా ఎవరితో గడపగలం. హృదయాన్ని కదిలించే కథల నుంచి హై-ఆక్టేన్ యాక్షన్, హృదయాన్ని కదిలించే ప్రేమ వరకు, ఈ ఖాన్-టేస్టిక్ శ్రేణిలో మరపురాని ఈద్ సినిమా మారథాన్ కోసం మీకు కావలసినవన్నీ ఉన్నాయి. అందుకే, బిర్యానీని సిద్ధం చేసుకోండి.

రూహ్ అఫ్జాను గ్లాసులో పోసుకోండి. ఇక ప్లే చేయండి - అన్నీ టాటదా ప్తలే బింగ్ లో ఉన్నాయి. ఇక్కడ 30ం ఓటీటీ ప్లాట్ఫాంలు ఒకే సబ్స్క్రిప్షన్లో కలిసి వస్తాయి. పండుగకు సినిమా-విందును ప్రారంభిద్దాం!

మీరు దేశీ దూకుడుతో పాటు కొంత హై-ఫ్లై యాక్షన్ను కోరుకుంటే, పఠాన్ టికెట్ తీసుకోవడం మర్చిపోవద్దు. ప్రాణాంతక ముప్పును అడ్డుకునేందుకు తిరిగి కార్యాచరణలోకి ఆహ్వానించబడిన గూఢచారిగా షారుఖ్ ఖాన్ మునుపటి ఉత్సాహంతో తిరిగి వస్తాడు. దీపికా పదుకొనే అద్భుతమైన నటన, విధ్వంసకారుడు జాన్ అబ్రహం మద్దతుతో, ఈ వైఆర్ఎఫ్ బ్లాక్బస్టర్ మిమ్మల్ని సీట్ల అంచున కూర్చునేలా చేయడంతో పాటు చక్కని కథను చెబుతుంది. బేషరమ్ రంగ్, జూమ్ జో పఠాన్ వంటి చార్ట్బస్టర్లను ఇందులో కలిసి ఉన్నాయి. అమాయకత్వాన్ని ఆవిష్కరిస్తూ, సల్మాన్ ఖాన్ అరుదైన దృక్పథంలో మెరిసే ఈ చిత్రం 1962 ఇండో-చైనా యుద్ధంలో తమ్ముడి కోసం వెతుకుతున్న లక్ష్మణ్ విశ్వాసాన్ని చూపుతుంది.

గజిని షార్ట్ టర్మ్ మెమరీ ఉన్న వ్యక్తిగా అమీర్ ఖాన్, ప్రేమికురాలి హత్యకు మరిచిపోలేని ప్రయాణానికి తీసుకెళ్తాయి.




## బికోట ను విడుదల చేసిన బేయర్




కర్నూలు : వ్యవసాయం , ఆరోగ్య సంరక్షణ వంటి జీవ శాస్త్ర రంగాలలో అత్యున్నత సామర్థ్యాలు కలిగిన ప్రపంచ సంస్థ అయిన బేయర్, కాండం తొలుచు పురుగులను సమర్థవంతంగా నివారించడంలో వరి రైతులకు సహాయపడటానికి రూపొందించిన కొత్త ఉత్పత్తి బికోట ను విడుదల చేసినట్లు బేయర్ క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు తెలిపారు. బేయర్ ఆధ్వర్యంలో పలు ఆవిష్కరణల తర్వాత బికోట ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.

ఈ హానికరమైన కీటకాల నుండి మెరుగైన రక్షణను అందించడానికి బికోట బేయర్ యొక్క ప్రత్యేకమైన ఆవిష్కరణను మిళితం చేస్తుంది. జూన్ 2025 నుండి పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, పశ్చిమ యుపి , పశ్చిమ బెంగాల్, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణతో సహా వరి పండించే కీలక రాష్ట్రాలలో బికోట అందుబాటులో ఉంటుందన్నారు.

కాండం తొలుచు పురుగులు వరి పంటలకు అత్యధిక స్థాయి నష్టాన్ని కలిగిస్తాయి, దీని వలన దిగుబడి తగ్గుతుంది. ఈ చీడ పీడల పై బికోట త్వరగా పనిచేస్తుంది మరియు దీర్ఘకాలిక పంట రక్షణను అందిస్తుందన్నారు. ఒకే ఒక సారి వినియోగంతో, రైతులు మార్కెట్లో అందుబాటులో ఉన్న ఇతర పరిష్కారాలతో పోలిస్తే ఎక్కువ కాలం పాటు అదనపు రక్షణను పొందవచ్చు. అదనంగా, ఇది మెరుగైన వేర్లు మరియు పిలకలు అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది, మొత్తం పంట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులలో కాండం తొలుచు పురుగుల ఉధృతిని నియంత్రించడంలో కీలక సవాలును పరిష్కరించడానికి సహాయపడుతుంది , అధిక దిగుబడిని నిర్ధారిస్తూనే ఉంటుందని తెలిపారు.

## 'ఇండ్ యాప్ తో ఇండస్ఇండ్ బ్యాంక్ సేవలు




ముంబై : ఇండస్ఇండ్ బ్యాంక్ తన హైపర్-పర్సనలైజ్డ్ ఫైనాన్షియల్ సూపర్-యాప్,ఇండ్'ని ప్రస్తుత రిటైల్ బ్యాంకింగ్ కస్టమర్లందరికీ విస్తరించింది, 15 మిలియన్లకు పైగా ఖాతాలను ప్లాట్ఫామ్లోకి తరలించడాన్ని లక్ష్యంగా చేసుకుంది. భవిష్యత్తుకు సిద్ధంగా, సురక్షితమైన మరియు సమగ్రమైన బ్యాంకింగ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడిన ఇండ్ పొదుపు ఖాతాలు, ఫిక్స్డ్ డిపాజిట్లు, రుణాలు, క్రెడిట్ కార్డులు, మ్యూచువల్ ఫండ్లు మరియు అనేక ఇతర సేవలను ఒకే, ఏకీకృత డిజిటల్ ఇంటర్ఫేస్లో అనుసంధానిస్తుంది, ఇది సజావుగా మరియు మెరుగైన బ్యాంకింగ్ ప్రయాణాన్ని అనుమతిస్తుంది.

ఇండస్ఇండ్ బ్యాంక్ డిజిటల్ బ్యాంకింగ్ స్ట్రాటజీ హెడ్ శ్రీమతి చారు సచ్దేవా మాథుర్, "మా ప్రస్తుత రిటైల్ బ్యాంకింగ్ కస్టమర్లందరికీ ఇండ్ని విస్తరించడానికి మేము సంతోషిస్తున్నాము, వారికి నిజంగా హైపర్-వ్యక్తిగతీకరించిన మరియు సురక్షితమైన బ్యాంకింగ్ అనుభవాన్ని అందిస్తున్నాము. ఆవిష్కరణకు మా నిబద్ధత నంబర్లెస్ డెబిట్ కార్డ్ మరియు వర్చువల్ సింగిల్-యూజ్ కార్డ్ వంటి పరిశ్రమ-మొదటి లక్షణాలలో ప్రతిబింబిస్తుంది, సాటిలేని సౌలభ్యాన్ని అందిస్తూ భద్రతను మెరుగుపరుస్తుంది. ఇండ్ తో, మా కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చే భవిష్యత్తు-సిద్ధంగా ఉన్న డిజిటల్ బ్యాంకింగ్ పర్యావరణ వ్యవస్థను సృష్టించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము, వారికి వారి వేలికొనలకు సమగ్ర శ్రేణి సేవలను యాక్సెస్ చేసేలా చూసుకుంటాము." అన్నారు.

## గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ కొత్త యాంపియర్ డీలర్



హైదరాబాద్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరిగిన సరిగ్గా ఒక రోజు తర్వాత.. గ్రీవ్స్ కాటన్ లిమిటెడ్ వారి ఈ-మొబిలిటీ విభాగం అయిన గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ (జీఈఎంఎల్) సంస్థ హైదరాబాద్లో ప్రగతి మోటో ఉప్పల్ అనే కొత్త యాంపియర్ డీలర్ను నియమించుకుంది. దీంతోపాటు ఉత్సాహవంతులైన కస్టమర్లకు ఎలక్ట్రిక్ స్కూటర్లను అందజేయడం ద్వారా ఒక డెలివరీ డ్రైవ్ కూడా ఈ సందర్భంగా నిర్వహించారు. దీనిద్వారా.. స్మార్ట్, సుస్థిర, అందరికీ అందుబాటులో ఉండే రవాణా పరిష్కారాలకు పెరుగుతున్న డిమాండు మరోసారి రుజువైంది.

ఈ సందర్భంగా గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ, "ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరిగిన మర్నాడే ఒక కొత్త డీలర్ నియామకం అనేది సుస్థిర భవిష్యత్తుపై మా బాధ్యతాయుత ప్రవర్తనకు ఒక బలమైన నిదర్శనం. యాంపియర్ సంస్థ 17 సంవత్సరాల పయనం భారతదేశానికి ఆధారపడదగిన, స్వచ్ఛమైన, సమ్మిళిత మొబిలిటీ పరిష్కారాలను అందించడంలో మా నిబద్ధతను ప్రదర్శిస్తుంది" అన్నారు.

## ఎస్ ఎం ఈ రంగానికి ఆర్ బిఐ లిక్విడిటీ బూస్ట్

ఆర్ బిఐ 50- బిపిఎస్ రెపో కోట్ మరియు 100-బిపిఎస్ ఆర్ ఆర్ తగ్గింపు భారతీయ ఎస్ ఎం ఈ రంగానికి కీలకమైన లిక్విడిటీ బూస్ట్ను అందించాయని కోటక్ మహీంద్రా బ్యాంక్ ఎస్ ఎం ఈ అధ్యక్షుడు శేఖర్ భండారి అన్నారు. శనివారం ఆయన మీడియాలో మాట్లాడుతూ ఈ చర్యలు రుణ ఖర్చులను తగ్గిస్తాయి మరియు బ్యాంకింగ్ వ్యవస్థలో మరిన్ని నిధులను ఖాళీ చేస్తాయి, చిన్న మరియు మధ్య తరహా సంస్థలకు మెరుగైన క్రెడిట్ యాక్సెస్ను కల్పిస్తాయి. ప్రస్తుత ఆర్థిక వాతావరణంలో, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు మద్దతు ఇవ్వడానికి మరియు వృద్ధి మరియు ఉద్యోగ సృష్టిని ప్రోత్సహించడానికి ఇటువంటి చర్యలు చాలా అవసరం. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే %వీజు%ల కోసం, ఈ ద్రవ్య విధాన చర్యలు రికవరీని ఉత్ప్రేరకపరచగలవు, స్థితిస్థాపకతను పెంపొందించగలవు మరియు రంగం అంతటా పెట్టుబడి, ఆవిష్కరణ మరియు పోటీతత్వాన్ని ప్రేరేపించగలవు." అన్నారు.

## హర్షితా అధికారి కి ఉషా ఉత్తమ గార్మెంట్ కన్స్ట్రక్షన్

హర్షితా అధికారి కి ఉషా ఉత్తమ గార్మెంట్ కన్స్ట్రక్షన్ బహుమతి





హైదరాబాద్ : ఉషా ఇంటర్నేషనల్ అనేది ఇండియా కుట్ట మిషన్ బ్రాండ్. అది 'ఎం ఐ ఎఫ్ టి యొక్క బెస్ట్ గార్మెంట్ కన్స్ట్రక్షన్ యవార్డ్ 2025' బహుమతిని గ్రాడ్యుయేషన్ షో లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫేషన్ టెక్నాలజీ( ఎం ఐ ఎఫ్ టి) హైదరాబాద్ లో జరిగినది. 2000 నుంచి ఉషా వార్షికంగా గర్వరవంతమైన బహుమతిని అందించింది మరియు ఫేషన్ డిజైనర్ లకు ప్రేరణ ని ఇస్తూ వారిలో ఉన్న నైపుణ్యాలను ప్రపంచం లోకి వెళ్ళి మార్క్ చేస్తుంది. ఈ సంవత్సరం ఆ బహుమతిని నేషన్ లో ఉన్న 15 ఎం ఐ ఎఫ్ టి విధ్యార్థులకు అనగా న్యూ డిల్లీ, ముంబై, బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్, కోల్కతా, గాంధీనగర్, భువనేశ్వర్, పాట్నా, కంగ్రా, కన్నూర్, జోధ్పూర్, షిల్లాంగ్, శ్రీనగర్ మరియు రాయ్బరేలీ లో గ్రాడ్యుయేషన చేసిన ఫేషన్ డిజైనింగ్ విధ్యార్థులకు అందించబడుతుంది.

గ్రాడ్యుయేషన్ షో 2025లో ఆక్సెసరీ డిజైన్ ('డిజైన్ షోకేస్'), ఫ్యాషన్ కమ్యూనికేషన్ ('ఐడీయో'), ఫ్యాషన్ డిజైన్ ('ఫ్యాషియోనోవా'), ఫ్యాషన్ మేనేజ్మెంట్ స్టడీస్ ('బాటమ్లైన్'), మరియు లెదర్ డిజైన్ ('లియాక్సోటికా') అనే ఐదు విభాగాల్లో అత్యుత్తమ విద్యార్థి సృష్టులను ప్రదర్శించారు, ఇది ఎం ఏ ఎఫ్ టి గ్రాడ్యుయేటింగ్ కోహోర్టు యొక్క విభిన్నమైన మరియు అభివృద్ధి చెందుతున్న డిజైన్ భావాలను ప్రతిబింబించే అద్భుతమైన కళాత్మకతను గౌరవించింది. ఈ కార్యక్రమానికి శాంతా కుమారి ఐ ఏ ఎస్, డి జి ఎం ఆర్ సి, ఎం ఆర్ డి, శ్రీమతి దివ్య సి ఈ వో , ఎస్ ఈ ఆర్ పి, మరియు శ్రీమతి శిఖా గోయల్ ఐ పి ఎస్ మరియు చాలా మంది అతిథులు వచ్చారు. ప్రదర్శనలో భాగంగా, హర్షితా అధికారి గారికి గౌరవంగా 'ఎం ఐ ఎఫ్ టి ఉత్తమ దుస్తుల నిర్మాణ అవార్డు 2025' అందజేయబడింది, దీనితో పాటు ఉషా జనోన్ అల్యూర్ డి ఎల్ ఎక్స్ సీలింగ్ మెషీన్ మరియు ప్రావీణ్యత సర్టిఫికెట్ అందజేయబడ్డాయి.

"ఎం ఐ ఎఫ్ టి తో కలిసి పని చేయడం మా చాలా గర్వంగా ఉంది. అది తరువాత తరం ఫేషన్ నాయకులను గాడీలో పెట్టుకోవడానికి మరియు వారి స్థోమత ని పెంచడానికి ఉపయోగపడుతుంది మరియు ఈ సంస్థ సృజనాత్మకత ని మెరుగుపరుస్తుంది మరియు పెంపొందిస్తుంది.ప్రతి సంవత్సరం మేము ఈ యువ డిజైనర్ ల యొక్క సాటిలేని నైపుణ్యాన్ని జరుపుకుంటున్నాం మరియు వారి నైపుణ్యాన్ని పెంచుకొని వారికి ప్లాట్ఫామ్ లను అందిస్తూ వారి గమ్యాన్ని మెరుగైన డిజైన్ ల మార్చడానికి ఉపయోగపడుతుంది." అని ఈ సందర్భంగా ఉషా యొక్క వ్యాఖ్యాత మాట్లాడుతూ అన్నారు.

## గ్రావ్టన్ మోటార్స్తో హైపర్ ఎలక్ట్రిక్ ఒప్పందం




హైదరాబాద్ : హైదరాబాద్కు చెందిన హైపర్ ఎలక్ట్రిక్ రాబోయే 24 నెలల్లో 10,000 ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయడానికి గ్రావ్టన్ మోటార్స్తో ఒప్పందం కుదుర్చుకుంది. భారతదేశం అంతటా స్థిరమైన చివరి మైలు డెలివరీ ఫ్లీట్లను స్కేల్ చేయాలనే హైపర్ లక్ష్యానికి ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం మద్దతు ఇస్తుంది.

భారతదేశంలో మొట్టమొదటి పూర్తి-స్టాక్ ఈవీ టెక్ కంపెనీ అయిన గ్రావ్టన్ మోటార్స్, ఎండ్-టు-ఎండ్ ఇన్-హౌస్ తయారీ మరియు లోతైన ఉత్పత్తి విశ్వసనీయతను తెస్తుంది. వారి అధిక-పనితీరు, అగ్ని నిరోధక మరియు కఠినమైన ఈవీలు భారతీయ రోడ్ల కోసం రూపొందించబడ్డాయి మరియు గిగ్ ఎకానమీ వినియోగ కేసులకు ఆప్టిమైజ్ చేయబడ్డాయి. హైపర్ యొక్క కార్యాచరణ అవసరాలతో ఈ అమరిక గ్రావ్టన్ను ఆదర్శ భాగస్వామిగా చేస్తుంది. స్విగ్గీ, జొమాటో, పోర్టర్ మరియు రాపిడో వంటి ప్రముఖ లాజిస్టిక్స్ మరియు డెలివరీ ప్లాట్ఫామ్లతో హైపర్ ఇప్పటికే స్టాండింగ్ ఆర్డర్ ఒప్పందాలను కలిగి ఉంది.గ్రావ్టన్ మోటార్స్ వ్యవస్థాపకుడు పరశురామ్ పాకా మాట్లాడుతూ, "గ్రావ్టన్లో, మేము కేవలంఈవీ లను మాత్రమే నిర్మిస్తాము విశ్వసనీయత, భద్రత మరియు నిజమైన భారతీయ ఆవిష్కరణల ద్వారా మేము నమ్మకాన్ని పెంచుకుంటాము. హౌపర్ తో ఈ భాగస్వామ్యం చివరి మైలు రైడర్లను పూర్తిగా భారతదేశంలో తయారు చేసిన మన్నికైన, అధిక-పనితీరు గల ఎలక్ట్రిక్ వాహనాలతో శక్తివంతం చేయాలనే మా భాగస్వామ్య లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది" అని అన్నారు.

## 'ప్లాస్టిక్ రహితం, మెరుగైన ప్లాస్టిక్ - తక్కువ ప్లాస్టిక్' ఐటిసి నినాదం




న్యూఢిల్లీ, : ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ "ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం"కి అనుగుణంగా, ప్లాస్టిక్ ప్యాకేజింగ్ వ్యర్థాలను నిర్వహించడం, రీసైకిల్ చేయడం మరియు భర్తీ చేయడం కోసం దేశం తీసుకుంటున్న చొరవలకు అర్థవంతంగా దోహదపడాలనే దాని నిబద్ధతను ఐటిసి పునరుద్ఘాటించింది. ఐటిసి ఇంటిగ్రేటెడ్ వ్యూహం పెద్ద ఎత్తున మరియు ప్రభావవంతమైన కమ్యూనిటీ-ఆధారిత వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాలపై అలాగే అత్యాధునిక స్థిరమైన ప్యాకేజింగ్ ఆవిష్కరణలలో పెట్టుబడులపై దృష్టి పెడుతుంది, ఇది 'ప్లాస్టిక్ రహితం, మెరుగైన ప్లాస్టిక్ మరియు తక్కువ ప్లాస్టిక్' అనే బలమైన మూడు-కోణాల ఫ్రేమ్వర్క్లో లంగరు వేయబడింది.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఐటిసి లిమిటెడ్, వ్యవసాయ మరియు ఐటీ వ్యాపారాలు మరియు స్థిరత్వం గ్రూప్ హెడ్ ఎస్. శివకుమార్ మాట్లాడుతూ, ""బాధ్యతాయుతమైన పోటీతత్వం' అనే దాని విశ్వాసంలో భాగంగా, ఐటిసి వృత్తాకార ఆర్థిక వ్యవస్థను ప్రారంభించడానికి 360-డిగ్రీల విధానాన్ని అవలంబించింది. సమగ్ర వ్యూహంలో అనేక స్కేలబుల్, ప్రతిరూపణ మరియు స్థిరమైన కమ్యూనిటీ నేతృత్వంలోని వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాలకు నాయకత్వం వహించడం, అలాగే 'నో ప్లాస్టిక్, బెటర్ ప్లాస్టిక్ మరియు లెస్ ప్లాస్టిక్' అనే సూత్రంపై ఆధారపడిన బలమైన స్థిరమైన ప్యాకేజింగ్ ప్రణాళికను కూడా నడుపుతుంది. ఈ ఫ్రేమ్వర్క్ మా వ్యాపారాలు మరియు కార్యకలాపాలలో ప్యాకేజింగ్ను ఆవిష్కరించడానికి మరియు ఆప్టిమైజ్ చేయడానికి మాకు స్ఫూర్తినిస్తుంది, వివిధ పరిశ్రమలకు పర్యావరణ అనుకూల ప్యాకేజింగ్ పరిష్కారాలను అందిస్తుంది." అన్నారు.

## శామ్ సంగ్ ఆర్ అండ్ డి ఇన్స్టిట్యూట్ నోయిడా 3వ స్టార్టప్ సమ్మిట్



గురుగ్రామ్ : శామ్ సంగ్ ఆర్ అండ్ డి ఇన్స్టిట్యూట్, నోయిడా (శ్రీ-నోయిడా) తన మూడవ స్టార్టప్ సమ్మిట్ను విజయవంతంగా నిర్వహించింది. ఈ డైనమిక్ ఈవెంట్ విఘాతకర సాంకేతికతను ప్రదర్శించేందుకు, ప్రభావవంతమైన భాగస్వామ్యాలను ప్రోత్సహించేందుకు మరియు భవిష్యత్తు ఆవిష్కరణలపై చర్చలకు ప్రేరణనివ్వడమే లక్ష్యంగా నిర్వహించబడింది.

ఆరోగ్య సంరక్షణ, లాంగ్వేజ్ మోడల్లు, ఆడియో డీప్ ఫేక్ డిటెక్షన్ మరియు ఎక్స్టెండెడ్ రియాలిటీ లలో అత్యాధునిక పురోగతులపై దృష్టి సారించి, తాజా ఎడిషన్ ఏఐ -ఫస్ట్ స్టార్టప్లు మరియు గ్లోబల్ టెక్ లీడర్లను ఒకచోట చేర్చింది.

క్రాస్-ఫంక్షనల్ సహకారం ద్వారా నైతిక ఏఐ డిజిటల్ ట్రస్ట్ మరియు తదుపరి తరం ఆవిష్కరణల యొక్క క్లిష్టమైన అవసరాన్ని సమ్మిట్ హైలైట్ చేసింది. బలమైన సాంకేతిక భాగస్వామ్యాలు, క్రాస్-ఇండస్ట్రీ సహకారం మరియు ప్రతిభను వేగవంతం చేయడం ద్వారా భారతదేశ ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి శామ్సంగ్ యొక్క అచంచలమైన నిబద్ధతకు ఇది నిదర్శనంగా పనిచేసింది.

శ్రీ-నోయిడా పరిశోధన మరియు ఆవిష్కరణల ఎజెండాను కొనసాగిస్తున్నందున, మూడవ స్టార్టప్ సమ్మిట్ విజయం అర్థవంతమైన నైపుణ్యం, నిరంతర సహకారం మరియు లోతైన పర్యావరణ వ్యవస్థ నిశ్చితార్థం ద్వారా తరువాతి తరం సాంకేతిక నాయకులను శక్తివంతం చేయాలనే మా లక్ష్యాన్ని నొక్కి చెబుతుంది. ఈ సంవత్సరం ఎడిషన్ పెద్దది, బోల్డ్ మరియు మరింత ప్రభావంతో నడిచేది-సమకాలీన సవాళ్లను పరిష్కరిస్తూ, వ్యవస్థాపకులు ప్రపంచవ్యాప్తంగా పోటీ మరియు స్థానికంగా సంబంధిత పరిష్కారాలను రూపొందించడానికి వీలు కల్పిస్తుంది," అని క్యుంగ్యున్ రూ, మేనేజింగ్ డైరెక్టర్, - నోయిడా అన్నారు.




## కోయంబత్తూరులో జి స్క్వేర్ గ్రూప్ మెగా టౌన్షిప్

హైదరాబాద్ : ప్రముఖ దక్షిణ భారత రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన జి స్క్వేర్ గ్రూప్, ప్లాట్లు మరియు మిశ్రమ వినియోగ అభివృద్ధిని కలిపే విస్తారమైన టౌన్షిప్ ప్రాజెక్ట్ అయిన జి స్క్వేర్ సెవెన్ హిల్స్ను ప్రకటించింది. రాకిండో నుండి ₹707 కోట్లకు 714 ఎకరాల ప్రాజెక్ట్ను కొనుగోలు చేయడం, కోయంబత్తూరును ప్రధాన రియల్ ఎస్టేట్ గమ్యస్థానంగా మార్చే ప్రధాన పెట్టుబడుల శ్రేణిలో తాజాది. ఆస్టియా రియల్ ఎస్టేట్ డెవలపర్స్ (ఫీనిక్స్ మిల్స్ అనుబంధ సంస్థ) రిటైల్ అభివృద్ధి కోసం 9.03 ఎకరాల కొనుగోలు, ప్రపంచ స్థాయి ఐటీ పార్క్ కోసం ఎల్ అండ్ టి నిబద్ధత మరియు ఎల్కాట్ సెజ్లో 1,500 కంటే ఎక్కువ ఉద్యోగాలను సృష్టించడం వంటి ఈ ప్రాంతంలోని ఇతర ఇటీవలి పెట్టుబడుల తర్వాత ఇది వస్తుంది.కోవై హిల్స్ ప్రాజెక్ట్, ఇప్పుడు జి స్క్వేర్ సెవెన్ హిల్స్ గా పేరు మార్చబడింది జి స్క్వేర్ గ్రూప్ వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ బాల రామజేయం మాట్లాడుతూ, "కోయంబత్తూరులో మా మెగా సెవెన్ హిల్స్ ప్రాజెక్ట్ను ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము. అపారమైన సంభావ్యత మరియు ప్లాట్లకు బలమైన డిమాండ్ ఉన్న నగరంలో వృద్ధి మరియు అభివృద్ధిని అన్లాక్ చేయడానికి మా నిబద్ధతను ఇది ప్రదర్శిస్తుంది. రియల్ ఎస్టేట్లో విస్తరిస్తున్న ఆటగాడిగా, కీలకమైన ప్రదేశాలలో ప్రీమియం, నిర్మించడానికి సిద్ధంగా ఉన్న ప్లాట్లను అందించడమే మా లక్ష్యం. కోయంబత్తూరు యొక్క వేగవంతమైన వృద్ధి మరియు పెట్టుబడిదారుల విశ్వాసం దీనిని మా వ్యాపార ప్రణాళికలకు సరైన మార్కెట్గా చేస్తాయి. మేము వ్యూహాత్మక పద్ధతిలో విస్తరించడానికి కట్టుబడి ఉన్నాము మరియు ఈ ప్రాజెక్ట్ యొక్క తదుపరి దశ వృద్ధి కోసం ఎదురు చూస్తున్నాము. ఈ 714 ఎకరాల టౌన్షిప్లో వాణిజ్య మరియు నివాస అభివృద్ధిని అభివృద్ధి చేయడంలో పాల్గొనడానికి పెద్ద జెవి భాగస్వాములకు జి స్క్వేర్ కూడా తెరిచి ఉంది." అన్నారు.

## కడప లో ఇసుజు మోటార్స్ ఇండియా సర్వీస్ నెట్వర్క్



కడప : ఆంధ్రప్రదేశ్ లో తన ఉనికిని మరింత బలోపేతం చేసుకునే ప్రయత్నములో, ఇసుజు మోటార్స్ ఇండియా ఈరోజు కడపలో ఒక కొత్త అధీకృత సర్వీస్ కేంద్రము - ఎస్. కే. మోటార్స్ ను ప్రారంభించింది. భాగ్యనగర్ కాలనీలో వ్యూహాత్మకంగా ప్రారంభించబడిన ఈ సర్వీస్ కేంద్రానికి కడప జిల్లాలోని అన్ని ప్రధాన ప్రాంతాల నుండి సులభంగా చేరుకోవచ్చు.

ఏఎస్ సి సదుపాయాన్ని ఇసుజు మోటార్స్ ఇండియా నుండి ఉన్నత స్థాయి కంపెనీ అధికారులు మరియు ఇతర ప్రముఖులు ప్రారంభించారు. ఎస్. కే. మోటార్స్ రెండు దశాబ్దాలుగా ఆటోమొబైల్ పరిశ్రమలో ఒక విశ్వసనీయమైన ఆటోమొబైల్ సర్వీస్ భాగస్వామిగా నిలిచింది మరియు ఇది ఇసుజు వాహనాల కొరకు అంకితభావము కలిగిన మరియు ప్రత్యేకమైన సేవలను అందించడముపై దృష్టి కేంద్రాకరిస్తుంది.

టోరు కిషిమోటో, డెప్యూటి మేనేజింగ్ డైరెక్టర్, ఇసుజు మోటార్స్ ఇండియా, మాట్లాడుతూ "మాకు ఆంధ్రప్రదేశ్ ఒక కీలక మార్కెట్ గా, కొనసాగుతోంది మరియు నిరంతరాయ సేవా సహకారాన్ని నిర్ధారించుటకు మేము ఎస్. కే. మోటార్స్ ను మా కొత్త అధీకృత సర్వీస్ భాగస్వామిగా నియమించాము. ఇసుజు వద్ద మేము దేశవ్యాప్తంగా మా సర్వీస్ నెట్వర్క్ ను విస్తరించుటకు కట్టుబడి ఉన్నాము. వారు తమ యాజమాన్య ప్రయాణములో అభివృద్ధి చెందుతున్న ఇసుజు కమ్యూనిటితో అర్థవంతమైన సంబంధాన్ని పెంచుకొనుటలో వారికి మంచి జరగాలని మేము కోరుకుంటున్నాము."

## 20 జూన్ వరకు టాటా మోటార్స్ మాన్సూన్ చెక్-అప్ క్యాంప్




ముంబై, : మెరుగైన యాజమాన్య అనుభవాన్ని అందించడంలో నిరంతర నిబద్ధతతో, భారతదేశంలోని ప్రముఖ ఆటోమోటివ్ తయారీదారు టాటా మోటార్స్ ఈరోజు తన కస్టమర్ల కోసం దేశవ్యాప్తంగా మాన్సూన్ చెక్-అప్ క్యాంప్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. 500 నగరాల్లో విస్తరించి 1,090 కి పైగా అధీకృత వర్క్షాప్ల మద్దతుతో, ఈ విస్తృతమైన సేవా చొరవ జూన్ 6 నుండి జూన్ 20, 2025 వరకు నడుస్తుంది.

వర్షాకాలం ప్రారంభంతో, తడి మరియు సవాలుతో కూడిన డ్రైవింగ్ పరిస్థితులలో సరైన వాహన పనితీరు మరియు భద్రతను నిర్ధారించడం ఈ చొరవ లక్ష్యం. కస్టమర్లు ఉచిత సమగ్ర వాహన ఆరోగ్య తనిఖీని పొందవచ్చు, ఇందులో ఈవీ -నిర్దిష్ట డయాగ్నస్టిక్స్తో పాటు ముఖ్యమైన వ్యవస్థలను కవర్ చేసే ముప్పైకి పైగా క్లిష్టమైన తనిఖీ పాయింట్లు ఉంటాయి. ఈ శిబిరం కార్ టాప్ వాష్ మరియు ఒరిజినల్ స్పేర్ పార్ట్స్, ఇంజిన్ ఆయిల్, యాక్సెసరీస్, ఎక్స్టెండెడ్ వారంటీ మరియు లేబర్ ఛార్జీలపై ప్రత్యేక తగ్గింపులను కూడా అందిస్తుంది.

మరింత విలువను జోడించడానికి, కస్టమర్లు కొత్త టాటా కార్లపై ఆకర్షణీయమైన ఎక్స్ఛేంజ్ ఆఫర్ల నుండి ప్రయోజనం పొందవచ్చు, వాటిలో వారి ప్రస్తుత వాహనాల ఉచిత మూల్యాంకనం కూడా ఉంటుంది.

## టాటా మోటార్స్ ట్రక్లలో లో ఎయిర్ కండిషన్డ్ కేబిన్లు




ముంబై : టాటా మోటార్స్, భారతదేశంలో అగ్రగామి వాణిజ్య వాహన తయారీ సంస్థ, తన ట్రక్ల మెం-త్తం శ్రేణిలో ఫ్యాక్టరీలో అమర్చబడిన ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఈ అప్గ్రేడ్ ఎస్ ఎఫ్ సి , ఎల్ పిటి, అల్ట్రా, సిగ్నా మరియు ప్రైమా క్యాబిన్లకు విస్తరించి, తొలిసారిగా కౌల్స్ మోడళ్లకు కూడా అందుబాటులోకి వచ్చింది. పనితీరు మరియు డ్రైవింగ్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచేందుకు, టాటా మోటార్స్ పవర్ అవుట్పుట్ మెరుగుదలలతో కూడిన విలువ జోడింపులను కూడా ప్రవేశపెట్టింది. ఈ చర్య ద్వారా కంపెనీ, వాహన వినియోగదారులకు ఉన్నతమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందించడంలో తన నిబద్ధతను మరింత బలోపేతం చేసింది.

ఈ సందర్భంగా రాజేష్ కౌల్, ట్రక్స్ వైస్ ప్రెసిడెంట్ మరియు బిజినెస్ హెడ్, టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ ఇలా అన్నారు, "డ్రైవర్లకు సౌకర్యవంతమైన పని వాతావరణాన్ని అందించడమే కాకుండా, అధిక ఉత్పాదకతను పెంచేందుకు ఎయిర్ కండిషన్డ్ క్యాబిన్లు మరియు కౌల్లను ప్రవేశపెట్టడం కీలకమైన అడుగు. నియంత్రణ అవసరాలకు అనుగుణంగా ఉండటమే కాకుండా, అనేక మెరుగుదలల ద్వారా దీర్ఘకాలిక విలువను అందించడానికి మేము ఈ అవకాశాన్ని వినియోగించుకున్నాము. విస్తృతమైన కస్టమర్ ఫీడ్బ్యాక్ ఆధారంగా రూపకల్పన చేసి, స్మార్ట్ ఇంజనీరింగ్ మద్దతుతో ఈ అప్డేట్లు, యాజమాన్యం యొక్క మొత్తం వ్యయంపై ప్రభావాన్ని తగ్గిస్తూ, వాహన యజమానులకు అధిక లాభదాయకతను నిర్ధారించడానికి రూపొందించబడ్డాయి." అన్నారు.

## విశాఖపట్నం రోడ్స్టర్ ఎక్స్ డెలివరీలను ప్రారంభించిన ఓలా ఎలక్ట్రిక్



విశాఖపట్నం : భారతదేశంలో అతిపెద్ద ప్యూర్-ప్లే ఈవీ కంపెనీ అయిన ఓలా ఎలక్ట్రిక్, విశాఖపట్నం దాని రోడ్స్టర్ ఎక్స్ పోర్ట్ఫోలియో మోటర్సైకిళ్ల డెలివరీలను ఈరోజు ప్రారంభించినట్లు వెల్లడించిన. దాని రైడ్ ది ఫ్యూచర్ ప్రచారంలో భాగంగా మొదటి 5,000 మంది కస్టమర్లకు రూ. 10,000 విలువైన ఆఫర్లను కూడా కంపెనీ ప్రకటించింది. వీటిలో పొడిగించిన వారంటీ, మూవ్ఓఎస్ం మరియు ఎసెన్షియల్ కేర్ భాగంగా ఉంటాయి.

పనితీరు మరియు భద్రతను పెంచే మిడ్-డ్రైవ్ మోటరుతో రోడ్స్టర్ ఎక్స్ సిరీస్ వస్తుంది. రోడ్స్టర్ సిరీస్ పవర్ట్రైన్లో చైన్ డ్రైవ్ మరియు సమర్థవంతమైన టార్క్ బదిలీ కోసం ఇంటిగ్రేటెడ్ ఎంసీయు కూడా ఉన్నాయి, ఇది ఉన్నతమైన త్వరణం మరియు మెరుగైన శ్రేణిని అందిస్తుంది. రోడ్స్టర్ ఎక్స్ సిరీస్లో మోటర్సైకిళ్లలో ఫ్లాట్ కేబుల్స్ కూడా ఉన్నాయి - ఇది పరిశ్రమలోనే మొట్టమొదటి ఆవిష్కరణ. ఈ కేబుల్స్ ప్యాకేజింగ్ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయి, బరువును తగ్గిస్తాయి మరియు థర్మల్ పనితీరును మెరుగుపరుస్తాయి, మొత్తం మన్నిక మరియు విశ్వసనీయతను మెరుగుపరుస్తాయి.

ఓలా ఎలక్ట్రిక్ చైర్మన్ మరియు ఎండి భవిష్ అగర్వాల్ మాట్లాడుతూ, "స్కూటర్లు కేవలం ప్రారంభం మాత్రమే. రోడ్స్టర్X అనేది మోటర్సైక్లింగ్ విభాగంలోకి మా ప్రవేశాన్ని గుర్తించే ఒక సాహసోపేతమైన ముందడుగు. భవిష్యత్ బైక్ను నడపాలనుకునే తరం కోసం రోడ్స్టర్X భారతదేశంలో రూపొందించబడింది, ఇంజనీరింగ్ చేయబడింది మరియు నిర్మించబడింది. నేటి నుండి డెలివరీలు ప్రారంభమవుతుండటంతో, రోడ్స్టర్ X 2W కేటగిరీలో ఈవీ ల యొక్క నిజమైన సామర్థ్యాన్ని వెల్లడి చేస్తుంది, ఈవీ స్వీకరణ మరియు EndICEAge కి వ్యాప్తిని వేగవంతం చేస్తుంది" అని అన్నారు.



# భద్రతా బలగాల అదుపులో 10 మంది మావోయిస్టులు

చర్ల : దేశంలో పీడిత జనాల కోసం పోరాటం చేసిన పార్టీ ఇప్పుడు కష్టాల్లో ఉంది. అది మామూలు కష్టం కూడా కాదు.. ఏకంగా పార్టీ ప్రధాన కార్యదర్శి లేకుండా పోయింది. ఆపరేషన్ కాగారు పేరుతో కొనసాగుతున్న కూంబింగ్ లో మావోయిస్టు అగ్రనేతలను భద్రత బలగాలు హతమార్చుతున్నాయి. మావోయిస్టు కేంద్ర కమిటీ నంబాల కేశవరావు ఎన్ కౌంటర్లో చనిపోయిన తర్వాత అంతే స్థాయిలో ఉన్న సుధాకర్ ని సైతం హతమార్చాయి. 16 నెలల్లో 11 మంది కేంద్ర కమిటీ సభ్యులను మావోయిస్టు పార్టీ కోల్పోయింది. 44 మందితో ఉండాల్సిన కేంద్ర కమిటీ ఇప్పుడు కేవలం 11 మందికే పరిమితమైంది. అందులో తెలుగు రాష్ట్రాలకు చెందిన వాళ్లే 9 మంది ఉన్నారు.అయితే, ఆపరేషన్ కాగార్ పేరుతో కర్రె గుట్టలను చుట్టుముట్టి అక్కడ పెద్ద మొత్తంలో మావోయిస్టు పార్టీకి నష్టాన్ని చేకూర్చింది భద్రతా బలగాలు.. ఇందులో భాగంగానే 3 రోజులుగా ఆపరేషన్ నేషనల్ పార్క్ పేరుతో కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తుంది. 3 రోజుల్లో 7 మావోయిస్టులను చంపేశాయి భద్రతా సిబ్బంది. అందులో కేంద్ర కమిటీ సభ్యుల్లో కీలకమైన సుధాకర్ తో పాటు భాస్కర్ కూడా చనిపోయాడు. మావోయిస్టు పాఠశాలకు అధిపతిగా ఉంటూ వ్యూహాలు ఎత్తుగడలు వేయడంలో కీలక పాత్ర పోషించిన సుధాకర్ మరణించాడు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంతో జరిపిన చర్చల్లో కీలక పాత్ర పోషించి చర్చల కోసం బయటికి వచ్చి తిరిగి లోపలికి వెళ్లిన సుధాకర్ ను బలగాలు ఎన్ కౌంటర్ లో హతమార్చాయి.కాగా, ఇప్పుడు మరో 10 మంది కూడా భద్రతా బలగాల చేతుల్లో ఉన్నారని ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మిగిలిన వాళ్ళని వదిలి పెట్టాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. బలగాల చెరలో ఉన్న 10 మందిని వెంటనే కోర్టులో హాజరు పరచాలని కోరుతున్నాయి. అది సాధ్యం కాకపోతే తాము సుప్రీంకోర్టులో హైబీఎస్ కార్పస్ పిటిషన్ వేస్తామని పేర్కొన్నాయి. ఛత్తీస్ గఢ్ పోలీసుల అదుపులో ఉన్న మావోయిస్ట్ నాయకులు బండి ప్రకాష్, నేషనల్ పార్క్ కార్యదర్శి దిలీప్, మద్దెడు ఏరియా కార్యదర్శి సీటు, రామన్న డీసీ మెంబర్, మున్నా, సునీత, మహేష్ లకు పోలీసులు ప్రాణ హాని తలపెట్టకుండా వెంటనే న్యాయస్థానం ముందు హాజరు పర్చాలని పౌర హక్కుల సంఘం తెలంగాణ శాఖ డిమాండ్ చేస్తుంది.

# విపత్తు స్థితిస్థాపకత మరింత బలోపేతం

- 5 కీలక ప్రపంచ ప్రాధాన్యతలను వివరించిన ప్రధానమంత్రి
- 29 దేశాలకు ప్రయోజనం చేకూర్చే సునామీ హెచ్చరిక వ్యవస్థ భారత్ సొంతం
- పెద్ద మహాసముద్ర దేశాలుగా చిన్న ద్వీప అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలకు గుర్తింపు
- వాటి దుర్బలత్వాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం ఎంతైనా ఉంది
- ముందస్తు హెచ్చరిక వ్యవస్థలతో సమన్వయం బలోపేతం
- విపత్తుల నుండి తిరిగి నిర్మించడానికి అభ్యాసాలు మరియు ఉత్తమ పద్ధతులు అనుసరిస్తున్నాం
- ప్రపంచ డిజిటల్ రిపోజిటరీ మొత్తం ప్రపంచానికి ప్రయోజనకరం
- అంతర్జాతీయ విపత్తు స్థితిస్థాపక మౌలిక సదుపాయాల సమావేశంలో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : అంతర్జాతీయ విపత్తు స్థితిస్థాపక మౌలిక సదుపాయాల సమావేశం 2025 ను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్సింగ్ లో ప్రసంగిస్తూ, ఐరోపాలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న విపత్తు స్థితిస్థాపక మౌలిక సదుపాయాలపై అంతర్జాతీయ సమావేశం 2025 కు పాల్గొనేవారిని స్వాగతించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో సహకరించినందుకు ఫ్రాన్స్ అధ్యక్షుడు గౌరవనీయులైన శ్రీ ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ మరియు ఫ్రాన్స్ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఐక్యరాజ్యసమితి మహాసముద్రాల సదస్సుకు ప్రధానమంత్రి తన శుభాకాంక్షలు కూడా తెలిపారు.

'తీరప్రాంత ప్రాంతాలకు స్థితిస్థాపక భవిష్యత్తును రూపొందించడం' అనే ఈ సదస్సు ఇతివృత్తాన్ని శ్రీ మోదీ ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రకృతి వైపరీత్యాలు మరియు వాతావరణ మార్పులకు తీరప్రాంతాలు మరియు ద్వీపాలు గురయ్యే అవకాశం ఉందని ఆయన నొక్కి చెప్పారు. భారతదేశం మరియు బంగ్లాదేశ్లో తుఫాను రెమల్, కరేబియన్లో తుఫాను బెరిల్, ఆగ్నేయాసియాలో తుఫాను యాగి, యునైటెడ్ స్టేట్స్లో తుఫాను హెలీన్, ఫిలిప్పీన్స్లో తుఫాను ఉసాగి మరియు ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాలలో తుఫాను చిడో వంటి ఇటీవలి విపత్తులను ఆయన ఉదహరించారు. ఈ విపత్తులు ప్రాణాలకు మరియు ఆస్తికి గణనీయమైన నష్టాన్ని కలిగించాయని, స్థితిస్థాపక మౌలిక సదుపాయాలు మరియు చురుకైన విపత్తు నిర్వహణ అవసరాన్ని బలోపేతం చేశాయని మోదీ నొక్కి చెప్పారు.

1999 సూపర్-సైక్లోన్ మరియు 2004 సునామీతో సహా వినాశకరమైన విపత్తులతో భారతదేశం యొక్క గత అనుభవాలను గుర్తుచేసుకుంటూ, భారతదేశం స్థితిస్థాపకతతో ఎలా స్వీకరించి, పునర్నిర్మించుకుందో, దుర్బల ప్రాంతాలలో తుఫాను ఆశ్రయాలను నిర్మించి, 29 దేశాలకు ప్రయోజనం చేకూర్చే సునామీ హెచ్చరిక వ్యవస్థను ఏర్పాటు చేయడంలో దోహదపడ్డదో ప్రధానమంత్రి నొక్కి చెప్పారు.

25 చిన్న ద్వీప అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలతో కలిసి విపత్తు స్థితిస్థాపక మౌలిక సదుపాయాల కూటమి స్థితిస్థాపక గృహాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, ఇంధన వ్యవస్థలు, నీటి భద్రతా చర్యలు మరియు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను నిర్మించడానికి కొనసాగుతున్న పనిని నొక్కి చెబుతూ, పసిఫిక్ హిందూ మహాసముద్రం మరియు కరేబియన్ ప్రాంతాల ప్రతినిధుల ఉనికికి శ్రీ మోదీ తన ప్రశంసలను వ్యక్తం చేశారు మరియు సంకీర్ణంలో ఆఫ్రికన్ యూనియన్ భాగస్వామ్యాన్ని స్వాగతించారు. కీలకమైన ప్రపంచ ప్రాధాన్యతలపై దృష్టిని ఆకర్షిస్తూ, ప్రధానమంత్రి 5 కీలక అంశాలను వివరించారు. మొదటిది, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కోవడానికి సన్నద్ధమైన నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని నిర్మించడానికి విపత్తు స్థితిస్థాపక కోర్సులు, మాడ్యూల్స్ మరియు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను ఉన్నత విద్యలో అనుసంధానించడం యొక్క ప్రాముఖ్యత. రెండవది, విపత్తులను ఎదుర్కొని స్థితిస్థాపకతతో పునర్నిర్మించిన దేశాల నుండి ఉత్తమ పద్ధతులు మరియు అభ్యాసాలను నమోదు చేయడానికి ప్రపంచ డిజిటల్ రిపోజిటరీ అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. విపత్తు స్థితిస్థాపకతకు వినూత్నమైన నిధులు అవసరమని శ్రీ మోదీ నొక్కిచెప్పారు మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలకు అవసరమైన నిధులను పొందేలా కార్యాచరణ కార్యక్రమాలను రూపొందించాలని పిలుపునిచ్చారు. నాల్గవది, చిన్న ద్వీప అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను పెద్ద మహాసముద్ర దేశాలుగా భారతదేశం గుర్తించడాన్ని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు మరియు వాటి దుర్బలత్వాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఐదవ ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు మరియు సమన్వయాన్ని బలోపేతం చేయవలసిన అవసరాన్ని శ్రీ మోదీ నొక్కిచెప్పారు, సకాలంలో నిర్ణయం తీసుకోవడంలో మరియు ప్రభావవంతమైన చివరి మైలు కమ్యూనికేషన్ను సులభతరం చేయడంలో వాటి కీలక పాత్రను గుర్తించారు. సమావేశంలో చర్చలు ఈ ముఖ్యమైన అంశాలను పరిష్కరిస్తాయని ప్రధానమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.

అభివృద్ధిలో స్థితిస్థాపకత అవసరాన్ని నొక్కి చెబుతూ, సమయం మరియు ఆటుపోట్లకు వ్యతిరేకంగా స్థిరంగా ఉండే మౌలిక సదుపాయాల నిర్మాణానికి ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. ప్రపంచానికి బలమైన మరియు విపత్తు-నిరోధక భవిష్యత్తును నిర్మించడానికి ప్రపంచ ప్రయత్నాలను కోరుతూ ఆయన ముగించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్

### ఐదుగురు మావోయిస్టులు మృతి



చర్ల: ఛత్తీస్గఢ్లోని దండకారణ్యం గత కొన్ని రోజులుగా కాల్పుల మోతతో దద్దరిల్లుతోంది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్లో జరుగుతున్న ఆపరేషన్లో మూడో రోజు మరో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలిలో రెండు ఏకే 47 రైఫిళ్లు, భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డీహైడ్రేషన్, పాముకాటు, తేనెటీగలు దాడి చేయడంతో కొందరు జవాన్లకు అస్వస్థత కలిగింది. గాలింపు సమయంలో మరికొందరు జవాన్లకు గాయాలయ్యాయి. గత మూడు రోజులుగా నేషనల్ పార్క్లో మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆపరేషన్ కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. గడిచిన రెండు రోజుల్లో మావోయిస్టు అగ్రనేతలు సుధాకర్, భాస్కర్ మృతి చెందారు. సుధాకర్పై రూ.కోటి, భాస్కర్పై రూ.25లక్షల రివార్డ్ ఉంది. ప్రస్తుతం ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని భద్రతా బలగాలు వెల్లడించాయి.

80 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న నేషనల్ పార్క్ అటవీ ప్రాంతాన్ని మావోయిస్టులు తమకు సురక్షిత ప్రాంతంగా భావించారు. ఈ విస్తీర్ణంలో ఒక్క పోలీస్ స్టేషన్ గానీ.. క్యాంప్ గానీ లేదు. దాన్ని మావోయిస్టులు అవకాశంగా తీసుకుని ఇక్కడ స్థావరం ఏర్పాటు చేసుకున్నారు. నిఘా వర్గాల పక్కా సమాచారంతో పోలీసులు ఈ ప్రాంతాన్ని చుట్టుముట్టినట్లు సమాచారం. ఈ ఆపరేషన్లో డీఆర్జీ, ఎస్టీఎఫ్, కోబ్రా దళాలు పాల్గొన్నాయి.కర్రెగుట్టల నుంచి మొదలుకొని అబూజ్మడ్ పర్వతాలతోపాటు నేషనల్ పార్కులో అణువణువూ జల్లెడ పడుతుండటంతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. కొద్దిరోజుల క్రితం పార్టీ దళపతి బస్వరాజ్ ఎదురుకాల్పుల్లో మృతిచెందగా.. నేషనల్ పార్కులో ఇప్పుడు అగ్ర కమాండర్లు మరణిస్తున్నారు. ఇదే ప్రాంతంలో భారత బలగాలకు మోస్ట్ వాంటెడ్ అయిన మావోయిస్టు నేత మడావి హిడ్మా కూడా ఉన్నట్లు సమాచారం. అతడి లక్ష్యంగానే ఆపరేషన్ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.



# రాహుల్ మ్యాచ్‌ఫిక్సింగ్ వ్యాఖ్యలపై భగ్గుమన్న బిజేపీ

న్యూఢిల్లీ : మహారాష్ట్రలో భాజపా నేతృత్వంలోని మహాయుతి కూటమిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కమలం పార్టీ మ్యాచ్ ఫిక్సింగ్కు పాల్పడిందని ఆరోపించారు. ప్రజాస్వామ్య రిగ్గింగ్కు ఆ ఎన్నికలు ఓ ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. బిహార్లోనూ అదే పరిస్థితి పునరావృతం అవుతుందని విమర్శించారు. దీనిపై భాజపా కౌంటర్ ఇచ్చింది.

ఎన్నికల్లో అక్రమాలు ఎలా..? అంటూ ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ సుదీర్ఘ పోస్టు పెట్టారు. "ప్రజాస్వామ్య రిగ్గింగ్కు 2024లో జరిగిన మహారాష్ట్ర ఎన్నికలు ఒక ఉదాహరణ. ఎన్నికల కమిషన్ నియామకం, నకిలీ ఓటర్ల నమోదు, పోలింగ్లో అవకతవకలు, ఆధారాలను దాయడం వంటి చర్యలకు పాల్పడ్డారు.భాజపా ఎందుకు అలా ప్రవర్తించిందో అర్థం చేసుకోవడం పెద్దకష్టం కాదు. రిగ్గింగ్ అనేది మ్యాచ్ ఫిక్సింగ్ లాంటిది. మోసం చేసే పార్టీ ఆటలో గెలవొచ్చు. కానీ అలాంటి గెలుపు వ్యవస్థలను దెబ్బతీస్తుంది. ఎన్నికల ఫలితాలపై ప్రజల విశ్వాసాన్ని నాశనం చేస్తుంది. ప్రజలంతా ఆధారాలను గమనించి సమాధానాల కోసం డిమాండ్ చేయాలి. ఎందుకంటే మహారాష్ట్ర తర్వాత బిహార్ ఎన్నికలు ఉన్నాయి.ఆ తర్వాత భాజపాకు ఓటమి భయం ఎక్కడుంటుందో అక్కడ ఇవే పునరావృతం అవుతాయి. మ్యాచ్ఫిక్సింగ్ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి విషం లాంటివి" అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు.ఇవే అంశాలను ఆయన ఓ జాతీయ మీడియా కాలమ్లో ప్రస్తావించారు. ఈ ఆరోపణలపై భాజపా తీవ్రంగా స్పందించింది. ఈసీ చాలాసార్లు వివరంగా చెప్పినా.. రాహుల్ గాంధీ మళ్లీ దేశంలోని వ్యవస్థలను బూచిగా చూపే పనిలో ఉన్నారని మండిపడింది. మహారాష్ట్ర శాసనసభకు 288 సీట్లు ఉన్నాయి. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో భాజపా, శివసేన(శిందే), ఎన్సీపీ(అజిత్ పవార్) కూటమి 235 సీట్లు గెల్చుకుంది. ఒక్క కమలం పార్టీకే 132 స్థానాలు దక్కాయి. మరోవైపు ఈ ఏడాది చివర్లో బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే.

# బాధితులతో దుష్టులు సమానం కాదు

### పాకిస్థాన్‌పై మరోసారి విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఆగ్రహం



న్యూఢిల్లీ : భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పాకిస్థాన్పై విరుచుకుపడ్డారు.దుష్టులు బాధితులతో సమానం కాదని..భారత్ ఉగ్రవాదాన్ని ఎన్నటికీ సహించబోదని అన్నారు. బ్రిటన్ విదేశాంగశాఖ మంత్రి డేవిడ్ లామీతో ఆయన దిల్లీలో భేటీఅయ్యారు. ఈసందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన బ్రిటన్ ప్రభుత్వానికి జైశంకర్ ధన్యవాదాలు తెలిపారు. "ఉగ్రవాదాన్ని మేం ఎన్నటికీ సహించబోం. ఉగ్రవాదాన్ని సహించకూడదనే విధానాన్ని భారత్ అనుసరిస్తోంది. చెడుకు పాల్పడే వారిని, దానివల్ల బాధితులయ్యే వారిని సమానంగా చూస్తామంటే మేం ఎన్నటికీ అంగీకరించబోం. ఇది మా భాగస్వామ్య దేశాలు కూడా అర్థం చేసుకోవాలని ఆశిస్తున్నాం" అని జై శంకర్ అన్నారు. ఈ భేటీ సందర్భంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యపరమైన చర్చలు జరిపినట్లు జాతీయ మీడియా పేర్కొంది.

ఇదిలాఉండగా.. పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన మారణహోమాన్ని ప్రపంచ దేశాలు ఖండించాయి. భారత్కు మద్దతు ప్రకటించాయి. ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలిపాయి. ఈ ఘటన తర్వాత భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్పై దాడులు చేసింది. కాల్పుల విరమణ అనంతరం పాకిస్థాన్ ప్రాయోజిత తీవ్రవాదం, ఆపరేషన్ సిందూర్పై వివిధ దేశాలకు వివరించడానికి అఖిలపక్ష బృందాలు ఆయా దేశాలకు వెళ్లిన సంగతి తెలిసిందే.

# జనగణన ఆలస్యానికి కేంద్రం కుట్రలు

- అన్ని లెక్కలు వేసుకొని నియోజకవర్గాల పునర్విభజన చేసే యత్నం
- కేంద్రంపై తమిళనాడు సీఎం స్టాలిన్ విమర్శలు



న్యూఢిల్లీ : దేశంలో జనాభా లెక్కింపు ( 2027 మార్చి 1 నుంచి జరగనుందని కేంద్ర అధికార వర్గాలు ఇటీవల వెల్లడించాయి. దీంతోపాటు కుల గణన కూడా నిర్వహించనున్నట్లు తెలిపాయి. ఈవిషయంపై తమిళనాడు సీఎం ఎంకే. స్టాలిన్ స్పందిస్తూ.. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని లెక్కలు వేసుకొని కావాలనే జనగణన, నియోజకవర్గాల పునర్విభజనను ఆలస్యం చేస్తోందని ధ్వజమెత్తారు. జనగణన ఆలస్యం దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం పన్నుతున్న దుష్టపన్నాగమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాల హక్కులను నిర్వీర్యం చేస్తోందని స్టాలిన్ విమర్శించారు. జనగణన ఆలస్యం అప్పటికప్పుడు తీసుకొన్న నిర్ణయం కాదని.. నియోజకవర్గాల పునర్విభజన ప్రణాళిక యాదృచ్ఛికం కాదని వ్యాఖ్యానించారు.

పునర్విభజన వల్ల ప్రస్తుతం ఉన్న 543 లోక్సభ నియోజకవర్గాల సంఖ్య కొనసాగినా.. 848కి పెంచినా జనాభాను నియంత్రించిన రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గుతుందని పునరుద్ఘాటించారు. ఇది తమిళనాడుకు మాత్రమే కాకుండా దక్షిణాది రాష్ట్రాలకు ప్రమాదకరమని పేర్కొన్నారు. దీనివల్ల ప్రభావితమయ్యే రాష్ట్రాల డిమాండ్లను పరిష్కరిస్తామని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ప్రకటించినప్పటికీ అవి అస్పష్టమైన వ్యాఖ్యలుగానే మిగిలిపోయాయని స్టాలిన్ అన్నారు. జమ్మూకశ్మీర్కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని అక్కడి ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఎన్నిసార్లు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ అది కేంద్ర పాలిత ప్రాంతంగానే మిగిలిపోయిందని అన్నారు. కశ్మీర్లో ఎన్నికలు జరిగినా, రాష్ట్ర హోదా విషయంలో సుప్రీంలో హామీలు ఇచ్చినా ఏమీ లాభం లేకుండా పోయిందని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం 2027 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజనను చేపడితే దేశంలో ప్రజాస్వామ్య శక్తి బలహీనం అవుతుందని స్టాలిన్ హెచ్చరించారు. దీనివల్ల భవిష్యత్తులో దక్షిణాది రాష్ట్రాలకు ముప్పు వచ్చే అవకాశం ఉందన్నారు. అన్నాడీఎంకే వంటి పార్టీల ద్రోహులు తమ రాజకీయ మనుగడ కోసం భాజపా ముందు మోకరిల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వారు ఎన్ని కుట్రలు పన్నుతున్నప్పటికీ డీఎంకే నేతృత్వంలోని తమిళనాడు ప్రజలు రాష్ట్ర పురోగతిని అడ్డుకోవడాన్ని ఎప్పటికీ ఉపేక్షించరని అన్నారు.

సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరిసారి 2011లో దీన్ని నిర్వహించారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి 2020లోనే ఈ ప్రక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఎప్పుడు నిర్వహిస్తారనే దానిపైనా స్పష్టత లేకుండా పోయింది. 16 ఏళ్ల తర్వాత తొలిసారి 2027 మార్చి 1న జనాభా గణన నిర్వహించనున్నట్లు ఇటీవల కేంద్ర అధికార వర్గాలు వెల్లడించాయి.

# రాహుల్ గాంధీ "రిగ్గింగ్" కామెంట్స్‌పై ఈసీ ఆగ్రహం

- ప్రతికూల ఫలితాలు వస్తే పరువుతీసే ప్రయత్నం
- ఇప్పటికే కాంగ్రెస్ అనుమానాలు తీర్చామన్న ఈసీ



న్యూఢిల్లీ : కాంగ్రెస్ ఎంపీ, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల్ని కేంద్ర ఎన్నికల సంఘం( ఈసిఐ) తీవ్రంగా ఖండించింది. గతేడాది మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు "రిగ్గింగ్" చేయబడ్డాయని ఆయన వ్యాఖ్యానించడాన్ని ఈసీ తోసిపుచ్చింది. ఓటర్లు మోసపోయారనే ఆరోపణలను ఎన్నికల సంఘం ఖండించింది. "ఓటర్లు ఏదైనా ప్రతికూల తీర్పు ఇచ్చిన తర్వాత, ఎన్నికల సంఘం రాజీపడిందని చెప్పడం ద్వారా దాని పరువు తీయడానికి ప్రయత్నించడం పూర్తిగా అసంబద్ధం" అని పోల్ సంఘం తన బలమైన పదాలతో కూడిన సమాధానంలో పేర్కొంది.దీనికి ముందు, రాహుల్ గాంధీ ది ఇండియన్ ఎక్స్ప్రెస్లో తన అభిప్రాయాన్ని పంచుకుంటూ, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఈసీ వ్యవహరించిందని, ఓటర్ల జాబితాలను నకిలీ ఓటర్లతో పెంచారని ఆరోపించారు. ఈ వాదనలపై ఈసీ స్పందిస్తూ.. మొత్తం ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని, అన్ని రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్లు హాజరైనట్లు పేర్కొంది. అసాధారణ ఓటింగ్ గురించి కాంగ్రెస్ అధీకృత ఏజెంట్లు ఎప్పుడూ ఎటువంటి అభ్యంతరాలు లేదా ఫిర్యాదులు లేవనెత్తలేదని కమిషన్ పేర్కొంది.ఎన్నికల కమిషనర్లు, ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకాన్ని నియంత్రించే చట్టంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఎంపిక ప్యానెల్ నుంచి తొలగించడం ద్వారా కేంద్రాన్ని అనుకూల ఏర్పడిందని కాంగ్రెస్ ఎంపీ ఆరోపించారు. అయితే, రాహుల్ గాంధీ ఆరోపణలు ఆధారాలు లేనివని, గతేడాది మహారాష్ట్ర ఎన్నికల్లో ఓడిపోయిన కొద్దిసేపటికే కాంగ్రెస్ లేవనెత్తిన అన్ని ఆరోపణలకు సమాధానం ఇచ్చినట్లు పోల్ ప్యానెల్ చెప్పింది. "ఎన్నికల కమిషన్ డిసెంబర్ 24, 2024న ఐఎన్ సికి ఇచ్చిన సమాధానంలో ఈ వాస్తవాలన్నింటినీ బయటపెట్టింది, ఇది ఈసిఐ వెబ్సైట్లో అందుబాటులో ఉంది. ఇలాంటి అంశాలను మళ్లీ మళ్లీ లేవనెత్తుతూ ఈ వాస్తవాలన్నింటినీ పూర్తిగా విస్మరించినట్లు కనిపిస్తోంది" అని ఈసిఐ తెలిపింది.

# మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్

- బిహార్లోనూ ఇదే రిపీట్
- బీజేపీపై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు



న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమిపై సంచలన ఆరోపణలు చేశారు. గతేడాది జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో విజయం సాధించేందుకు బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్కు పాల్పడిందని ఆరోపించారు. రిగ్గింగుకు మహారాష్ట్ర ఎన్నికలు ఓ ఉదాహరణగా నిలిచాయని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న బిహార్ ఎన్నికల్లోనూ ఇదే పునరావృతం అయ్యే అవకాశం ఉందని ఎక్స్లో ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు.

"2024లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని ఎలా మోసం చేయవచ్చో తెలిపే ఓ బ్లూప్రింట్.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను పక్కదారి పట్టించడానికి బీజేపీ 5 దశల ప్రక్రియను అమలు చేసింది.

1. తమకు అనుకూలమైన ఎన్నికల కమిషనర్లను నియమించడానికి చట్టాలను సవరించింది.
2. ఓటర్ల జాబితాలో నకిలీ ఓటర్లను చేర్చింది.
3. ఈ విధంగా ఓటర్ల సంఖ్యను బాగా పెంచేసింది.
4. బీజేపీ విజయం సాధించేలా బోగస్ ఓటింగ్ జరిగింది.
5. ఇందుకు సంబంధించిన సాక్ష్యాలను మాయం చేసింది.

మహారాష్ట్రలో చేసిన విధంగానే, ఈ ఏడాది చివర్లో జరగనున్న బిహార్ ఎన్నికల్లోనూ బీజేపీ రిగ్గింగ్ చేసే అవకాశం ఉంది." అన్నారు రాహుల్

ఎన్నికల్లో బీజేపీ ఎలా రిగ్గింగ్ చేసిందంటే?

'బీజేపీ మహారాష్ట్ర ఎన్నికల్లో గెలవడానికి చట్టాన్ని సవరించింది. దీని ప్రకారం, ఎంపిక కమిటీలో ప్రధానమంత్రి, కేంద్ర క్యాబినెట్ మంత్రి, ప్రతిపక్ష నాయకుడు (లోక్సభలో అతిపెద్ద ప్రతిపక్ష నాయకుడు) ఉండాలి. ఈ ఎంపిక కమిటీ ప్రధాన ఎన్నికల కమిషనర్, కమిషనర్ల పేర్లను రాష్ట్రపతికి సిఫార్సు చేస్తుంది. వాస్తవానికి అంతకు ముందు క్యాబినెట్ మంత్రి స్థానంలో భారత ప్రధాన న్యాయమూర్తి ఉండేవారు. కానీ బీజేపీ కావాలనే భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించింది' అని రాహుల్ ఆరోపించారు.

'మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ భారీగా నకిలీ ఓటర్లను నమోదు చేయించింది. వీరు బీజేపీకి అనుకూలంగా ఓట్లు వేశారు. ఒక దశలో ఏకంగా 7.83 శాతం మేర అధికంగా ఓటింగ్ పెరిగింది. ఇదంతా బయటపడకుండా బీజేపీ సాక్ష్యాలను కనుమరుగుచేసింది. ఈ విధంగా కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఘన విజయం సాధించాల్సిన చోట, బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్ చేసి గెలుపొందింది' అని రాహుల్ గాంధీ ఆరోపించారు.

# "బిగ్, బ్యూటీఫుల్ బిల్లు"తో భారతీయులకు ఇబ్బందులు

### భారత్‌కు వచ్చే నిధులపై ప్రభావం చూపనున్న ట్రంప్ నిర్ణయం



న్యూఢిల్లీ : అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చిన "బిగ్, బ్యూటీఫుల్ బిల్లు" ఆ దేశంలో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా, ఈ బిల్లుపై ట్రంప్, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ మధ్య తీవ్ర విభేదాలు తలెత్తాయి. ఒకరిపై ఒకరు సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించుకున్నారు. అయితే, ఈ బిల్లు ఇప్పుడు భారత్కి వచ్చే నిధులపై ప్రభావం చూపే అవకాశం ఉంది.ప్రపంచ రెమిటెన్స్(విదేశాల్లో పనిచేస్తున్నవారు స్వదేశంలోని తమవారికి పంపే నిధులు) ప్రవాహాలను మార్చే నిబంధనలు ఈ బిల్లులో ఉన్నాయి. ప్రపంచంలోనే అమెరికా నుంచి రెమిటెన్స్ స్వీకరించే అగ్రదేశంగా భారత్ ఉంది. 2024లో భారత్కు ఏకంగా 129 బిలియన్ డాలర్లకు పైగా నిధులను, ఆ దేశంలో ఉంటున్న మనవాళ్లుపంపించారు. మే 22న, యుఎస్ హౌస్ 215-214 తేడాతో బిల్లును ఆమోదించింది. రెమిటెన్స్ బదిలీలపై 3.5 శాతం పన్నును విధించే నిబంధన ఈ బిల్లులో ఉంది. ముందుగా, 5 శాతం ఉన్నప్పటికీ, ఒత్తిడి కారణంగా దీనిని తగ్గించారు.గ్రీన్ కార్డ్ హోల్డర్లు, హెచ్-1బి ఉద్యోగుల వంటి తాత్కాలిక వీసా వర్కర్ల వంటి చట్టబద్ధమైన నివాసితులు సహా విదేశీ కార్మికులు యునైటెడ్ స్టేట్స్ నుండి సొంతదేశాల్లో ఉంటున్న తమ వారికి బదిలీ చేసే నిధులను ఈ నిబంధన లక్ష్యంగా చేసుకుంది. దీని వల్ల భారతదేశంలోని వారి కుటుంబాలు ప్రభావితమయ్యే అవకాశం ఉంది. ప్రతిపాదిత బిల్లును బిలియనీర్ ఎలాన్ మస్క్ తీవ్రంగా విమర్శించారు. "ఒక బిల్లు పెద్దదిగా లేదా అందంగా ఉంటుంది, కానీ రెండుగా ఉండొచ్చని నాకు తెలియదు" అని ఆయన అన్నారు.

# భారత్‌కి రష్యా సూపర్ ఆఫర్

- ఎస్ యు -57 ఫైటర్ జెట్ "సోర్స్ కోడ్" బదిలీ
- భారత్ ఒప్పుకుంటే అధునాతన ఫైటర్ జెట్ టెక్నాలజీ సొంతం



న్యూఢిల్లీ : యుద్ధ పరిస్థితులు మారుతున్నాయి. ఇప్పుడు అంతా టెక్నాలజీ పైనే యుద్ధాలు ఆధారపడుతున్నాయి. దీంట్లో భాగంగానే పలు దేశాలు తమ సైన్యంలో ఐదో తరం ఫైటర్ జెట్లు ఉండాలని కోరుకుంటున్నాయి. ప్రస్తుతం 5వ తరం యుద్ధ విమానాలు అమెరికా, రష్యా, చైనాలు మాత్రమే సొంతగా తయారు చేసుకున్నాయి. భారత్ కూడా ఈ ఫైటర్ జెట్ డెవలప్మెంట్ పాజెక్టును ప్రారంభించింది.

ఇదిలా ఉంటే, రష్యా నుంచి భారత్ కు బిగ్ ఆఫర్ లభించింది. రష్యా తన ఆధునాతన ఐదో తరం యుద్ధ విమానం ఎస్ యు -57 సోర్స్ కోడ్ను భారత్కి ఆఫర్ చేసింది. చైనా, పాకిస్తాన్ నుంచి ముప్పును ఎదుర్కొంటున్న భారత్కి రష్యా నుంచి వచ్చిన ఈ ఆఫర్ చాలా ప్రయోజనకరమని చెప్పాలి. ఎస్ యు -57 ఈ సోర్స్ కోడ్కు యాక్సెస్ అనేది భారత్ తన ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ అభివృద్ధిలో స్వయంప్రతిపత్తికి కీలకంగా మారే అవకాశం ఉంది. రష్యా యునైటెడ్ ఎయిర్క్రాఫ్ట్ కార్పొరేషన్ చేసిన ఈ ప్రతిపాదన ఇప్పుడు కీలకంగా మారింది. మేకిన్ ఇండియా పోగ్రాం కింద భారత్లోనే జెట్స్ తయారీ చేస్తామనే ప్రతిపాదన కూడా చేసినట్లు తెలుస్తోంది.

**సోర్స్ కోడ్ చాలా కీలకం:**

ఫైటర్ జెట్తో పాటు ఏదైనా రక్షణ రంగ పరికరానికి, క్షిపణులకు "సోర్స్ కోడ్" అనేది చాలా కీలకం. ఈ సోర్స్ కోడ్ ఫైటర్ జెట్లకు మెదడు వంటిది. ఆ యుద్ధ విమానం నుంచి పనిచేసే ప్రతీ బాంబు, క్షిపణితో ఈ సోర్స్ కోడ్ లింక్ అయి ఉంటుంది. ఒక ఫైటర్ జెట్ కు అన్ని రకాల ఆయుధాలను బిగించాలంటే సోర్స్ కోడ్ తప్పనిసరిగా తెలిసుండాలి. ఉదాహరణకు భారత్ ఫ్రాన్స్ నుంచి రఫేల్ విమానాలను కొనుగోలు చేసింది. వీటి ద్వారా స్కాల్ప్ క్షిపణులు, హామర్ వంటి బాంబుల్ని ప్రయోగించవచ్చు. మన స్వదేశీ టెక్నాలజీతో తయారైన ఆకాష్ వంటి మిస్సైల్ని ప్రయోగించాలంటే రఫేల్ సోర్స్ కోడ్ అనేది తెలిసి ఉండాలి. అయితే, ఇటీవల పాకిస్తాన్తో సంఘర్షణ సమయంలో భారత్ అడిగినప్పటికీ ఫ్రాన్స్ సోర్స్ కోడ్ ఇవ్వలేదని తెలుస్తోంది. సోర్స్ కోడ్ తెలిసి ఉంటే స్వదేశీ ఆయుధాలను ఫైటర్ జెట్లకు అనుసంధానం చేయడానికి, దాని వ్యవస్థలను ఇష్టానుసారంగా మార్చడానికి అనుమతిస్తుంది.

**అమెరికా ఊరుకుంటుందా.?**

రష్యా ఆఫర్ నేపథ్యంలో అమెరికా ఊరుకుంటుందా..? అనేది ఇక్కడ సమస్య. ఈ ఏడాది ప్రధాని వాషింగ్టన్ పర్యటనలో ట్రంప్ అమెరికా తయారీ 5వ తరం యుద్ధ విమానం ఎఫ్-35 ఫైటర్ జెట్ని ఆఫర్ చేశారు. అయితే, దీన్ని తయారు చేస్తున్న లాక్ హీడ్ మార్టిన్ మాత్రం మేక్ ఇన్ ఇండియా, సాంకేతిక బదిలీపై మాత్రం ఏం చెప్పడం లేదు. ఒకవేళ భారత్ రష్యా నుంచి వీటిని కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకుంటే, అమెరికా "కాట్సా" ప్రకారం ఆంక్షలు విధిస్తామని బెదిరించే అవకాశం ఉంది. యూకే, ఆస్ట్రేలియా వంటి మిత్రదేశాలతో కూడా ఎఫ్ -35 యొక్క పూర్తి సోర్స్ కోడ్ను పంచుకోవడానికి యుఎస్ నిరాకరించింది. .

**భారత్కి ఐదో తరం అత్యవసరం:**

భారత్కి ప్రస్తుతం ఐదో తరం యుద్ధ విమానాలు అత్యవసరం. ఇప్పటికే చైనా వద్ద జీ-20 మరియు %ఖీజ%-31 వంటి స్టెల్త్ ఫైటర్స్ ఉన్నాయి. వీటితో పోటీ పడాలంటే భారత్కి రష్యా లేదా అమెరికాకు చెందిన ఐదవ తరం ఫైటర్ జెట్స్ కావాలి. మరోవైపు, పాకిస్తాన్కి కూడా చైనా తన అధునాతన ఫైటర్ జెట్ని ఇచ్చేందుకు సిద్ధమైంది.

ఈ నేపథ్యంలో సుఖోయ్ అభివృద్ధి చేసిన ఎస్ యు -57 ఈ ఫైటర్ జెట్ అమెరికన్ ఎఫ్-35, చైనీస్ జే-20కి సమాధానంగా ఉంటుంది. సూపర్ మ్యాన్యువరబిలిటీ, మాక్ 2 గరిష్ట వేగంతో కూడిన మల్టీరోల్ స్టీల్త్ ఫైటర్ ఇది. ఇది 10 టన్నుల వరకు ఆయుధాలను కలిగి ఉంటుంది, అత్యాధునిక రాడార్-ఎగవేత సాంకేతికతను కలిగి ఉంటుంది. స్టెల్త్లో ఇది పాశ్చాత్య జెట్ల కంటే వెనుకబడి ఉందని విమర్శలు ఉన్నప్పటికీ, ఇది చురుకుదనం, ఎలక్ట్రానిక్ యుద్ధ సామర్థ్యం, కింజాల్ వంటి హైపర్సోనిక్ క్షిపణులను ప్రయోగించడంలో సత్తా చాటుతుంది. మరోవైపు, ఎఫ్-35ని కొనుగోలు చేస్తే అమెరికా సోర్స్ కోడ్ని ఇవ్వడానికి నిరాకరించవచ్చు . నేపథ్యంలో రష్యా ఆఫర్ భారత్కి కీలకం కానుంది. ఎఫ్-35 మెయింటనెన్స్ ఖర్చు కూడా చాలా అధికం.



# మట్టిలో కలసి పోతున్న మావోయిజం

**నక్సల్స్ ఫ్రీ కంట్రీకి భారత దళాలు అత్యం దగ్గరకు వచ్చేశాయా? ఇక మిగిలింది పదిహేను మంది అగ్రనేతలు మాత్రమే మిగిలి ఉండటం.. వారితో చివరి యుద్ధాన్ని ప్రకటించడంతో.. ఇక మావోయిస్టులు దాదాపు కనుమరుగయ్యేనా? అడవుల్లో ప్రస్తుత పరిస్థితులేంటి? అక్కడేం జరుగుతోంది? అన్న భావన ఇప్పుడు సర్వత్రా వ్యక్తమవుతోంది. ఏళ్ల తరబడి సాగిన నిఘా సేకరణతో భద్రతా దళిలు కీలక మావోనేతలు ఒక్కొక్కరిగా ఎన్ కౌంటర్లలో మృతి చెందుతుండటంతో నక్సల్ బరిలో మిగిలేదెవ్వరన్న ఆందోళన కనిపిస్తోంది. ఇందుకు సంబంధించిన మరిన్ని వివరాలలోకి వెళితే....**

## మావోలకు ఇదే చివరి అధ్యాయం అవుతుందా?
## ఇదేమంత తేలిగ్గా సాధ్యం కాలేదంటున్న భద్రతాదళాలు
## గ్రౌండ్ లెవల్ ఆపరేషన్ల నిరీక్షణతోనే ఫలితాలు
## రకరకాల దళాల సమిష్టి కృషికి నిదర్శనం గా ఎన్‌కౌంటర్లు

మావోయిజం , విప్లవం కోసం భావజాలం మరియు పద్ధతితో కూడిన సిద్ధాంతం, దీనిని అభివృద్ధి చేసింది1920ల నుండి 1976లో మావో మరణించే వరకు చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీలో మావో జెడాంగ్ మరియు అతని సహచరులు ఉన్నారు. మావోయిజం స్పష్టంగా చైనీస్ లేదా మార్క్సిస్ట్-లెనినిస్ట్ సందర్భంపై ఆధారపడని ఒక ప్రత్యేకమైన విప్లవాత్మక దృక్పథంపై ఆధారపడిన విప్లవాత్మక పద్ధతిని సూచిస్తుంది .
భారత ప్రభుత్వానికి, సిపిఐ (మావోయిస్టు)కి మధ్య జరుగుతున్న హింసాత్మక దుర్మార్గపు చక్రంలో, ప్రజల స్వేచ్ఛ, హక్కులు మరియు న్యాయం బాధితులుగా మారాయి మరియు మానవ జీవితం దాని గౌరవాన్ని మరియు విలువను కోల్పోయింది. ఈ ప్రక్రియలో ప్రజాస్వామ్యం కారణాత్మకమైనది, ఎందుక...

**మావోయిస్టు సామ్రాజ్యం :** బసవరాజు మరణం అంత తేలికైనది కాదంటారు ఐజీ సుందర్రాజ్. పోలీసులు పట్టుబడితే మావోయిస్టు ఉద్యమ నాయకత్వం ఎలా కుప్పకూలిపోతుందో చెప్పే దృశ్యం. ఇది ఒక్కటే ప్రాణం కావచ్చు. కానీ దాని వెనక దాగిన ఉద్యమ స్ఫూర్తి మొత్తం దారుణంగా దెబ్బ తింటుందని అంటారు పోలీసులు.

**మిగిలిన 15 మంది మావోయిస్టులు :** ఇప్పటికీ అడవుల్లో రహస్యంగా దాగి ఉన్నారు మోస్ట్ వాంటెడ్ మావోయిస్టులు. సాయుధ తిరుగుబాటుకు నాయకత్వం వహించిన అత్యంత ప్రమాదకరమైన వారు ఇక్కడ మిగిలే ఉన్నారు. వీరిలో కొందరు చనిపోయినా.. మరికొందరు కటకటాల వెనక్కు వెళ్లినా.. ఇప్పటికీ కొందరు ఊపిరి పీల్చుకుంటూనే ఉన్నారు. వారింకా మన దళాల గుండెలకు తుపాకీ గురి పెడుతూనే ఉన్నారని అంటున్నారు అధికారులు.

**మల్లోజుల వేణుగోపాల్ అలియాస్- భూపతి :** ఇప్పటికీ మిగిలే ఉన్న ఆ మావోయిస్టుల జాబితాలో ఎవరున్నారని చూస్తే.. మొదటి పేరు ముప్పాళ్ల లక్ష్మణ రావు, అలియాస్ గణపతి. మావోయిస్టు ఉద్యమానికి మూల స్థంభమైన గణపతి.. అజ్ఞాతంలో ఇంకా జీవంచే ఉన్న మోస్ట్ వాంటెడ్ లో ఒకరు. మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి. వ్యూహాత్మక వ్యవహారాల నిపుణుడు, చెల్లాచెదురైన కార్యకర్తలను తిరిగి సమీకరించగల సమర్థుడు. భూపతి సైతం భద్రతా దళాల టార్గెట్ లో ఒకరు. తిప్పరి తిరుపతి అలియా దేవ్ జీ, అలియాస్ సంజీవ్, అలియాస్ రమేష్. ఇతడు ఎన్నో ప్రాణాంతక దాడుల సూత్రధారి. అడవుల్లో దాగి ఉన్న మోస్ట్ వాంటెడ్ మావోయిస్టుల్లో ఒకరు.

**మిషిర్ బెస్రా అలియాస్- భాస్కర్ :** ఈ జాబితాలో మిగిలిన వారెవరని చూస్తే.. మిషిర్ బెస్రా అలియాస్ భాస్కర్. కమ్యూనికేషన్లో దిట్ట. కద్రి సత్యనారాయణ రెడ్డి అలియాస్ కోసా.. అనుభవజ్ఞుడైన వ్యూహకర్తల్లో ఒకరు. వివిధ ప్రాంతాల్లో పని చేసిన మావోయిస్ట్. పుల్లూరి ప్రసాద రావు అలియాస్ చందన్న, మోడెం బాలకృష్ణ అలియాస్ బాలన్న, గణేష్ ఉయకె అలియాస్ రాజేష్ తివారీ, అనల్ అలియాస్ తుఫాన్, గజరాల రవి అలియాస్ ఉదయ్, సవ్యసాచి గోస్వామి అలియాస్ అజయ్, రాజ్ చంద్రారెడ్డి అలియాస్ కట్టా రామచంద్ర, సుజాత అలియాస్ కల్పన, తెంటు లక్ష్మి అలియాస్ నరసింహచలం, మద్వి హిద్మా అలియాస్ హిద్మన్న. 2021లో సుక్మా దాతో సహా అనేక దాడుల్లో నిందితుడు హిద్మా. బస్తర్లో ఈ పేరు చెబితేనే ఒక హడల్.

**మరణంతోనే యుద్ధం ముగించాల్సిన పని లేదు :** సీపీఐ మావోయిస్ట్ అగ్రనాయకత్వంలో సగానికి సగం నిర్మూలించామంటారు బస్తర్ ఐజీ. కేవలం 15 మంది అగ్ర నాయకులు మాత్రమే మిగిలి ఉన్నారనీ వీరిని కూడా తాము ట్రాక్ చేస్తున్నామని అన్నారు వీరిలో చాలా మంది వృద్ధులున్నారనీ.. అలసిపోయిన వీరు లొంగిపోవాలని కూడా చూస్తున్నారనీ అంటున్నారు పోలీసులు. అయితే వీరికోసం మా విజ్ఞప్తి ఎంతో స్పష్టమనీ.. ప్రధాన స్రవంతిలోకి తిరిగి రండి. ఈ యుద్ధం మరణంతోనే ముగించాల్సిన అవసరం లేదని పిలుపునిస్తున్నారు బస్తర్ పోలీసులు.గత మూడేళ్లలో సీపీఐ మావోయిస్ట్ దాని అగ్ర నాయకత్వాన్ని.. ఒక పద్ధతి ప్రకారం లక్ష్యంగా చేసుకున్నాయి భద్రతా దళాలు. గత 17 నెలల్లో ఛత్తీస్ గఢ్, ఈ పరిసర ప్రాంతాల్లో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న 400 మందికి పైగా మావోయిస్టులు హతమయ్యారు. ఇది మన భద్రతా దళాల భారీ విజయంగా వర్ణిస్తారు పోలీసులు. ఇంతకీ ఈ ప్రాంతంలో పోలీసుల అంతిమ లక్ష్యమేంటి? ఆ వివరాలు ఎలాంటివి..



**గరియా బంద్- చలపతి .. మృతదేహ స్వాధీనం :** భావి గిరిజన తరాలు తుపాకీ పట్టకుండా చూడాలన్నదే లక్ష్యం- బస్తర్ పోలీసులుబస్తర్‌లో.. మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాల్లో నాయత్వం వహి స్తోన్న ఐజీ సుందర్రాజ్.. ఉద్యమ చరిత్రలోనే ఇది నిర్మాణాత్మక దశగా చెబు తున్నారు. ఇటీవలి కాలంలో మహారాష్ట్రలోని గడ్చిరోలిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు దీపక్ తేల్తుంబ్డేన హతమార్చాం. ఛత్తీస్ గఢ్ గరియాబంద్ లో చలపతి మృతదేం స్వాధీనం చేసుకున్నాం. మే 21న అబుజ్ మడ్ లో మైల్ స్టోన్ లాంటి ఆపరేషన్. మావోయిస్టు అగ్రనేత కమాండర్ బసవ రాజును మట్టుబెట్టాం.

**అరవింద్.. మృతదేహం స్వాధీనం :** జార?ండ్ పొలిట్ బ్యూరో సభ్యుడు ప్రశాంత్ ని అరెస్ట్ చేశాం. తర్వాత కాసేపటికే అతడి భార్య షీలా సైతం పట్టుబడింది. నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు రామన్న, రామకృష్ణ, హరి భూషణ్, సుదర్శన్ దక్షిణ బస్తర్ లో వేరు వేరు సమయాల్లో మరణించారు. జార?ండ్ లో అనా రోగ్యం కారణంగా మరణించిన అరవింద్ మృతదేహాన్ని కూడా స్వాధీ నం చేసుకున్నాం ఒకప్పుడు వీరంతా మావోయిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. వీరిలో చాలా వరకూ మార్గదర్శకులు, వ్యూహ కర్తలు, కమాండర్లున్నారని సగర్వంగా ప్రకటిస్తున్నారు బస్తర్ పోలీసులు.

**టాప్ 10 మావోయిస్టుల్లో 8 మందిని హతం :** అతి పెద్ద హెడ్ లైన్ ఏంటంటే. మావోయిస్టు చరిత్రలో తొలిసారిగా.. భద్రతా దళాలు టాప్ 10



మావోయిస్టుల్లో 8 మందిని విజయవంతంగా హతమార్చామని అంటున్నారు పోలీసులు. ఆ మిగిలిన వారిని కూడా నిర్మూలించగలిగితే ఇది మావోయిస్టులకు అతి పెద్ద దెబ్బగా మారుతుందని అంటున్నారు పోలీసులు.

**మిగిలిన వారు చివరిగా సత్తా చాటవచ్చు జాగ్రత్త! :** అలాగని ఈ విజయం ఇంకా ముగియలేదంటారు వీరు. 15 మందికి పైగా ఉన్న మావోయిస్టు అగ్రనాయకులు ఇప్పటికీ పరారీలో ఉన్నారు. వీరు అడవుల్లోనే దాక్కుని ఉన్నా రు. ఏ క్షణంలోనైనా.. బయటకు రావచ్చు. తుపాకులు పేలవచ్చు. ఎందుకం టే వారు గతంలోకన్నా ఎంతో అసంతృప్తితో ఉన్నారు. తమ చివరి సత్తా చూపించడానికి ఉవ్విళ్లూర వచ్చున్న హెచ్చరిక బస్తర్ ఐజీ సుందర్రాజ్.

**సాంకేతికత, సమాచారం, సమన్వయం.. భేష్- ఐజీ :** కేంద్ర ప్రభుత్వం కూడా మెరుగైన సాంకేతికత, సమాచారం, రాష్ట్రాల మధ్య సమన్వయం సాధించిందని అంటారు పోలీసులు. బసవరాజును చంపిన అబుజ్మడ్ వంటి ఆపరేషన్లు కొన్నేళ్లుగా మధించిన పోలీసు మేధస్సుకు తార్కాణం. భద్రతా దళాల వ్యూహాత్మక అడుగులకు నిదర్శనంగా చెబుతున్నారు.

**మారుమూల గుండేకోట్ లో జరిగిన బసవరాజ్ ఆపరేషన్:** బసవరాజును చంపిన ఆపరేషన్.. దుర్భేధ్యమైన అబుజ్మడ్ లోని మారుమూల గ్రామమైన గుండే కోట్‌లో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రభుత్వ ఉనికి చాలా తక్కువ. రోడ్లు పాఠశాలలు ఆరోగ్య కేంద్రాలు ఇప్పటికీ లేవు. మావోయిస్టు నియంత్రణలో ఉన్న ఇక్కడివారు మావోయిస్టుల పేరెత్తడానికే భయపడిపోతారు.



**ఆరుగురి పిల్లల్లో ఒకర్ని తీస్కెళ్లారు- బాధితురాలు**
రెండేళ్ల క్రితం నక్సల్స్ మా ప్రాంతానికి వచ్చారు. మాకు ఆరుగురు పిల్లలున్నట్టు వారు చూశారు. మాకు ఒకరిని ఇవ్వమని మా తల్లిదండ్రులను అడిగారని అంటుంది ఒక బాధితురాలు. వారు కోరినట్టుగానే మా సోదరి మాడ్కోను తీసుకెళ్లారని.. మేం గానీ వ్యతిరేకిస్తే. మొత్తం గ్రామాన్ని శిక్షిస్తారన్న భయంతోనే ఆనాడు వారిని అడ్డుకోలేదంటుందీ బాధితురాలు.

**బస్తర్ అంతటా ఇలాంటి విషాద గాథలే..**
బస్తర్ అంతటా ఇలాంటి విషాధ గాథలు సర్వ సాధారణం. ఇక్కడ మావోయిస్టుల ఉనికి దశబ్దాల తరబడి రాజ్యమేలుతోంది. అంతే కాదు తుపాకులను చూపించి.. ఆ భయంతో బలవంతపు నియామకాలు సాగించే వారు మావోయిస్టులు. ప్రభుత్వం అభివృద్ధిని కాంక్షిస్తుంది. ప్రోత్సహిస్తుంది కానీ ఇలాంటి వాటిని కాదంటారు బస్తర్ పోలీసు అధికారులు.

**ప్రజా సంఘాల చొరవతో..** మావోయిస్టు కమాండ్ నిర్మాణం కూలిపోవడంతో ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం ఈ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను తిరిగి ప్రోత్సహిస్తోంది. మేము వీరి జీవిత గాథలను విషాదాంతాల నుంచి విజయవంతంగా మార్చాలనుకుం టున్నామని అంటారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ. పాఠశాలలు లేని ప్రాంతాల్లో పాఠశాలలు, గిరిజన కుటుంబాల ఆదాయం పెంచడానికి అటవీ ఉత్పత్తుల కేంద్రాలు గా మార్చుతున్నట్టు చెప్పారాయన. అంతే కాదు పాత మావోయిస్టు శిక్షణా కేంద్రాలను జీవనోపాధి కేంద్రాలుగా మార్చనున్నట్టు చెప్పారు.

**బస్తర్ లో డ్రోన్లు, భారీ ఎత్తున పని చేస్తోన్న నిఘా వ్యవస్థ**
ఈ అభివృద్ధిని వ్యూహాత్మకంగా నిర్వహిస్తున్నట్టు చెబుతున్నారు ఛత్తీస్ గఢ్ పాలకులు. స్థానికులకు మానసికంగా ధైర్యాన్నిస్తూ.. వారికి అభివృద్ధి ఫలాలను అందించడాన్నొక ఛాలెంజింగా తీసుకున్నట్టు చెబుతున్నారు. గ్రామ రక్షణ కమిటీలు, అటవీ సహకార సంస్థలు, ప్రజా సంఘాల చొరవతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు ఉప ముఖ్య మంత్రి విజయ్ శర్మ.

**భావి గిరిజన తరాలు తుపాకీ పట్టకుండా చూడాలన్నదే లక్ష్యం**
ఇక్కడ ఆలోచించాల్సిన అసలు విషయమేంటంటే.. మావోయిస్టులను అంత తేలిగ్గా తీసుకోడానికి లేదు. వారి ప్రతి దాడి ఊహించని విధంగా ఉంటుంది. నిశ్శబ్ధంగా ఉండి.. ఒక సమయం చూసి విరుచుకుపడే అవకాశముంది. ప్రస్తు తం బస్తర్ అడవులు డ్రోన్లు, గస్తీ దళాల నిఘాలో ఉండొచ్చు. కాబట్టి, ఇప్పుడు వేడుకల కన్నా వేకువగా ఉండటం ముఖ్యమన్నది భద్రతా దళాలకు అందుతోన్న హెచ్చరిక. ఏది ఏమైనా.. దశాబ్దాల తర్వాత తొలిసారి.. గిరిజన భవిష్యత్ తరాలు తుపాకి పట్టకుండా, అడవిలోకి వెళ్లకుండానే ఎదుగుతుందని తాము ఆశిస్తున్నామని అంటున్నారు స్థానిక పోలీసు అధికారులు.

**విద్య వెంకట్**
**9391618181**



## మావోయిస్టు నాయకత్వపు గుండెల్ని చీల్చింది

మే 21న అబుజ్మడ్ అడవుల్లో జరిగిన ఆపరేషన్లో.. మావోయిస్టు చీఫ్ బసవరాజు మరణం.. వామపక్ష తీవ్రవాదనికి వ్యతిరేకంగా భారతదేశం యావత్తూ చేస్తున్న యుద్ధంలోనే కీలక మలుపు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్ నేతృత్వంలో జరిగిన ఈ ఆపరేషన్.. మావోయిస్టు నాయకత్వపు గుండెల్ని చీల్చింది. అంతే కాదు ఉద్యమ బలాన్ని దాదాపు నిర్వీర్యం చేసింది. ఇది మోస్ట్ వాంటెడ్ తీవ్రవాది జీవన యానపు ముగింపు మాత్రమే కాదు. దేశంలో దశకాలుగా కొనసాగుతున్న.. మావోయిస్టు తిరుగుబాటుపై మన భద్రతా దళాలు సాధించిన అద్భుతమైన విజయంగా అభివర్ణిస్తున్నారు పోలీసు ఉన్నతాధికారులు.

## 2026 మార్చి 31వ తేదీలోగా..



2026 మార్చి 31వ తేదీలోగా.. భారత భూభాగంపై నుంచి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూ లించడానికి గడువు విధించుకున్నాయి మన భారత భద్రతా దళాలు. అయితే అడవిలో స్మశాన వైరాగ్యం పూర్తిగా అలుముకుందని చెప్పలేం. ఇంకా అక్కడ బతికే ఉన్న దెయ్యాలు తమ తుపాకులను గురి పెట్టగలవని కూడా అంటున్నారు అధికారులు. బస్తర్లో దాగి ఉన్న మావోయిస్టుల జాబితా ఇంకా మిగిలే ఉంది. భద్రతా దళాలకిది ఇంకా డెడ్ అండ్ డేంజర్ జోన్ గానే ఉందంటారు హయ్యర్ అఫీషియల్స్.

సూర్య
విజయవాడ
ఆదివారం
8 జూన్ 2025

suryachitramagazine@gmail.com



# హాలీవుడ్ సినిమాలకు పోటీగా

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో చేస్తున్న హార్రర్ కామెడీ మూవీ ది రాజా సాబ్. ఈ సినిమాలో మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తుండగా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ఈ సినిమాకు ఉన్న మేజర్ ప్లస్ పాయింట్స్ లో దీని జానర్ ముందుంటుందని చెప్పాలి. దానికి కారణం ప్రభాస్ లాంటి స్టార్ హీరో ఒక ఫుల్ లెంగ్త్ ఎంటర్టైనింగ్ రోల్ ను చేసి చాలా కాలమే అయింది. తెలుగు ఆడియన్స్ కు కాకుండా మిగిలిన అందరికీ ప్రభాస్ అంటే హై యాక్షన్ హీరోగా మాత్రమే తెలుసు. ప్రభాస్ గత సినిమాల్లో ఉండే కామెడీ కానీ, ఎమోషనల్ సీన్స్ కానీ వాళు చూసే అవకాశాలు తక్కువ. అలాంటి ప్రభాస్ నుంచి మొదటి సారి మంచి ఎంటర్టైనింగ్ తో పాటూ థ్రిల్లింగ్ సీన్స్ కలిగిన సినిమా రాబోతుంది. ఇప్పటికే రాజా సాబ్ సినిమాలో సీజీఐ భారీగా ఉంటుందని మేకర్స్ చెప్పగా, ఇప్పుడు ఈ సినిమా గురించి ఓ ఇంట్రెస్టింగ్ విషయం తెలుస్తోంది. రాజా సాబ్ సినిమాలో క్లైమాక్స్ అందరినీ ఆకట్టుకుంటుందని చెప్తున్నారు. ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్ సీన్స్ అన్నీ కలిపి సుమారు 30 నిమిషాల పాటూ ఉంటాయని, ఈ రెండూ కూడా చాలా భారీ వీఎఫ్ఎక్స్ తో కూడి ఉంటాయని సమాచారం. ఇండియన్ సినిమాల్లో ఇది చాలా రేర్ గా కనిపిస్తుంది. ఈ విజువల్ ట్రీట్ రాజా సాబ్ కు మెయిన్ హైలైట్ కానుందని అందరూ తెగ చెప్తున్నారు. ఈ క్లైమాక్స్ సీజీఐ వర్క్ అనుకున్నది అనుకున్నట్టు వర్కవుట్ అయితే హాలీవుడ్ సినిమాలకు పోటీగా నిలిచే రేంజ్ లో ఉంటుందని ఇండస్ట్రీ వర్గాలు చెప్తున్నాయి. దీని కోసం ఓ ప్రముఖ వీఎఫ్ఎక్స్ కంపెనీకి చిత్ర యూనిట్ ఆ బాధ్యతల్ని అప్పగించినట్టు తెలుస్తోంది. రాజా సాబ్ సినిమా డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుండగా, జూన్ 16న టీజర్ రిలీజ్ కానుంది.



# గట్టి ప్లానింగ్‌తో సుశాంత్




అక్కినేని ఫ్యామిలీ హీరో సుశాంత్ 2021 లో ఇచ్చుట వాహనములు నిలుపరాదు సినిమా చేశాడు. ఆ తర్వాత గ్యాప్ తీసుకున్నాడు. అల వైకుంఠపురములో, భోళా శంకర్, రావణాసుర సినిమాల్లో నటించినా పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది. అందుకే ఆఫ్టర్ షార్ట్ గ్యాప్ మళ్లీ తన సోలో సినిమాతోనే రాబోతు న్నాడు సుశాంత్. ఈసారి యాక్షన్ ఎంటర్టైనర్‌గా రాబోతున్నాడని తెలుస్తుంది. సుశాంత్ 10వ సినిమా అప్డేట్ అతని బర్త్ డే మార్చి 18న వచ్చింది. ఈ సినిమాను పృధ్వీరాజ్ చిట్టేటి డైరెక్ట్ చేస్తున్నాడు. సంజీవని క్రియేషన్స్ బ్యానర్ లో వరుణ్ కుమార్, రాజ్ కుమార్ కలిసి ఈ మూవీ నిర్మిస్తున్నారు. మిస్టరీ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్ లో సుశాంత్ 10వ సినిమా ఉంటుందని తెలుస్తుంది. సుశాంత్ ఈ ప్రాజెక్ట్ విషయంలో చాలా గట్టి ప్లానింగ్ లోనే ఉన్నాడని తెలుస్తుంది. ఫస్ట్ లుక్ తోనే సుశాంత్ అదరగొట్టాడు. హీరోగా కాస్త గ్యాప్ ఇచ్చి స్టార్ సినిమాల్లో వెయిట్ ఉన్న పాత్రలు వేస్తూ వచ్చాడు. ఐతే అవేవి సుశాంత్‌కి సంతృప్తిని ఇవ్వలేదు. ఆడియన్స్ కూడా సుశాంత్ అలా సైడ్ రోల్స్ చేయడం ఇబ్బందికరంగా ఫీల్ అయ్యారు. అందుకే ఈసారి పర్ఫెక్ట్ ప్లానింగ్ తో అదిరిపోయే కథతో వస్తున్నాడని తెలుస్తుంది. సుశాంత్ స్క్రిప్ట్ దశలోనే సినిమా గురించి చాలా ఎగ్జైట్ అవుతున్నాడని తెలుస్తుంది. అందుకే మార్కెట్ పెద్దగా లేకపోయినా ఈసారి బాక్సాఫీస్ దగ్గర తన సత్తా చాటాలని చూస్తున్నాడు. అక్కినేని హీరోల్లో సుశాంత్ కూడా తన ప్రయత్నాలు తను చేస్తున్నాడు. అప్పట్లో హీరోగా వరుస సినిమాలు చేసిన సుశాంత్ కాస్త గ్యాప్ ఇచ్చాడు. ఐతే సినిమాలు చేస్తుంటేనే ఏదో ఒక మంచి కథ పడి సక్సెస్ వస్తుంది. అందుకే సుశాంత్ కూడా అదే పంథా కొనసాగించాలని చూస్తున్నాడు. సుశాంత్ 10వ సినిమా ఎలా ఉంటుంది. అసలు ఎలాంటి సినిమాతో వస్తున్నాడు అన్నది ఆ ప్రాజెక్ట్ నుంచి ఏదైనా టీజర్ వస్తే తెలుస్తుంది. యువ దర్శకుడిగా పృథ్వీరాజ్ ఈసారి సుశాంత్ కి సూపర్ హిట్ ఇచ్చి తీరుతా అనే కాన్ఫిడెంట్ గా ఉన్నాడట.

# ఆ రెండిటిపైనే శ్రీలీల ఆశలు

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రీలీల ఇలా వచ్చి అలా తన యాక్టింగ్ డ్యాన్స్ లతో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ధమాకా హిట్ తో టాప్ లీగ్ లోకి వెళ్లిన శ్రీలీల ఆ వరుసలోనే స్టార్ అవకాశాలు తెచ్చుకుంది. చేసిన సినిమాలు కొన్ని ఫ్లాప్ అవ్వడం వల్ల అమ్మడికి షాక్ తగిలినట్టు అయ్యింది. ఒకటి రెండు ఛాన్స్ లు చేతిదాకా వచ్చి చేజారాయి. ఐతే ఇక అమ్మడి పని అయిపోయిందా అనుకునే సరికి మళ్లీ పుంజుకుంటుంది. శ్రీలీల తెలుగులో రెండు సినిమాలు చేస్తుంది. అందులో ఒకటి మాస్ జాతర కాగా మరొకటి లెనిన్. ఈ రెండు సినిమాలు కూడా మంచి అంచనాలతో వస్తున్నాయి. అఖిల్ సరసన మొదటిసారి జత కడుతున్న శ్రీలీల లెనిన్ అంటూ రాబోతుంది. సినిమా టీజర్ ఇంప్రెస్ చేయగా సంథింగ్ స్పెషల్ గా ప్రాజెక్ట్ ఉండేలా ఉంది. మరోపక్క మాస్ జాతర సినిమా కూడా రవితేజ మార్క్ మాస్ ఎంటర్టైనర్ గా వస్తుందని తెలుస్తుంది. ఈ రెండు సినిమాల మీదే శ్రీలీల తన ఆశలన్నీ పెట్టుకుంది. తెలుగులో మళ్లీ వరుస అవకాశాలు రావాలంటే మాత్రం ఇవి హిట్టు పడాల్సిందే. టాలీవుడ్ లో కాకుండా శ్రీలీల కోలీవుడ్ లో పరాశక్తి సినిమా చేస్తుంది. శివ కార్తికేయన్ హీరోగా సుధ కొంగర డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఆ మూవీపై కూడా ఇంట్రెస్టింగ్ బజ్ నడుస్తుంది. వీటితో పాటు బాలీవుడ్ లో కార్తీక్ ఆర్యన్ తో శ్రీలీల ఆషికి 3 సినిమా చేస్తుంది. ఆషికి 2 ఎంత పెద్ద హిట్టైందో తెలిసిందే. ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ ఆషికి 3 వస్తుంది. ఆ సినిమాలో శ్రీలీల ఛాన్స్ అందుకోవడం గొప్ప విషయం. ఈ సినిమా అంచనాలను అందుకుంటే మాత్రం శ్రీలీల బాలీవుడ్ లో సూపర్ క్రేజ్ తెచ్చుకునే ఛాన్స్ ఉంది. ఇవే కాకుండా మరో రెండు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తుంది. ఐతే అక్కడ ఇక్కడ ఏమో కానీ శ్రీలీల మాత్రం తెలుగులో తన సత్తా చాటాలని చూస్తుంది. ఎందుకంటే తెలుగులో చేస్తున్న పాన్ ఇండియా సినిమా ఛాన్స్ అందుకుంటే నేషనల్ వైడ్ గా పాపులారిటీ తెచ్చుకునే అవకాశం ఉందని అలా సెట్ చేస్తుంది అమ్మడు.



# బుచ్చిబాబుతో చరణ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య పెద్ది తెరకెక్కు తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కొంత భాగం షూటింగ్ పూర్తయింది. ఇందులో కీలక సన్నివే శాలు చిత్రీకరించారు. ప్రధానంగా రామ్ చరణ్ పై క్రీడా నేపథ్యం గల సన్నివేశాలను నైట్ షూట్ లో చిత్రీకరించారు. దాదాపు 20 రోజుల పాటు నిరవధికంగా రాత్రిపూట మాత్రమే షూటింగ్ జరిగింది. పగలంతా ఎలాంటి షూటింగ్ లేకుండా రాత్రి మాత్రమే చిత్రీకరించారు. దీంతో ఆసన్నివేశాలకు ఎంతటి ప్రాధాన్యత ఉందన్నది అర్థమైంది. ఈ నేపథ్యంలో నైట్ సన్నివేశాల చిత్రీకరణ పూర్తయిందనుకున్నారంతా. కానీ తాజాగా మళ్లీ హైదరాబాద్ లో ప్రారంభమైన కొత్త షెడ్యూల్ రాత్రిపూట షూటింగ్ చేస్తున్నారు. అందుకోసం ప్రత్యేకంగా కొన్ని సెట్లు కూడా నిర్మించారు. ఈ షెడ్యూల్ లో కూడా రామ్ చరణ్ పై భారీ యాక్షన్ సన్ని వేశాలు చిత్రీకరిస్తున్నారు. ఇదే షెడ్యూల్ లో మరికొన్ని క్రీడా నేపథ్యంగల సన్నివేశాలు చిత్రీకరించాల్సి ఉందట. వారం పది రోజుల పాటు ఈ సన్నివేశాల చిత్రీకరణ సాగుతుందని సమాచారం. దీంతో సినిమాలో నైట్ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని తెలుస్తోంది. తొలి షెడ్యూల్ మొదలైంది. అక్కడ చరణ్, జాన్వీల పైపగటి పూట చిత్రీకరణ చేసారు. దీంతో చరణ్ కి హైదరాబాద్ షూటింగ్ అంతా కొత్తగా అనిపిస్తుందిట. నటుడిగా ఈ సినిమా సరికొత్త అనుభూతిని పంచుతుంది అన్న ధీమాని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకూ చరణ్ చాలా సినిమాలు చేసారు. వాటిలో కొన్ని సినిమాల కోసం నైట్ షూట్ లో కూడా పాల్గొన్నారు. కానీ ఆ రోజుల్ని వేళ మీద లెక్కపెట్టొచ్చు.

# మేడం సర్ మేడం అంతే



ఈ జనరేషన్ ప్రేక్షకులకు నమ్రత శిరోద్కర్ కేవలం మహేష్ బాబు భార్యగా మాత్రమే తెలుసు. కానీ రెండు దశాబ్దాలు వెనక్కి వెళ్తే ఆమె స్థాయి ఏంటో అందరికీ అర్థం అవుతుంది. 1993లో ఫెమినా మిస్ ఇండియా కిరీటాన్ని గెలుచు కుంది. హిందీలో ఎన్నో సినిమాల్లో నటించి సూపర్ హిట్స్‌ను సైతం అందుకుంది. తెలు గులో మెగాస్టార్ చిరంజీవితో పాటు పలు సినిమాల్లో నటించింది. మహేష్ బాబుతో ప్రేమలో పడ్డ నమ్రత శిరోద్కర్ ఆయన్ను పెళ్లి చేసుకున్న తర్వాత ఇండస్ట్రీకి దూరం అయింది. ఆమె ఫ్యామిలీ వ్యవహారాలు చూసుకుంటే ఈ జనరేషన్‌కి కేవలం మహేష్ బాబు భార్యగా మాత్రమే గుర్తు ఉండి పోయేలా ఆమెలో ప్రొఫైల్‌ను మెయిం టెన్ చేస్తూ వస్తుంది. అప్పుడప్పుడు సోషల్ మీడియాలో నమ్రత తన హద్దులు దాట కుండా, పరిధిలో ఉంటూ అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. చాలా మంది పెళ్లి అయిన హీరోయిన్స్ అందాల ఆరబోత చేస్తూ ఇప్పటికీ వార్తల్లో ఉన్నారు. వారి ఫామ్ కోల్పోయినా కూడా స్కిన్ షో చేయడం ద్వారా వార్తల్లో నిలవాలని ప్రయత్నాలు చేస్తున్న వారు కొందరు ఉన్నారు. కానీ నమ్రత మాత్రం ఎప్పుడూ చాలా హుందాగా ప్రవర్తిస్తూ వస్తున్నారు. ఆమె తన గౌరవ, మర్యాదలు కాపాడుకోవడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. నమ్రత భార్య కావడం అనేది మహేష్ బాబు అదృష్టం అంటూ చాలా మంది అభిమానులు సైతం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా నమ్రత ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అందమైన ఫోటోలను షేర్ చేసింది. విభిన్నమైన డిజైనర్ ఔట్ ఫిట్‌ను ధరించిన నమ్రత అంతే స్టైలిష్ ఆభరణాలు ధరించడం ద్వారా చాలా ఆకర్షణీయంగా కనిపించింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ నమ్రత సొంతం అంటూ ఉంటారు. ఆమె వయసు పెరిగినా కొద్దీ మరింత అందంగా కనిపిస్తుందని, మిస్ ఇండియా సమయంలో ఎంత అందంగా ఉందో అంతే అందంగా కనిపిస్తుందని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి నమ్రత సోషల్ మీడియాలో ఇలాంటి ఫోటోలను రెగ్యులర్‌గా షేర్ చేయాలని అభిమానులు కోరుకుంటూ ఉన్నారు. తరుణ్ తాహిళాని డిజైన్ చేసిన ఈ ఔట్ ఫిట్ నమ్రత ధరించడంతో మరింత అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో నమ్రత ఏ ఫోటోలు షేర్ చేసినా వెంటనే వైరల్ అవుతూ ఉంటాయి. ఎక్కువ శాతం తన పిల్లలు గౌతమ్, సితార ఫోటోలను షేర్ చేస్తూ ఉండే నమ్రత ఈసారి మాత్రం తన పిక్స్‌ను షేర్ చేసింది. ఇంత అందంగా ఉన్న నమ్రత ఎందుకు సినిమాలకు దూరం అయిందని అభిమానులు కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పిల్లల బాధ్యత ఉన్న కారణంగా అప్పుడు సినిమాలకు దూరంగా ఉన్న నమ్రత ఇప్పుడు అయినా రీ ఎంట్రీ ఇవ్వచ్చు కదా అంటున్నారు. ఆ మధ్య రేణు దేశాయ్ తో పాటు పలువురు రీ ఎంట్రీ ఇచ్చిన విషయం తెల్సిందే. వారిలాగే నమ్రత ఏదో ఒక రోజున రీ ఎంట్రీ ఇస్తుందని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# సంక్రాంతికి ముందు సునామీలా

ఏడాదిలో కొన్ని సీజన్లు సినిమా రిలీజ్ లకు ఎంతో అనుకూలమైనవి. ఏడాది ఆరంభంలో వచ్చే సంక్రాంతి ... అటుపై దసరా, క్రిస్మస్ లాంటి సీజన్లను స్టార్ హీరోలెవరు మిస్ చేసుకోరు. స్టార్ హీరోలంతా ఆ మూడు సీజన్లలో పోటీ పడటానికి ఇష్టపడుతుంటారు. వాళ్లతో పాటు మీడియం రేంజ్ హీరోలు కూడా ఏమాత్రం వెనక్కి తగ్గరు. తక్కువ థియేటర్లు దొరికినా? ఆక్యుపెన్సీకి అవకాశం ఉంటుంది కాబట్టి ఆ రెండు సీజన్లు టార్గెట్ గా ఉంటాయి. మరి ఏడాదిలో అలాంటి సీజన్ మరోకటి




ఉందా? అంటే అవుననే అనాలి. జన వరి..అక్టోబర్ తర్వాత డిసెంబర్ కూడా హాట్ టాపిక్ గామారుతుంది. క్రిస్మస్ సందర్భంగా సినిమాలు రిలీజ్ అవుతాయి కానీ చాలా కాలం పాటు పెద్దగా హైలైట్ కాలేదు. అయితే ఈ రెండు మూడేళ్లగా డిసెంబర్ కూడా హాట్ టాపిక్ గా మారుంది. డిసెంబర్ లోనూ అగ్ర హీరోల సినిమాలు రిలీజ్ అయి బాక్సాఫీస్ వద్ద మోత మెగిస్తున్నాయి. దీంతో డిసెంబర్ లో ముందొస్తు రిలీజ్ లకు కర్చీపులు వేసే పరిస్థితి నెలకొంది. 'అఖండ', 'పుష్ప', 'సలార్' లాంటి సినిమాలు డిసెంబర్ లో రిలీజ్ అయినవే. 'సలార్', 'పుష్ప' చిత్రాలు ఏకంగా వందల వేల కోట్లు వసూళ్లు సాధించాయి. 'అఖండ' పాన్ ఇండియా రిలీజ్ కాకపోయినా ఆ రేంజ్ లో ఫేమస్ అయింది. దీంతో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తదుపరి చిత్రం 'రాజాసాబ్' రిలీజ్ కూడా డిసెంబర్ లో ఫిక్సైన సంగతి తెలిసిందే. డిసెంబర్5న చిత్రం రిలీజ్ అవుతుంది. అదే నెల 25న భారీ 'డెకాయిట్' రిలీజ్ అవుతుంది. అడవి శేషు హీరోగా నటిస్తోన్న చిత్రంపై భారీ అంచనాలున్నాయి. స్పై థ్రిల్లర్ చిత్రాల్లో అతడో స్పెషల్గా మారడంతో డెకాయిట్ పై మంచి బజ్ నెలకొంది. అలాగే మరికొన్ని కీలక సినిమాలు కూడా అదే నెలలో రిలీజ్ డేట్ ను సెట్ చేసుకునే పనిలో ఉన్నాయి. 'అఖండ 2' సెప్టెంబర్ మిస్ అయితే డిసెంబర్ లో దిగిపోతుందని బలంగా వినిపిస్తుంది.

# బోల్డ్ లుక్‌లో ఫరియా అబ్దుల్లా

టాలీవుడ్‌లో తనదైన నటనతో గుర్తింపు తెచ్చుకున్న ఫరియా అబ్దుల్లా ప్రస్తుతం గ్లామర్ వేదికపై హవా కొనసాగిస్తోంది. తాజాగా ఆమె పోస్ట్ చేసిన బ్లాక్ అవుట్‌ఫిట్ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. కేవలం కొన్ని గంటల్లోనే లక్షల మంది వీక్షించిన ఈ ఫోటోలు అభిమానుల మనసు దోచుకుంటున్నాయి. థర్స్‌డే స్పెషల్‌గా తీసిన ఈ ఫోటోషూట్‌లో ఫరియా వేసుకున్న బ్లాక్ డ్రెస్, లాంగ్ బూట్స్ స్టైలిష్ అవతారాన్ని ఆవిష్కరించాయి. ఈ పిక్స్‌లో ఆమె హుందాతనంతో పాటు గ్లామర్ పుల్ కూడా కనిపిస్తోంది. ఫోటోలు ఎంత ఫోకస్ అయితే, వాటి బ్యాక్‌డ్రాప్ అంత ఇంట్రస్టింగ్. ఓ గోడకట్టే స్టోరేజీ సెట్టింగ్‌లో బ్లాక్ డ్రస్సులో మెరిసిన ఫరియా, మేకప్ స్టైల్ నుంచి పోజింగ్ వరకు అన్నీ స్పెషల్‌గా కనిపించాయి. క్రేజీగా ఆమె పెట్టిన క్యాప్షన్ కూడా ఫ్రెండ్‌లీ టోన్‌తో ఉండటంతో, కామెంట్స్ సెక్షన్‌లో అభిమానులు బోలెడంత స్పందిస్తున్నారు. ఫరియా కెరీర్ విషయానికి వస్తే, మొదట జాతి రత్నాలు సినిమా ద్వారా పరిచయమై తొలి సినిమాతోనే బ్లాక్‌బస్టర్ అందుకున్న ఆమెకు ఫాలోయింగ్ పెరిగింది. ఆ తర్వాత 'లైక్, షేర్ %ఁ% సబ్స్క్రైబ్', 'రావణాసుర' లాంటి సినిమాల్లో నటించి తనను తాను నటిగా నిరూపించుకుంది. ఈ మధ్యకాలంలో వెబ్ ప్రాజెక్ట్స్‌లోనూ కనిపించిన ఫరియా, ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించుకుంటోంది. పర్ఫార్మెన్స్‌తో పాటు స్టైలిష్ లుక్స్‌తో ఫాషన్ ఐకాన్‌గా మారుతున్న ఆమె వరుసగా గ్లామరస్ ఫోటోషూట్లతో సోషల్ మీడియాలో అగ్రస్థానంలో నిలుస్తోంది. ఫరియా స్టైల్ స్టేట్‌మెంట్ ప్రస్తుతం ఫ్యాషన్ ఫీల్డ్‌లోనూ చర్చనీయాంశంగా మారింది. ఈ ఫోటోల్లో ఆమె వేసుకున్న బ్లాక్ డ్రెస్, మ్యాచింగ్ బూట్స్ మరియు యూనిక్ హెయిర్ స్టైల్ వల్ల ఆమె లుక్‌కు అదనపు ఆకర్షణగా మారింది. ప్రత్యేకంగా చెబితే, ట్రెడిషనల్, వెస్ట్రన్ స్టైల్స్ మిక్స్‌తో తనదైన శైలిని చూపించగలుగుతున్న అరుదైన తారగా ఫరియా నిలుస్తోంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044